

నారాయణ విద్యాసంస్థలు
www.narayanagroup.com



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM



NEET - 2024

ఓపెన్ కేటగిరీలో 8 ఆలిండియా ఫస్ట్ ర్యాంకులు నారాయణవే

నారాయణ విద్యాసంస్థలు
www.narayanagroup.com



విజయవాడ fb.com/vaartha

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

5-6-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 126 పేజీలు: 10+4 వెల: 6.50



45 YEARS OF EXCELLENCE

SRAMAYEVA JAYATHE


NARAYANA EDUCATIONAL INSTITUTIONS

## నీట్ చరిత్రలోనే అపూర్వ ఘట్టం !


## ఏకంగా 8 ఆలిండియా ఫస్ట్ ర్యాంకులు నారాయణ కైవసం !




720/720 Marks — 1st AIR — SAM SHREYAS JOSEPH, Roll: 2712150234
720/720 Marks — 1st AIR — K SANDEEP CHOWDARY, Roll: 1203040193
720/720 Marks — 1st AIR — SHASHANK SHARMA, Roll: 3903250400
720/720 Marks — 1st AIR DLP — P ADITYA KUMAR, Roll: 4101140043
720/720 Marks — 1st AIR DLP — RISHABH SHAH, Roll: 2201060423
720/720 Marks — 1st AIR DLP — ISHA KOTHARI, Roll: 3906010801
720/720 Marks — 1st AIR DLP — PRACHITA, Roll: 3918040017
720/720 Marks — 1st AIR DLP — DARSH PAGHDAR, Roll: 2207011647



715/720 — KHUSHI MAGANUR, App. No. 240410132014
715/720 — K VENKAT SATVIK, App. No. 240410200210
715/720 — SAURABH REDDY K, App. No. 240410653252
715/720 — VAJRAKANT MIRAGI, App. No. 240410054114
715/720 — D N NITHIN, App. No. 240410043072
715/720 — DHRUV AWASTHY, App. No. 240411173028
715/720 — PRATHAM BUDHWAR, App. No. 240410001078
715/720 — SOHAM SHAMKANT G, App. No. 240410219849
715/720 — PATIL SARTH, App. No. 240410399594
715/720 — ATISHAY JAIN, App. No. 240410395948
715/720 — KRISH JAIN, App. No. 240410431792
715/720 — SAUMYA GARG, App. No. 240410931386



715/720 — TANISHK YADAV, App. No. 240410105975
710/720 — MRUDULA RAVIKUMAR, App. No. 240410137416
710/720 — K PREM SUSANTH, App. No. 240410202988
710/720 — K S MAUREEN, App. No. 240410214963
710/720 — L SRIRAM NAYAK, App. No. 240410665936
710/720 — RUPASHRI MUPPA, App. No. 240411066424
710/720 — R RAGHURAM, App. No. 240410056480
710/720 — SURYA CHARAN D, App. No. 240410609484
710/720 — MOHD. ZUNAID SAIFI, App. No. 240410951575
710/720 — M SHAMUKH SUMEDH, App. No. 240410219977
710/720 — P NIKHI REDDY, App. No. 240410581504
710/720 — AMOGH PARGAONKAR, App. No. 240410040994



710/720 — AKSHAT MISHRA, App. No. 240410412977
710/720 — SAI CHETHAN REDDY G, App. No. 240410658312
710/720 — AKKINENI SUHAS, App. No. 240410877504
710/720 — G VATSAL NILESHKUMAR, App. No. 240411170402
710/720 — SOHAM MADAN, App. No. 240410560129
710/720 — SANVI JAIN, App. No. 240410422262
710/720 — ASHWIN SHARM, App. No. 240410946487
710/720 — PURVIKA SINGH, App. No. 240410014115
710/720 — TANMAY SINGHAL, App. No. 240411070092

ఇప్పటి వరకు అందిన
సమాచారం ప్రకారం
ఈ ఫలితాలు ప్రకటించటమైనది.
ఫలితాలకు సంబంధించిన
పూర్తి వివరాలు తదుపరి
ప్రకటనలో చూడగలరు.

Scan QR For Admissions

Disclaimer: Any inadvertent error published in this advertisement could be brought to our notice

MARKS BASED CONCESSIONS FOR NEET LONG TERM BATCH 2024-25 COACHING

| MARKS IN NEET 2024 | % OF CONCESSIONS IN TUITION FEE | MARKS IN NEET 2024 | % OF CONCESSIONS IN TUITION FEE |
|---|---|---|---|
| 460 & Above | 90% | 420-429 | 50% |
| 450-459 | 80% | 410-419 | 30% |
| 440-449 | 70% | 400-409 | 20% |
| 430-439 | 60% | 380-399 | 15% |

**NEET Long Term Batch starts from 5th June 2024**

Trust Narayana to fulfil your NEET dreams, as #YourDreamsAreOurDreams

drusya.in

Toll Free: 1800 102 3344 | /TheNarayanaGroup | www.narayanagroup.com



మంగళవారం విజయవాడ బిజెపి కార్యాలయంవద్ద కార్యకర్తల సంబరాల దృశ్యం

# హ్యాట్రిక్ ప్రధాని మోడీ

>> ఎగ్జిట్‌పోల్‌లతో 300 స్థానాలు ఒక్క బిజెపికే వస్తాయని, ఎన్డీయేకు 400 స్థానాలకుపైగా వస్తాయన్న అంచనాలను తల్లకిందులుచేస్తూ ఫలితాల్లో ఇండియా కూటమికి 200కిపైగా సీట్లను తెచ్చిపెట్టారు దేశ ప్రజలు ప్రధానంగా హిందీ బెల్ట్‌లోనే ఇండియా కూటమి బలపడుతోందని ఈ ఫలితాలు రుజువుచేసాయి. యుపి, గుజరాత్, మధ్య ప్రదేశ్; రాజస్థాన్; ఛత్తీస్‌ఘర్; ఉత్తరాఖండ్ వంటి రాష్ట్రాల్లో బిజెపి తన హవాను కొనసాగించింది. యుపిలో అయితే ఈసారి ఇండియా కూటమి బిజెపి హవాకు బ్రేకులువేసింది. పశ్చిమబెంగాల్‌లో పాగా వేయాలని ప్రయత్నించినా ఆదిశగా ఫలితాలు రాలేదు. తూర్పురాష్ట్రం ఒడిశాలో మొట్ట మొదటిసారిగా బిజెపి పాలన పగ్గాలుచేపట్టడంతో కేంద్రంలో కూడా బిజెపికి కొంత మేలుచేస్తుందన్న భావన వ్యక్తం అవుతోంది. మొత్తం 543 స్థానాలకు ఎన్నికలు జరిగితే ఎన్డీయే కూటమికి 293స్థానాలు, ఇండియా కూటమికి 231 స్థానాలు దక్కాయి. మరో 19 మంది స్వతంత్ర అభ్యర్థులు గెలుపొందడంతో ఇపుడు వీరు రెండు కూటములకు కీలకంగా మారుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో అయితే ఎన్డీయే మిత్రపక్షం కాబట్టే మెజార్టీస్థానాలు ఈ కూటమికి దక్కినట్లే. అలాగే తెలంగాణలో పుంజుకోవాలని బిజెపిచేసిన ప్రయత్నాలు ఫలించాయి. ఎనిమిది స్థానాలు గెలుచుకుని బిజెపి తన బలాన్ని పెంచుకుని శక్తివంతంగా తయారయింది. ఎగ్జిట్‌పోల్స్ తో ఎన్డీయే కూటమి ముఖ్యంగా బిజెపి కేడర్‌లో సంబరాలు పెరిగినా వాస్తవ ఫలితాలు వెల్లడి అయ్యాక కొంత నిరుత్సాహం కలిగింది. అయినాకూడా హ్యాట్రిక్ విజయాలు సాధించిన ఎన్డీయే మూడోసారి పాలనపగ్గాలుచేపడుతుండటంతో బిజెపి శ్రేణుల్లో సంతోషాలు ఎగిసిపడుతున్నాయి. ఉత్తరాది రాష్ట్రాల విజయం ఆధారంగానే ఇప్పటివరకూ ఎన్డీయే అప్రతిహతంగా పాలనసాగించింది. ఈ సారి ఎన్డీయేకు ధీటుగా ఇండియా కూటమి కూడా వ్యూహాలు మార్చడంతో మెజార్టీ తగ్గింది. అయినా ఎన్డీయే మెజార్టీకిబ్రేకులు వేయగలిగిం దేకానీ ఇండియా కూటమి అధికారంలోకి వచ్చేంతగా మెజార్టీ మార్కును మాత్రం సాధించ లేకపోయింది. అందువల్లనే మళ్లీ మోడీ మూడోసారి ప్రధాని పదవిని చేపట్టేందుకు మార్గం ఏర్పడింది.

## ఇంటిదారి

>> మంత్రులు వ్యవహరించారు. శాసనసభ ప్రతిష్ఠను మంటగలిపారు. నిండు సభలో చంద్రబాబుపై కొందరు వైఎస్సార్సీ ఎమ్మెల్యేలు చేసిన వ్యాఖ్యలు అప్పట్లో తీవ్ర చర్చకు దారితీశాయి. ప్రతిపక్ష నేతగా ఆయనకు ఉన్న హక్కును కూడా కాలరాశారు. వ్యక్తిగతంగా టార్గెట్ చేశారు. ప్రజా సమస్యలపై చర్చించకుండా నియంతృత్వ పోకడలతో నడుపుతున్న కౌరవ సభలో ఉండలేనంటూ చంద్రబాబు బయటకు వెళ్లారు. మళ్లీ సీఎంగానే అడుగు పెడతానంటూ శపథం చేశారు. మరోవైపు పవన్‌కల్యాణ్ వ్యక్తిగత జీవితాన్ని ఉద్దేశించి సీఎం జగన్ సహా మంత్రులు పదేపదే వ్యాఖ్యలు చేశారు. మూడు పెళ్లిళ్లంటూ తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. చంద్రబాబు కుటుంబంతో పాటు పవన్‌పై వైఎస్సార్సీ నేతలు వాడిన భాష ప్రజల్లో తీవ్ర ఆగ్రహానికి కారణమైంది. ఈ ఎన్నికల్లో దాని ప్రభావం ప్రజా తీర్పు రూపంలో స్పష్టంగా వెల్లడైంది.

## రాజీనామా

>> ఆయన కుమారుడు భూమన అభినయ్‌రెడ్డి పోటీచేసి ఓటమిచెంద డంతో తీవ్రంగా మనస్థాపం చెందిన కరుణాకర్‌రెడ్డి టిటిడి ఛైర్మన్ పదవి నుండి వైదోలిగారు. అంతేగాక రాష్ట్రంలో అధికార వైఎస్సార్సీ ఘోరంగా తుడుచుపెట్టుకుపోవడంతో తిరుపతిలో ఆయన కుమారుడు ఓడిపోయాడు. దీంతో నైతికంగా బాధ్యత వహిస్తూ టిటిడి పాలకమండలి ఛైర్మన్ పదవికి రాజీనామా సమర్పించారు. తన రాజీనామాను ఆమోదించాలని ఆయన ఇఒను కోరారు. 2019లో రాష్ట్రంలో వైసిపి అధికారంలోకి రావడం, ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి బాధ్యతలు చేపట్టడంతో తిరుపతిలో భూమన కరుణాకర్‌రెడ్డి ఎమ్మెల్యే హోదాలో జగన్ కుటుంబానికి సన్నిహితులు. గత ఏడాది ఆగస్టు 10వతేదీ టిటిడి ఛైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేశారు. అప్పటినుండి తిరుపతి నగర అభివృద్ధికి, టిటిడి ఉద్యోగుల సంక్షేమం, ఇళ్లస్థలాలు కేటాయింపు, పదోన్నతులు, పలు రకాలుగా సేవలందిస్తున్న ఉద్యోగులకు వేతనాలు పెంపు వంటి మంచిపనులు అమలుచేశారు. ఇదే నమ్మకంతో ఈ ఏడాది మేలో జరిగిన ఎన్నికల్లో ఆయన కుమారుడు భూమన అభినయ్‌రెడ్డిని ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయించారు. అయితే కొన్ని అనూహ్యపరిణామాలు, ప్రజల్లో వైసిపిపై వ్యతిరేకత బాగా ప్రభావం చూపడంతో జనసేన అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు చేతిలో ఓటమిచవి చూడాల్సి వచ్చింది. ఈ ఆవేదనతో కరుణాకర్‌రెడ్డి టిటిడి ఛైర్మన్ పదవికి రాజీనామా సమర్పించారు.

## జీరో నుంచి హీరోగా కాంగ్రెస్!

**జైపూర్, జూన్ 4:** ప్రారంభపోకడలు పలు రాష్ట్రాల్లో బిజెపి, కాంగ్రెస్ మధ్య గట్టి పోటీని చూపాయి. ఇందులో రాజస్థాన్ కూడా ఉంది. రాజస్థాన్‌లోని 25 లోక్‌సభ స్థానాల్లో బిజెపి, కాంగ్రెస్ మధ్య హోరాహోరీ పోటీ నెలకొంది. కాంగ్రెస్ 13 స్థానాల్లో ఆధిక్యంలో ఉండగా, బిజెపి 12 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. రాజస్థాన్ ట్రెండ్స్ చూస్తుంటే భారీ తిరోగమనం కనిపిస్తోంది. బిజెపికి పెద్ద దెబ్బ తగులుతున్నట్లు కనిపిస్తోంది. రాష్ట్రంలోని 25 స్థానాలకు గాను గతసారి బిజెపి 24 సీట్లు గెలుచుకుంది. నాడు కాంగ్రెస్ ఖాతా కూడా తెరవలేకపోయింది. అయితే ఈసారి కాంగ్రెస్ ఊహించని రీతిలో దూసుకుపోతూ తొలి ట్రెండ్స్‌లో బిజెపి కంటే ముందుంది. గతంలో మోడీ హవాతో రాజస్థాన్‌లో కాంగ్రెస్ దెబ్బతింది. 2014లో కాంగ్రెస్ ఖాతా కూడా తెరవలేకపోయింది.

## చంద్రబాబు నివాసంలో 'కూటమి' విజయోత్సవం

### నారా, నందమూరి కుటుంబ సభ్యుల మధ్య కేక్ కట్‌చేసిన దేవాన్ష్

**అమరావతి, జూన్ 4, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో టిడిపి-జనసేన-బిజెపి 'కూటమి' విజయంపై మంగళవారం ఉండవల్లిలోని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు నివాసంలో సంబరాలు జరిగాయి. నారా, నందమూరి కుటుంబ సభ్యులు, బంధువులు కేక్‌కట్‌చేసి పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. నారా చంద్రబాబు మనుమడు దేవాన్ష్ కేక్ కట్ చేసి తాతయ్యకు, బంధువులకు కేక్ తిన్పించారు.



చంద్రబాబు ఇంట్లో కేక్ కట్‌చేసి సంబరాలు జరుపుకుంటున్న దృశ్యం

# మహా ప్రభంజనం

>> గల్లంతయింది. ఆ ఎనిమిది జిల్లాల్లో కూటమి స్వీప్ చేసింది, కూటమి ప్రభంజనం ముందు వైకాంగ్రెస్ నిలువలేని పరిస్థితి. కూటమి జోరుకు రాష్ట్రంలో వైకాంగ్రెస్ కంచుకోటలు కుప్పకూలిపోయాయి. ప్రకాశం, నెల్లూరు జిల్లాలతో పాటు రాయలసీమలోని ఉమ్మడి నాలుగు జిల్లాల్లో కూడా వైకాంగ్రెస్ ఓటమి పాలయింది. జగన్ సొంత జిల్లా కడపలో పది అసెంబ్లీ సీట్లకుగాను వైకాంగ్రెస్ పార్టీ కేవలం మూడు సీట్లులోనే ఉనికి చాటుకుంది. ఇది వైకాంగ్రెస్‌కు తీరని షాక్‌గా మారింది. ఇక ఎన్నికల్లో వైకాంగ్రెస్ పార్టీకి చెందిన మంత్రుల్లో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తప్పించి,. మంత్రులు అంతాఓటమి పాలయ్యారు. మంత్రులు ధర్మాన, సీదిరి అప్పలరాజు, బొత్స సత్యనారాయణ, రాజన్నదొర. అమర్‌నాద్, బూడి విశ్వరూప్. దాడిశెట్టి రాజా, తానేటతి వనిత, విడుదల రజనీ, కారుమూరు నాగేశ్వరరావు, కొట్టు సత్యనారాయణ, జోగి రమేష్, మెరుగు నాగార్జున, విడుదల రజనీ, అంబటి రాంబాబు, ఆదిమూలపు సురేష్ . కాకాని గోవర్ధన్‌రెడ్డి, బుగ్గన రాజేంద్ర, నారాయణ స్వామి, ఉషశ్రీ, రోజా, అంజాద్ బాష ఓడిపోయారు. గుమ్మనూరు జయరాం టిడిపి చేరి గుంతకల్లు నుంచి గెలిచారు. అటు ఉత్తరాంధ్రలో బోత్స, ధర్మాన లాంటి అగ్రనేతల నుంచి గుడివాడలో మాజీ మంత్రి కొడాలి నానిటి మట్టి కరిచారు. ప్రకాశం, నెల్లూరు. రాయలసీమల్లోని వైకాంగ్రెస్ సీనియర్ నేతలు, మంత్రులుగా పనిచేసిన వాళ్లుకూటమి గాలిలో తుడిచిపెట్టుకుని పోయాయి. వైకాంగ్రెస్ గెలిచిన 11స్థానాల్లో పులివెందులలో సిఎం జగన్, బద్వేలు దాసరి సుధ, పుంగనూరు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, మంత్రాలయంల వై బాలనాగిరెడ్డి, ఆలూరు బూసినే విరుపాక్షి, యర్రగొండపాలెం, తాటిపత్రి చంద్రశేఖర్, అరకు రేగం మత్స్యలింగం, పాడేరు మత్స్యరాస విశ్వేశ్వరరాజ, రాజంపేట ఆకేపాటి అమర్నాధ్‌రెడ్డి తంబళ్ళపల్లి పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి, దర్శి శివప్రసాద్ రెడ్డి ఎన్నికయ్యారు, వైకాంగ్రెస్ గెలిచిన స్థానాల్లో మొదటి తొమ్మిదిని అధికారికంగా ప్రకటించారు. తరువాత యర్రగొండపాలెంలో తాటిపత్రి చంద్రశేఖర్, దర్శిలో శివప్రసాద్ రెడ్డి గెలిచినట్లు ప్రకటించారు. ఇక మహాకూటమి ఘన విజయాలు సాధించడంలో వ్యూహాత్మక ఎత్తుగడలను అనుసరించి గత ఎన్నికలో 23 స్థానాలను టిడిపి గెలుచుకుంది, ఈ ఎన్నికల్లో టిడిపి, జనసేన, బిజెపి కూటమి ఈ ఎన్నికల్లో పోటీ చేసారు. పవన్ కల్యాణ్ అత్యంత వ్యూహాత్మకంగా వ్యవహరించి చంద్రబాబుతో కలిసి ఏపీలో సామాజిక సమీకరణాలు కలిసి వస్తుందనే అంశాన్ని గుర్తించారు. సంక్షేమ పథకాలు తప్పనిసరి అనిగుర్తించారు. కొన్ని జిల్లా కాపు, కమ్మ, క్షేత్రీయ క్యాంబోతో ఎన్నికల్లో మందుకు వెళ్లారు మంచి ఫలితాలు సాధించారు. సిఎం జగన్ నా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళలనే నినాదాన్ని పక్క పెట్టించారు. అధిపత్యాల కులాలుగా దీటుగా దిగువ కులాల పోటీకి వస్తే పరిస్థితులపై సాధారణ ఓటర్లు అవగాహన కల్పించారు. ఉద్యోగులను తమ వైపుకు మరించుకున్నారు. మొత్తమ్మీద ఈ ఎన్నికల్లో గత ఎన్నికల చివరిలో తప్ప ప్రజల మధ్యకు వచ్చిన సిఎం జగన్ ప్రచార యాత్రలకు వచ్చిన అనుకున్నంతగా జనం పట్టించుకోలేదు. విపక్ష మేనిఫెస్టోను ఎద్దేవా చేస్తూ జగన్ చేసిన విమర్శలు, ప్రజలు కోరుతున్న డ్వాక్రా రుణ మాఫీ, ఉచిత గ్యాస్‌బండ్‌లపై. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై భరోసా ఇవ్వలేదు. ల్యాండ్ టైటిల్‌పై స్పష్టం ఇవ్వలేని పరిస్థితిలో పడింది. అడుగడుగున విపక్షాల ర్యాలీలను అడ్డుకుని వారికి సానుభూతిని పెంచి సజ్జల, బొత్సలతో ఉద్యోగ సంఘాలను అవమానించింది.

ఈ పరిస్థితులన్నింటిని టిడిపి. పవన్. బిజెపి తనకు అనుకూలరీతిలో ఓట్లు మరల్చున్నారు. మొత్తమీద ఎన్నికల్లో తెలుగుదేశం తన సత్తా నిరూపించుకుంది. ఇక ఇప్పుడు ప్రభుత్వం ఏర్పాటు చేసే దిశలో చంద్రబాబు. జనసేన కూటమి సన్నాహాలు చేస్తున్నాయి.. నేడు ఢిల్లీ ఎన్‌డీఏ మీటింగ్‌కు వెళ్తున్నాయి. ఈ ఎన్నికలో కాంగ్రెస్. సిపిఐ, సిపిఎం. జెడి లక్ష్మీనారాయణ, జడ శ్రావణకుమార్ పార్టీ ప్రభావం చూపించలేదు. తాజా సమాచారాన్ని అనుసరించి టిడిపి 16, వైకాంగ్రెస్ 4. జనసేన -2 బిజెపి విజయం సాధించాయి. ఇక టిడిపిఅధికారంలోకి రావడానికి కీలకమైన వృద్ధాప్య పెంచన్ల పెంపు, మహిళల ఉచిత బస్ ప్రయాణం వంటి అంశాలువెంటనే అమలులోకి రావాల్సి ఉంది.

## వైఎస్సార్ హెల్త్ వర్సిటీ నేమ్ బోర్డు ధ్వంసం



**విజయవాడ, జూన్ 4, ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడలోని డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీ పేరును అర్ధాంతరంగా రాష్ట్ర ప్రభుత్వం వైఎస్సార్ హెల్త్ వర్సిటీగా మార్చారు. ఎన్టీఆర్ వర్సిటీ పేరు మార్పుపై టిడిపి సభ్యులు ఉభయసభల్లో ఆందోళన నిర్వహించారు. అసెంబ్లీలో స్పీకర్, మండలిలో పోడియం వద్దకం దూసుకొచ్చిన సభ్యులు ప్లకార్డులతో నిరసన కూడా తెలిపారు.

ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పుపై అప్పట్లో రాష్ట్ర వ్యాప్తంగా టిడిపి నేతలు ఆందోళనలను కూడా చేశారు. జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరును ఉన్నపళంగా వైఎస్సార్ హెల్త్ యూనివర్సిటీగా మార్చడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ వైఎస్సార్సీ ప్రభుత్వ నిర్ణయాన్ని తప్పు పట్టిన సంగతి గుర్తు ఉంది ఉంటుంది. ఇక అప్పట్లో తాము అధికారంలోకి రాగానే హెల్త్ యూనివర్సిటీకి తిరిగి ఎన్టీఆర్ పేరు పెడతానని చంద్రబాబు హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో తాజాగా వైఎస్సార్ హెల్త్ యూనివర్సిటీ నేమ్ బోర్డును తెలుగుదేశం కార్యకర్తలు ధ్వంసం చేసారు.

## రాజీనామా

>> ఆ లబ్ధిపొందిన వారి ఆదరణ ఎక్కడికి పోయిందో తెలియదన్నారు. తనకు కష్టాలు సహజమనన్నారు. తాను మొదటి నుంచి ప్రతిపక్షంలో ఉండి పోరాడనన్నారు. తన రాజకీయ జీవితంలో గడిచిన అయిదేళ్లలో తప్పించి అత్యధిక కాలంలో ప్రతిపక్షంలోనే ఉన్నానన్నారు. ఎన్నో కష్టాలు పడే ఈ స్థాయికి వచ్చానన్నారు. కష్టాలు, పోరాటాలు తనకు కొత్త కాదన్నారు.

# నీట్ ఫస్ట్ ర్యాంక్

>> చేసుకున్నారు. టాప్-100 లో 77వ ర్యాంక్‌ని తెలంగాణకి చెందిన అనురణ్ ఘోష్ 99.996614 పర్సంటైల్ సాధించారు. 90వ ర్యాంక్‌ను ఏపీకి చెందిన ముమ్మడి సాయి జస్వంత్ రెడ్డి 99.987314 పర్సంటైల్ సాధించాడు. నీట్-2024 యూజీ పరీక్షను మే 5న దేశ వ్యాప్తంగా 571 నగరాల్లో 13 భాషల్లో నిర్వహించారు. దేశ వ్యాప్తంగా 4750 కేంద్రాల్లో పరీక్షలను నిర్వహించారు. పరీక్షలకు దేశ వ్యాప్తంగా 24,06,079 మంది దరఖాస్తు చేసుకున్నారు. వారిలో 10,29,154 మంది బాలురు ఉండగా.. 13,76,831 మంది బాలికలు ఉంటే18 మంది థర్డ్ జండర్ వారున్నారు. పరీక్షలకి 23,33,297 మంది హాజరు కాగా.. వారిలో 13,16,268 మంది అర్హత సాధించినట్లు ఎన్‌టీఏ ప్రకటించింది.

అందులో తెలంగాణ నుంచి 79,813 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 77,849 మంది పరీక్షకి హాజరయ్యారు. పరీక్ష రాసిన వారిలో 47,371 మంది అర్హత సాధించారు. ఆంధ్రప్రదేశ్ నుంచి 66,522 మంది దరఖాస్తు చేసుకోగా .. వారిలో 64,931 మంది పరీక్షలకి హాజరయ్యారు. అందులో 43,858 మంది అర్హత సాధించినట్లు ఎన్‌టీఏ ప్రకటించింది.

# టిడిపిలో హ్యాట్రిక్ వీరులు వీళ్లే

**విజయవాడ. జూన్ 4, ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి ఎన్నికల్లో కూటమి అఖండ విజయం సాధించింది. 175లో ఏకంగా 166 చోట్ల విజయదుందుభి మోగించింది. మరోవైపు టిడిపి సొంతంగానే 130కి పైగా స్థానాల్లో విజయం సాధించింది. ఆ పార్టీకి చెందిన పలువురు అభ్యర్థులు 2014, 2019, 2024 ఎన్నికల్లో వరుసగా గెలిచారు. శ్రీకాకుళం జిల్లాల్లో ఇచ్ఛాపురంలో బెందాళం అశోక్, టెక్కలిలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు వరుసగా మూడుసార్లు విజయం సాధించారు. వైఎస్సార్సీ అభ్యర్థి పిరియా విజయపై 35 వేలకు పైగా ఆధిక్యంతో అశోక్ గెలుపొందగా దువ్వాడ శ్రీనివాస్ (వైకాంగ్రెస్ పార్టీ)పై 32 వేలకు పైగా మెజార్టీతో అచ్చెన్నాయుడు జయకేతనం ఎగురవేశారు. హిందూపురంలో నందమూరి బాలకృష్ణ మూడోసారి గెలిచారు. వీరితో పాటు నిమ్మకాయల చినరాజప్ప (పెద్దాపురం), గొట్టిపాటి రవి (అద్దంకి), ఏలూరి సాంబశివరావు (పర్చూరు), గద్దె రామ్మోహన్ (విజయవాడ తూర్పు), గోరంట్ల బుచ్చయ్య చౌదరి (రాజమండ్రి రూరల్), నిమ్మల రామానాయుడు (పాలకొల్లు) హ్యాట్రిక్ విజయాలు నమోదు చేశారు. మరోవైపు ఎంపీల్లో శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు వరుసగా మూడోసారి గెలిచారు. వైకాంగ్రెస్ అభ్యర్థి పేరాడ తిలక్‌పై విజయం సాధించారు.

# చంద్రబాబుతో పవన్ భేటీ

**విజయవాడ, జూన్ 4, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో అయిదేళ్ల తీవ్ర అన్యాయానికి గురైన వర్గాలన్ని తనను తమ ప్రతినిధిగా ప్రజ సంగ్రామంలోకి దింపాయని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. వారి ఆశలు, ఆకాంక్షలు తనలో చూసుకున్నారు. జనసేన కార్యకర్తు, వీర వనితలు తన విజయం కోసం త్యాగాలు చేసారన్నారు. ఆయన మంగళవారం జనసేన పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ ఎపి అసెంబ్లీకి పోటీ చేసిన 21 అసెంబ్లీ, 2 ఎంపీ స్థానాల్లో ఘన విజయం సాధించామన్నారు. నూటికి నూరుశాతంగా సాధించిన ఈ ఫలితాలు అయిదు లక్షల ఆకాంక్షలకు నిదర్శనమన్నారు. అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తామన్న మాట నిలుపుకుంటామన్నారు. ఏడాది లోపుగా సీపీఎస్ రద్దు చేస్తామన్నారు. తమది కక్ష సాధింపు కోసం సాధించిన విజయం కాదన్నారు. 5 కోట్ల మంది ప్రజలకు చెబుతున్నా, ఆ చీకటి రోజులు అయిపోయాయన్నారు. గెలిచిన 21 స్థానాలే తనకు 175 స్థానాలు గెలిస్తే ఎంత బాధ్యత ను ప్రజలు ఇచ్చారన్నారు. ఆ బాధ్యతను తాను నేరవేరుస్తానన్నారు.

హైదారాబ్ నుంచి వేర్వేరు సమయాల్లో మంగళగిరి, ఉండవల్లి చేరుకున్న పవన్, చంద్రబాబు భేటీ అయ్యారు. ఎన్నికల్లో కీలక అగ్రవర్ణ సామాజికవర్గాలు ఉభయ పార్టీలకు అందించిన సహకారం అందించిన దృష్ట్యావారికి తగిన న్యాయం చేయాలని నిర్ణయం చేయాలని ఈ బేటీ నిర్ణయం నిర్ణయిం చారు. ఉభయలు ఢిల్లీ వెళ్లి ఎన్‌డిఏ సమావేశంలో పాల్గొని కేంద్రమంత్రి వర్గంలో జనసేన, టిడిపిసభ్యులకు ప్రాధాన్యత పైన చర్చించే అవకాశం ఉంది.

## వారం - వర్జ్యం

తేది : 05-06-2024, బుధవారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
వైశాఖమాసం, ఉత్తరాయనం,
వసంత ఋతువు, కృష్ణ పక్షం
చతుర్దశి రా. 7.55,
కృత్తిక రా. 9.15,
వర్జ్యం ఉ. 9.55-11.26,
దు. 11.48-12.40,
రాహుకాలం - మ. 12.00-1.30

## వార్తాఫలం

**మేషం :** ఆర్థిక లావాదేవీలు లాభిస్తాయి. పనులలో విజయం సాధిస్తారు. నూతన విద్యావకాశాలు.

**వృషభం:** కొత్త మిత్రులతో పరిచయాలు. వస్తు, వస్త్రలాభాలు పొందుతారు.

**మిథునం:** కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. ఆరోగ్య సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు.

**కర్కాటకం :** పనులు సకాలంలో పూర్తి చేస్తారు. ఆర్థిక విషయాలు సంతృప్తినిస్తాయి.

**సింహం :** నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ముఖ్య వ్యవహారాలలో విజయం సాధిస్తారు.

**కన్య :** దీర్ఘకాలిక ఋణాలు తీరుస్తారు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. సాంకేతిక విద్యలపై ఆసక్తి చూపుతారు.

**తుల :** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. గృహ నిర్మాణ ఆలోచనలు ముందుకు సాగవు.

**వృశ్చికం:** ఇంటాబయట అనుకూల వాతావరణం నెలకొంటుంది. వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి.

**ధనుస్సు:** దూరపు బంధువులను కలిసి ఉత్సాహంగా గడుపుతారు. ముఖ్యపనులలో విజయం సాధిస్తారు.

**మకరం:** పనుల్లో జాప్యం జరుగుతుంది. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వున్నా అవసరాలకు డబ్బు అందుతుంది.

**కుంభం :** ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంది. పనులలో ఏర్పడిన ఆటంకాలు కొంత వరకు తొలగుతాయి.

**మీనం :** కొత్త పనులకు శ్రీకారం చుట్టి సకాలంలో పూర్తి చేస్తారు. పాత మిత్రులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

### SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:04/06/24

DAY - SINGAM SERIES Dr No:242
1st Prize Rs.100000/- 423054
2nd Prize Rs.7000/- 91184
3rd Prize Rs.3500/-
02235 02986 05132 10108 23558
46798 63118 76258 81215 97307
4th Prize Rs.200/-
1135 1284 2348 3643 5288 5958 6183
6480 6706 7274
5th Prize Rs.100/-
0708 1591 3764 4890 5735 6401 6428
6435 7204 8658
6th Prize Rs.50/-
0195 1408 2707 4925 6042 7404 9184
0329 1416 2767 4939 6119 7472 9297
0375 1441 3020 5002 6360 7491 9491
0505 1460 3044 5313 6379 7627 9600
0524 1599 3459 5318 6396 7665 9649
0681 1931 3593 5353 6483 7850 9743
0760 1938 3748 5461 6556 7927 9784
0822 2214 3768 5721 6792 7944 9817
0896 2261 3799 5904 6929 7982 9822
0913 2276 3961 5922 6972 8181 9910
1025 2306 4114 5970 7112 8227
1150 2392 4156 5988 7120 8328
1195 2582 4415 5991 7286 8432
1200 2585 4729 6014 7341 8450
1311 2588 4836 6036 7352 8766

DAY - KUIL SERIES Dr No:242
1st Prize Rs.100000/- 215268
2nd Prize Rs.7000/- 77589
3rd Prize Rs.3500/-
01049 07243 08523 19830 21709
36251 45714 78651 91109 99240
4th Prize Rs.200/-
3351 4548 4881 5227 5336 6911 6969
9243 9965 9987
5th Prize Rs.100/-
0568 1196 2879 3629 4833 5490 6288
7487 9347 9732
6th Prize Rs.50/-
0102 2145 3344 4863 6267 7603 9354
0159 2263 3362 4913 6452 7681 9399
0211 2450 3404 4925 6454 7807 9400
0280 2480 3547 4933 6476 7849 9479
0283 2515 3778 5214 6793 8014 9685
0540 2526 3804 5334 7152 8135 9692
0582 2587 3871 5395 7157 8353 9742
0740 2610 3872 5406 7160 8376 9932
0825 2664 4114 5539 7180 8443 9939
0831 2748 4195 5652 7194 8539 9942
1078 2821 4280 5671 7202 8821
1446 2930 4427 5860 7357 9003
1484 2936 4680 5922 7396 9046
2005 2968 4784 6038 7445 9238
2028 3045 4839 6116 7590 9270

### ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:04/06/24

DAY - ROSA SERIES Dr No:242
1st Prize Rs.100000/- 356457
2nd Prize Rs.7000/- 70314
3rd Prize Rs.3500/-
07304 15568 16973 31235 34597
44395 67042 68543 84721 86644
4th Prize Rs.200/-
1248 1936 2478 2901 5160 5539 5544
6017 6287 9676
5th Prize Rs.100/-
0358 1242 2082 3176 3468 4146 5787
6700 9634 9714
6th Prize Rs.50/-
0009 2018 3730 5037 6218 7932 9414
0078 2319 3906 5179 6293 7952 9501
0179 2338 3999 5203 6329 8106 9563
0460 2351 4002 5272 6467 8176 9668
0509 2481 4049 5299 6495 8268 9669
0749 2581 4238 5424 6506 8372 9782
0814 2611 4306 5428 6655 8624 9930
0832 2636 4637 5471 6847 8731 9941
0908 2829 4651 5507 6989 8896 9975
0927 2976 4706 5543 7209 9031 9981
0992 3061 4768 5679 7285 9076
1039 3138 4853 5873 7598 9091
1184 3197 4899 6062 7629 9124
1251 3420 4971 6083 7681 9303
1674 3682 5013 6129 7777 9313

DAY - DEAR SERIES Dr No:242
1st Prize Rs.100000/- 734534
2nd Prize Rs.7000/- 00209
3rd Prize Rs.3500/-
07489 21314 34233 39333 42601
44484 60804 74617 82213 87361
4th Prize Rs.200/-
1139 1491 2532 2564 2574 2597 3211
6723 7071 8842
5th Prize Rs.100/-
0586 2684 4080 4860 4894 6061 6986
7707 8836 9911
6th Prize Rs.50/-
0062 2139 3183 4744 5756 7403 9218
0139 2280 3376 4750 5840 7463 9221
0307 2443 3381 4779 5960 7506 9386
0553 2473 3454 4785 6042 7633 9391
0650 2628 3535 4815 6047 7672 9494
1251 2629 3589 4900 6147 7939 9761
1294 2706 3995 5016 6187 7960 9764
1308 2732 4003 5243 6233 8050 9830
1509 2755 4078 5261 6257 8090 9875
1621 2771 4124 5349 6608 8334 9928
1640 2776 4142 5495 6722 8548
1686 2784 4390 5585 6871 8577
1824 2803 4429 5603 6940 8628
1889 2894 4609 5618 7000 8717
1943 3070 4709 5684 7396 9137

### THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:04/06/24

DAY - THANGAM SERIES Dr No:242
1st Prize Rs.100000/- 551946
2nd Prize Rs.7000/- 21180
3rd Prize Rs.3500/-
12371 29703 37188 44155 44420
55677 67670 78513 81371 82922
4th Prize Rs.200/-
1022 2503 2832 4688 5673 6680 6711
6901 9601 9783
5th Prize Rs.100/-
1690 2079 2216 3940 4899 4952 5498
5807 7156 8986
6th Prize Rs.50/-
0267 2183 3423 4624 5879 7056 9385
0275 2329 3506 4699 5884 7325 9518
0440 2541 3568 4710 5943 7412 9529
0517 2577 3677 4795 6048 7512 9669
0766 2778 3816 4805 6078 7527 9716
0783 2839 3870 4917 6109 7680 9734
1021 2925 3975 5019 6160 8001 9801
1129 2988 4054 5070 6226 8046 9955
1425 3034 4074 5132 6367 8102 9961
1707 3106 4092 5189 6401 8402 9979
1724 3183 4107 5465 6402 8422
1750 3253 4127 5536 6503 8433
1770 3287 4258 5557 6601 8860
1882 3332 4316 5565 6687 8965
2156 3365 4513 5599 6844 9060

DAY - VAIRAM SERIES Dr No:101
1st Prize Rs.50000/- 396717
2nd Prize Rs.7000/- 81845
3rd Prize Rs.3500/-
01821 02985 09435 47122 51026
56811 62006 70209 72884 79446
4th Prize Rs.200/-
0337 2074 3707 4056 4738 5965 6595
6805 7362 8596
5th Prize Rs.100/-
1301 1692 2241 2288 4424 4800 5627
7953 8338 8851
6th Prize Rs.50/-
0055 1215 2089 3909 6036 7318 9073
0093 1276 2120 4071 6052 7516 9123
0096 1280 2302 4295 6053 7544 9149
0135 1368 2396 4563 6070 7909 9208
0185 1502 2469 4587 6089 8095 9389
0224 1518 2622 4732 6146 8322 9496
0420 1553 2849 4926 6276 8341 9498
0537 1648 3010 5267 6281 8422 9592
0652 1676 3035 5311 6567 8551 9605
0733 1677 3146 5371 6636 8590 9746
0771 1698 3233 5397 6692 8828
0953 1753 3403 5483 6821 8887
1000 1859 3615 5494 6900 8930
1023 1950 3697 5751 7131 9004
1129 1967 3842 5925 7159 9009

### NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:04/06/24

DAY - NALLANERAM SERIES Dr No:242
1st Prize Rs.50000/- 224115
2nd Prize Rs.7000/- 84917
3rd Prize Rs.3500/-
21169 27065 34318 48401 49345
51663 74666 92152 94990 98897
4th Prize Rs.200/-
0913 3772 4425 4744 5033 7797 8031
8073 8931 8946
5th Prize Rs.100/-
1043 1394 3629 4098 4248 4764 6100
7632 8591 9077
6th Prize Rs.50/-
0150 1957 3505 5015 6484 8098 9112
0268 2039 3529 5189 6513 8125 9187
0408 2220 3694 5228 6686 8157 9363
0455 2230 3738 5364 6731 8197 9507
0589 2354 3798 5525 6812 8245 9581
0843 2422 3813 5726 6907 8371 9622
0984 2533 4011 5919 7200 8419 9672
1229 2575 4080 6139 7524 8503 9699
1337 2634 4225 6152 7597 8537 9710
1351 2917 4278 6218 7637 8560 9754
1420 2998 4507 6239 7684 8806
1509 3127 4636 6252 7902 8900
1524 3220 4732 6293 8062 8939
1591 3377 4878 6327 8094 8990
1600 3494 4988 6332 8095 9023

DAY - MANI SERIES Dr No:101
1st Prize Rs.50000/- 685692
2nd Prize Rs.7000/- 62958
3rd Prize Rs.3500/-
00958 19248 37118 41318 51676
53578 60350 62330 72373 90831
4th Prize Rs.200/-
1523 1588 2564 3146 4420 4622 5689
6919 8089 9979
5th Prize Rs.100/-
0686 2819 3714 4397 4473 4717 5563
7546 7677 8510
6th Prize Rs.50/-
0024 1865 3700 5444 6375 7451 9614
0036 1937 3810 5476 6441 7475 9652
0082 2024 3906 5481 6549 7515 9683
0138 2176 4173 5635 6565 7686 9731
0146 2179 4411 5695 6617 7810 9734
0274 2426 4498 5766 6691 7816 9741
0355 2457 4510 5863 6769 7886 9759
0636 2468 4608 5882 6832 7936 9870
0713 2479 4648 5967 6996 8371 9899
0934 2870 4766 5994 7106 8560 9961
0981 2908 5024 6017 7267 8566
1266 2985 5047 6168 7303 8645
1309 3133 5110 6195 7422 9287
1393 3515 5132 6269 7433 9598
1775 3590 5137 6317 7448 9606

### KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:04/06/24

DAY - KUMARAN SERIES Dr No:242
1st Prize Rs.50000/- 132794
2nd Prize Rs.7000/- 23817
3rd Prize Rs.3500/-
14076 24248 30182 37104 43565
45030 48966 53739 74894 98650
4th Prize Rs.200/-
1019 2770 3221 4645 4756 5857 6089
6628 6944 8579
5th Prize Rs.100/-
0923 1156 3384 5979 6147 6413 7516
7919 8266 9623
6th Prize Rs.50/-
0086 1679 2832 4768 6681 7725 9108
0185 1799 2918 4878 6705 7937 9120
0249 1916 3018 4899 6884 7972 9511
0385 1963 3095 4909 6936 8012 9541
0635 2002 3419 4964 7010 8044 9626
0857 2236 3561 5401 7087 8053 9661
0897 2395 3637 5469 7113 8058 9773
0961 2415 3650 5625 7473 8082 9846
1054 2501 3750 6045 7487 8160 9864
1163 2534 3766 6059 7573 8338 9980
1373 2642 3768 6112 7631 8363
1496 2656 3884 6295 7662 8478
1521 2726 3936 6408 7667 8532
1563 2771 4097 6447 7707 8562
1673 2813 4136 6596 7721 8569

DAY - VISHNU SERIES Dr No:242
1st Prize Rs.50000/- 435786
2nd Prize Rs.7000/- 53411
3rd Prize Rs.3500/-
00221 11886 24886 28108 30223
41761 48603 87144 93086 93915
4th Prize Rs.200/-
0176 0683 1442 1513 2086 2842 4243
5811 7126 9592
5th Prize Rs.100/-
0185 0430 1214 2377 3284 4138 5529
6722 7688 8425
6th Prize Rs.50/-
0126 1898 3055 4459 5569 6687 9075
0268 1933 3282 4521 5678 6784 9194
0371 2036 3492 4556 5754 6895 9436
0538 2091 3557 4570 5782 6934 9548
0603 2098 3833 4593 5843 6943 9640
0852 2116 3867 4620 5888 7052 9642
0875 2188 3887 4899 5922 7053 9783
1038 2272 4034 4904 5964 7184 9838
1105 2335 4133 4938 5965 7295 9894
1114 2534 4148 4949 6145 7671 9914
1261 2658 4230 5074 6262 8474
1412 2801 4277 5239 6273 8490
1421 2863 4301 5309 6328 8750
1537 2974 4363 5472 6465 8801
1889 2999 4430 5474 6475 8840

### SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:04/06/24

SWARNALAXMI SERIES Dr No:242
1st Prize Rs.50000/- 153516
2nd Prize Rs.7000/- 18996
3rd Prize Rs.3500/-
18149 29536 31538 42422 42800
64387 75931 86597 97216 97565
4th Prize Rs.200/-
1304 1336 3509 4285 6510 6820 7723
8033 8110 9419
5th Prize Rs.100/-
0464 0601 1137 1732 2293 2360 2999
4088 5756 7911
6th Prize Rs.50/-
0150 1515 3017 4307 5985 7547 8686
0171 1525 3065 4313 6210 7563 8803
0259 1622 3093 4495 6296 7616 9032
0272 1766 3378 4597 6462 7644 9162
0318 1778 3438 4631 6608 7655 9680
0339 2038 3450 4664 6634 7935 9768
0627 2149 3720 4832 6728 8070 9784
0654 2305 3779 4859 6763 8101 9810
0802 2368 3818 4897 6987 8174 9823
0860 2379 3920 5199 7170 8384 9927
0992 2690 4101 5519 7295 8498
1099 2696 4147 5546 7407 8604
1150 2715 4221 5587 7469 8611
1190 2718 4265 5927 7500 8657
1478 2878 4294 5956 7522 8666

DAY - LION SERIES Dr No:101
1st Prize Rs.50000/- 728898
2nd Prize Rs.7000/- 52187
3rd Prize Rs.3500/-
17592 28131 39721 41306 52768
63712 74764 85237 96349 96892
4th Prize Rs.200/-
1979 2526 2849 2930 3217 6584 7925
9188 9252 9399
5th Prize Rs.100/-
0432 0690 2128 2174 3045 5639 6290
6642 8030 9152
6th Prize Rs.50/-
0021 1704 3192 4690 5887 7320 8755
0336 1739 3295 4710 5948 7337 8839
0368 1828 3370 4715 5978 7536 9100
0485 2015 3383 4892 6003 7547 9178
0568 2151 3384 4955 6263 7700 9306
0756 2202 3535 5043 6381 7923 9425
0944 2230 3657 5055 6416 7933 9432
1207 2290 3767 5211 6569 7951 9505
1238 2486 3782 5216 6588 7984 9772
1248 2487 3970 5587 6665 8251 9941
1356 2516 4089 5600 6869 8462
1493 2550 4412 5666 6872 8493
1529 2568 4428 5774 6886 8495
1669 3159 4547 5822 6974 8551
1675 3170 4670 5842 7163 8616

epaper.vaartha.com
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
WWW.VAARTHA.COM : fb.com/vaartha
విజయవాడ
5-6-2024 బుధవారం
సంపుటి: 30 సంచిక: 126
పేజీలు: 10+4 వెల: 6.50
Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

# 'త్రిపక్ష' కూటమి

# మహా ప్రభంజనం

- కొట్టుకుపోయిన వైఎస్సార్సీ
- పవన్ జనసేన, బిజెపితో కలిసి కొత్త చరిత్ర సృష్టించిన తెలుగుదేశం
- 21 సీట్లకు పోటీచేసి నూరుశాతం ఫలితాలు సాధించిన పవన్ కల్యాణ్
- 8 జిల్లాల్లో పూర్తిగా కనుమరుగైన జగన్ పార్టీ
- జగన్ సొంతజిల్లా కడపలో మూడు సీట్లకే వైఎస్సార్సీ పరిమితం



మంగళవారం ఫలితాలు వెల్లడైన అనంతరం అమరావతిలో చంద్రబాబుతో భేటీ అయిన పవన్ కల్యాణ్

**విజయవాడ,జూన్4,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక ఎన్నికల్లో అనూహ్య పరిణామాలు చోటు చేసుకున్నాయి. తెలుగుదేశం,జనసేన,బిజెపితో కూడిన మహాకూటమి దాటికి అధికార వైఎస్సార్సీ తట్టుకోలేక పోయింది.ఈ ఎన్నికల్లో 175 అసెంబ్లీ స్థానాల్లో కేవలం 10 సీట్లు మాత్రమే వైఎస్సార్సీ గెలుచుకుంది.21 స్థానాలకు పోటీ చేసిన జనసేన పార్టీ నూటికి నూరుశాతం ఫలితాలను సాధించింది.148స్థానాలకు పోటీ చేసిన టిడిపి 138 సీట్లు గెలుచుకుంది. భారతీయ జనతపార్టీ 4 స్థానాలు గెలుచుకుంది. రాష్ట్ర శాసనభలో 88 స్థానాలు సాధిస్తే అధికారాన్ని చేక్కించుకుంది.ఈ ఫలితాలు తనకు ఆశ్చర్యం కలిగించినట్లు సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి వ్యాఖ్యానించారు.ప్రజల తీర్పును గౌరవిస్తున్నట్లు ప్రకటించారు.ఆయన ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసారు. టిడిపి నేత చంద్రబాబు కుప్పంలోను, పవన్ కల్యాణ్ పిఠాపురంలోను,నారా లోకేష్‌లు ఎంఎల్ఎలు అఖండ విజయం సాధించారు.గత అయిదేళ్లుగా స్వపక్షంలో ఉండి విపక్షంగా వ్యవహరించిన కనుమూరి రఘురామకృష్ణంరాజు ఉండిలో తెలుగుదేశం అభ్యర్ధిగా అఖండ విజయం సాధించారు.ఈ ఎన్నికల్లో ఎనిమిది జిల్లాల్లో అధికార వైకాంగ్రెస్ పార్టీ అసలు ఖాతా తెరవలేకపోయింది. ఆ జిల్లాల్లో ఒక్క అసెంబ్లీ సీటు కుడా గెలవలేకపోయింది. శ్రీకాకుళం, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా,గుంటూరు, నెల్లూరు,అనంతపురం జిల్లాల్లో ఫ్యాన్‌పార్టీ >>2



మంగళవారం అమరావతిలో టిడిపి కార్యాలయం వద్ద కార్యకర్తల సంబరాల దృశ్యం



## హ్యాట్రిక్ ప్రధాని మోడీ

### లోక్‌సభ ఎన్నికల్లో ఎన్డీయే కూటమికే పగ్గాలు

### గట్టిపోటీతో ఎన్డీయేకు చెక్‌పెట్టిన ఇండియా

### ఎన్డీయేకు 294, ఇండియాకూటమికి 231, ఇతరులు 18

### అధికారం దిశగా బిజెపి అధ్వర్యంలోని ఎన్డీయే

**న్యూఢిల్లీ, జూన్ 4:** సార్వత్రిక ఎన్నికల్లో మూడోసారి ఎన్డీయే కూటమి ప్రభంజనం సృష్టించింది. బిజెపినేతలు ఆశించిన మెజార్టీ సంఖ్యాబలం లేకపోయినా అధికారం చేపట్టే మెజార్టీస్థానాలను దక్కించుకుని ప్రధానిమోడీ మూడోసారి ప్రధాని పదవి చేపట్టేందుకు మార్గం సుగమమం చేసింది. మంగళవారం నిర్వహించిన ఓట్లలెక్కింపులో అధికార ఎన్డీయే కూటమికి 294 స్థానాలు రాగా ప్రతిపక్ష ఎన్‌డీయే కూటమికి 231 స్థానాలు దక్కాయి. స్వతంత్రులు ఇతరులుగా 18 మంది గెలిచారు. రాజ్యాంగాన్ని సవరించడం లేదా రద్దు చేసే కుట్రలు జరుగుతున్నాయని, రాజ్యాంగ పరిరక్షణకు కూటమి కట్టుబడి ఉందని ఇండియా చేసిన ప్రచారం ప్రజల్లోకి బలంగా వెళ్లినా బిజెపి తన పదేళ్ల కాలంలో చేపట్టిన ప్రగతిని వివరిస్తూ విపక్ష కూటమి అవినీతి వ్యవహారాలను బయట పెడుతూ సాధ్యమైనంతగా ప్రజల్లోకి వెళ్లింది. ప్రధాని మోడీచేసిన విస్తృత స్థాయి ప్రచారం ఎన్డీయే కూటమికి కొంతమేర కలిసొచ్చింది. రిజర్వేషన్లను లాగేసుకుంటున్నదని, రిజర్వేషన్లపై పరిమితులు ఎత్తివేసి ఆ ఒబిసి రిజర్వేషన్లను ముస్లింలకు కట్టబెట్టాలనిచూస్తోందని కొంతవరకూ తన ఓటు బ్యాంకును కాపాడుకునేందుకు బిజెపి ఎన్డీయే కూటమి రక్షించుకునే ప్రయత్నంచేసింది. ఎన్డీయేకూటమిలో ఇపుడు మెజార్టీ స్థానాల దిశగాచూస్తే బిజెపికి బీహార్ సిఎం నితీష్‌కుమార్, ఆంధ్రప్రదేశ్ కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కీలకంకానున్నారు. >>2





## సిఎం జగన్ రాజీనామా

**విజయవాడ,జూన్4,ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం జగన్మోహనరెడ్డి తన పదవికి రాజీనామా చేసారు.ఎన్నికల్లో ఘోర పరాజయాన్ని సిఎం జగన్ నేతృత్వంలోని వైకాంగ్రెస్ పార్టీ చవి చూసింది.ఆయన పార్టీకి అధికారికంగా ప్రకటించిన మేరకు కేవలం 9 సీట్లు లభించాయి.మరో రెండు లభిస్తాయనే సమాచారం ఉన్న వాటిపై స్పష్టం లేదు.ఈ దశలో తమన ఓటమిని అంగీకరిస్తూ ఆయన గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు పంపించారు.ఆయన రాజీనామాను గవర్నర్ ఆమోదించి కొత్త ప్రభుత్వం వచ్చే వరకు అపధర్మ ముఖ్యమంత్రిగా కొనసాగే అవకాశం ఉంది. సిఎం జగన్ తన ఓటమిపై స్పందిస్తూ ఎందరికోఎన్నో చేసామని, >>2



## పిఠాపురం పవన్‌దే

### వంగా గీతపై 70,354 ఓట్ల మెజారిటీతో గెలుపు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూన్ 4, ప్రభాతవార్త:** పిఠాపురం నియోజకవర్గం చరిత్రలో గతంలో ఎన్నడూ లేని విధంగా భారీ మెజారి టీతో పవన్‌కల్యాణ్ ఎమ్మెల్యేగా గెలుపొందారు. కాకినాడజేఎన్టీ యూ ప్రాంగణంలో ఎన్నికలకు సంబంధించి నియోజకవర్గాల వారీగా ఓట్ల లెక్కింపు ప్రక్రియ జరిగింది. పిఠాపురం నియో జకవర్గం జనసేన అభ్యర్ధి కొణిదెల పవన్ కళ్యాణ్ సమీప ప్రత్యర్థి వైఎస్సార్‌సిపి పార్టీ తరుపున పోటీచేసిన వంగా గీత విశ్వనాథ్‌పై 70వేల 354 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. గత ఎన్నికల్లో విశాఖపట్నం, భీమవరంలో పోటీ చేసి ఓటమి పాలైన పవన్ కల్యాణ్ ఈ ఎన్నికలలో పిఠాపురంలో పోటీ చేసి విజయ దుందుభి మోగించారు. 18 రౌండ్లుగా నిర్వహించిన లెక్కింపులో రౌండ్ రౌండ్‌కి పవన్ ముందంజలో నిలిచారు. పవన్‌కల్యాణ్ విజయాన్ని పురస్క రించుకుని నియోజకవర్గ వ్యాప్తంగా నాయకులు, కార్యకర్తలు అభిమానులు సంబరాలు జరుపు కున్నారు. పవన్ అసెంబ్లీకు అడుగుపెట్టేం దుకు ప్రజాతీర్పు రావడంతో అభిమా నులు ఆనందానికి అవధులు లేకుండా ఉన్నాయి.



## ఈ ఫలితాలు ఆశ్చర్యకరం

- అన్ని వర్గాల ప్రజలకు ఎంతో మేలు చేశాం
- 1.40 కోట్ల మందికి లబ్ధి చేకూర్చా..
- ఎంత చేసినా వ్యతిరేక ఓటు వేశారు
- అయినా 40 శాతం ఓట్లు వచ్చాయి..
- మీడియా సమావేశంలో సిఎం జగన్ భావోద్వేగం

**విజయవాడ,జూన్4,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఈ సార్వత్రిక ఎన్నికల ఫలితాలు తమను ఆశ్చర్యా నికి గురిచేసాయని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో 1.40కోట్ల మందికి లబ్ధిని అందించామన్నారు. ఆ సందర్భంలో అవ్వ తాతలు, అక్కచెల్లెలు, రైతులు, విద్యార్ధులు, యువత చూపించిన ఆపాయ్యత, అభిమానం, ప్రేమ ఏమైనవో అర్ధం కావడం లేదన్నారు. శాసనసభ ఎన్నికల్లో సిఎం జగన్ నేతృత్వంలోని ప్రభుత్వానికి ప్రజలు వ్యతిరేక తీర్పును ఇచ్చారు. గత ఎన్నికల్లో 151 సీట్లు గెలుచుకున్న పార్టీ ఈ ఎన్నికల్లో తొమ్మిది స్ధానాలు మాత్రమే గెలుచు కుంది. ఓటమి తరువాత సిఎం జగన్ సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సమావే శంలో ఆయన పూర్తి భావోద్వేగానికి గురయ్యారు. నిర్లిప్తత,నిస్పృహతో జగన్ మాట్లాడారు. ఎవ్వరెన్ని చేసినా తమపార్టీకి 40శాతం ఓట్లు తగ్గించలేద న్నారు. ఇందుకు ఎవ్వరు కారణం, మంచిచేసినా ఓట్లు ఎందుకు పడలేదు.ఎవ్వరు దీనికి కారణమనే విషయం తాను మాట్లాడదలుచుకోలేదన్నారు. అన్ని వర్గాలకు మంచి చేసామన్నారు. ఇలాంటి ఫలితా లను నేను ఊహించలేదు. ఎన్నో పథకాలతో ప్రజల అండగా ఉన్నామన్నారు. పథకాలు అందుకున్న వారి ఆప్యాయత ఏమైందో తెలియదన్నారు. ప్రజ లకు మంచి చేసినా ఓటమి పాలయ్యామన్నారు. 54లక్షల మంది రైతులకు పెట్టుబడి సాయం చేసాం,రైతన్నలను అన్ని రకాలుగా ఆదుకున్నాం అరకోట్టి రైతన్నల ప్రేమ ఏమైందో అర్ధం కావడం లేదన్నారు. డ్వాక్రా మహిళలు, ఆటో డ్రైవరర్లు,గీత కార్మికులు, మత్స్యకారులకు అండగా ఉన్నామ న్నారు. ఇన్ని కోట్లు మందికి ఎంతో మేలు చేసినా ఓడిపోయా మన్నారు. మ్యానిఫెస్టో హామీలను 99శాతం అమలు చేసామన్నారు.పేద పిల్లల చదువుల కోసం ఎంతో సాయం చేసామన్నారు. గ్రామాల్లో ఎన్నడు చూడని సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసా మన్నారు. అయినా ప్రజల తీర్పును తాము తీసుకుంటామన్నారు. మంచి చేయడానికి ఎప్పుడు ముందుంటామన్నారు. పేదవాడికి అండగా ఉంటూ గళం విప్పుతామ న్నారు. మంచిచేయడానికి ఎప్పుడు ముందుంటామ న్నారు. పేదవాడికి అండగా గళం విప్పుతామ న్నారు. కూటమిలోని భారతీయ జనతాపార్టీ, చంద్రబాబు, పవన్ కల్యాణ్‌కు అభినందనలు, ఎన్ని చేసినా మా ఓటుబ్యాంకుకు 40శాతానికి తగ్గించలేక పోయారన్నారు. ఎన్ని కష్టాలు వచ్చినా ఎదుర్కొని ముందుకు సాగడానికి సిద్దంగా ఉన్నామన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న పెత్తందారుల ఇక నన్ను ఇబ్బంది పెట్టవచ్చునన్నారు.

## మంత్రులు ఇంటిదారి

### అనుచిత వ్యాఖ్యలు చేసినవారందరికి మొండిచేయి చూపిన ఓటర్లు

**ఇంటర్నెట్‌డెస్క్:** ఎపి ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన విస్పష్ట తీర్పు వైకాంగ్రెస్ పార్టీకి తీవ్ర ఆశ్చర్యం కలిగించాయి.ఈ ఫలితాల్లో ఆ పార్టీ కనీస స్థాయిలో ప్రభావం చూపలేక సింగిల్ డిజిట్‌కే పరిమితమైంది. ఇంతటి ఘోర పరాభవానికి కారణాలు లెక్కలేనన్ని. అయితే వాటిలో ప్రధా నంగా చెప్పుకోవాల్సింది ఆపార్టీకి చెందిన మంత్రులు, ముఖ్యనేతలు వాడిన భాష. అది వైఎస్సార్సీ పట్ల ప్రజల్లో చులకన భావం కలిగేలా చేసింది. ఆ పార్టీ అధికారంలోకి వచ్చాక రాజకీ యాల్లో విపరీత పోకడలు మొదలయ్యాయి. రాజకీయ ప్రత్యర్థుల్ని ఆగర్భ శత్రువుల్లా వైఎ స్సార్సీ నాయకులు మంత్రులు. మాజీ మంత్రులు,ఎంఎల్ఏలు అనుచిత పదజాలంతో దూషించిన పరిస్థితి.అధికారంలో ఉన్న పార్టీపై ఎన్లో విమర్శలు, ఆరోపణలు రావడం అత్యంత సహజం. చేతనైతే వాటికి హుందాగా సమాధానం చెప్పగలగాలి. కానీ బాధ్యత గల పదవుల్లో ఉన్న మంత్రులు సైతం ఆ పని చేయలేదు. అంబటి రాంబాబు, సీదిరి అప్పలరాజు, జోగి రమేశ్, ఆర్కే రోజాతో పాటు తొలి రెండున్నరేళ్లు మంత్రులుగా పనిచేసిన కొడాలి నాని, పేర్ని నాని, అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యే వల్లభనేని వంశీ వాడిన భాష అత్యంత జుగుప్సాకరం. ప్రతిపక్ష నేతల విమర్శలకు హుందాగా సమాధానం చెప్పాల్సిన వాళ్లు. ప్రతిపక్ష నేతలపై ఇష్టారీతిన బూతు పురాణంతో విరుచుకుపడ్డారు. ప్రజలు వినలేని, రాయలేని పదాలతో తిట్టి పోశారు. అసభ్య పదజాలం వాడితేనే తమ అధిష్ఠానం వద్ద మార్కులు పడతాయని భావించారు. పార్టీ అధినేత మనసెరిగిన కొందరు మంత్రులు, అధికార పార్టీ ఎమ్మెల్యేలు వారి స్థాయిని, హోదాను మర్చిపో యారు. శాసనసభలో ఉన్నామా, బహిరంగ సభలో మాట్లాడుతున్నామా.. అన్నది కూడా చూసుకోకుండా ప్రతిపక్ష పార్టీల నాయకుల్ని దారుణమైన బూతులు తిట్టించడం పరిపాటిగా మరింది. టిడిపి అధినేత చంద్రబాబు, జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్, నారా లోకేష్ వ్యక్తిత్వాలను కించపరిచేలా వైఎస్సార్సీ >>2

## టిటిడి ఛైర్మన్ భూమన రాజీనామా

### వైఎస్సార్సీ ఓటమి ఎఫెక్ట్



**తిరుమల, జూన్ 4ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం పరిపాలన వ్యవహారాలు పర్య వేక్షించేందుకు రెండవసారి ఛైర్మన్‌గా కొనసాగుతున్న భూమన కరుణాకర్‌రెడ్డి తన పదవికి రాజీనామాచేశారు. ఈ మేరకు రాజీనామా లేఖను మంగళవారం సాయంత్రం టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డికి పంపారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల ఫలితాలు మంగళవారం వెలువ డటం... తిరుపతి అసెంబ్లీ స్థానంలో >>2

## నలుగురు తెలుగు విద్యార్థులకు నీట్ ఫస్ట్ ర్యాంక్

### 99.99 పర్సంటైల్ సాధించిన నలుగురు

### దేశంలో 23,33,297 మంది హాజరు.. 13,16,268 మంది అర్హత

### ఎపి నుంచి 64,931 మంది హాజరు.. 43,858 మంది అర్హత

### నీట్-2024 ఫలితాలు విడుదల చేసిన ఎన్‌టిఎ

**హైదరాబాద్, జూన్ 04, ప్రభాతవార్త:** వైద్య విద్యలో ప్రవేశాల కోసం జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రెన్స్ టెస్ట్(నీట్)-యూజీ-2024 ఫలితాలను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ) మంగళవారం ప్రకటించింది. ఆలిం డియా ఫస్ట్ ర్యాంక్‌ను 67 మంది సొంతం చేసుకు న్నారు. 67 మంది విద్యార్థిని, విద్యార్థులు 99. 997129 పర్సంటైల్‌తో ఆలిండియా ఫస్ట్ ర్యాంక్‌ను సొంతం చేసుకున్నారు. వారిలో నలుగురు ఆంధ్రప్రదేశ్‌కి చెందిన వారున్నారు. వారిలో కస్తూరి సందీప్ చౌదరి, గట్టు భానుతేజ సాయి, పోరెడ్డి పవన్‌కుమార్ రెడ్డి, వడ్ల పూడి ముకేష్ చౌదరి 99.997129 పర్సం టైల్‌తో ఆలిండియా ఫస్ట్ ర్యాంక్‌ను సొంతం >>2

వార్త

మితిమీరిన ఆశలకు పోయేవారే ఎక్కువగా మోసాలకు గురి అవుతూ ఉంటారు.

-అరిస్టాటిల్

# అనూహ్య విజయం

కాలం కలిసి వస్తే మట్టిపట్టుకున్నా బంగారం అవుతుందంటారు. తెలుగుదేశం పార్టీ కూటమికి ఆంధ్రప్రదేశ్‌లో అలాంటి దశ వచ్చింది. ఈ ఎన్నికల్లో ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఆంధ్రప్రదేశ్ లో తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి ఈసారి విజయ అవకాశాలున్నాయని మొదటి నుంచి అంచనాలు వెలువడుతున్నా ఇంత భారీ విజయం ఆంధ్రప్రదేశ్ ప్రజలు చేకూరుస్తారని తలలు పండిన రాజకీయ పరిశీలకులు కూడా ఊహించలేదు. అందరిని ఆశ్చర్యపరిచే ఫలితాలు వెలువడ్డాయి. 2019 ఎన్నికల్లో 151 సీట్లతో భారీ విజయం సాధించిన వైసిపి ఈసారి ఈ ఎన్నికల్లో ఇంతటి పరాజయం పాలుకావడం ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు జీర్ణించుకోలేకపోతున్నారు. పోలింగ్ ముగిసిన తర్వాత కౌంటింగ్‌కు కొన్ని గంటల ముందు కూడా గెలుపు తమదేననే దీమాలోనే ఉన్నారు. కొందరు నేతలు అయితే సంబరాలు జరుపుకునేందుకు సమాయత్తం కావల్సిందిగా పిలుపునిచ్చారు. వారి ఊహలు, అంచనాలు పటాపంచలు చేస్తూ వైసిపి అంతకు ముందు కూడా లేని అవమానకర పరాజయం ఆంధ్రప్రదేశ్ ప్రజలు చేకూర్చారు. ఇదే తెలుగుదేశం మీద అభిమానంతోనో లేక ప్రేమతోనో మరేమైనా కారణాలతో ఇలా ఓట్లు వేశారా? లేక ఇతర కారణాలు ఏమైనా ఉన్నాయా? ప్రతిపక్ష నాయకుడిగా చంద్రబాబు ప్రజలకు ఐదేళ్లలో పెద్దగా చేసింది ఏమీ లేదని చెప్పొచ్చు. దీనికి తోడు నవరత్నాల పేరుతో జగన్మోహన్ రెడ్డి లక్షలాది మంది బడుగు, బలహీనవర్గాల విద్యార్థులకు, మహిళలకు, రైతులకు ఒకరికి ఏమిటి అన్ని వర్గాలకు ఏదో పథకం రూపంలో ఆర్థికంగా చేయూతనిచ్చారు. నేరుగా వారి బ్యాంకు అకౌంట్లలో డబ్బులు వేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మధ్య దళారుల ప్రమేయం లేకుండా బటన్ నొక్కే కార్యక్రమం ప్రారంభించారు. సంక్షేమ కార్యక్రమాల్లో అగ్రస్థానంలో ఉన్నా నిర్మాణాత్మకమైన అభివృద్ధి విషయంలో పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. కనీసం ఆవైపు తొంగిచూడలేదనే చెప్పొచ్చు. ప్రాజెక్టుల గూర్చి పట్టించుకోలేదు. ఆంధ్రప్రదేశ్ ప్రజల కలల పంట పోలవరం ప్రాజెక్టు నిర్మాణం విషయంలో అశ్రద్ధ చేశారు. వీటితోపాటు కక్ష రాజకీయాలవైపు అడుగులు పడ్డాయి. వీటన్నింటిని మించి వాలంటరీ వ్యవస్థను ప్రవేశపెట్టడంతో సొంతపార్టీలోనే అసంతృప్తి ఏర్పడింది. ఇది ప్రచారానికి బాగానే కన్పించినా వాలంటీర్ల ద్వారా పథకాలను లబ్ధిదారులకు అందించే కార్యక్రమం చేసినా కిందిస్థాయిలో ఉన్న రాజకీయ నాయకులను నిర్వీర్యం చేశారు. ముఖ్యంగా స్థానిక సంస్థల ప్రతినిధులకు పని లేకుండా పోయింది. అన్ని పనులకు గ్రామ వాలంటీర్లే ముందు ఉండడం సర్పంచ్‌లు, మండల అధ్యక్షులు, ఎంపిటీసీలు, జెడ్పిటీసీలు తదితర స్థానిక ప్రతినిధులకు ప్రజల్లో ఆదరణ తగ్గిపోయింది. ఒక దశలో శాసన సభ్యులు కూడా పెదవి విరిచే పరిస్థితులు వచ్చాయి. నేరుగా వాలంటీర్ల ద్వారా ప్రజలతో సంబంధాలు నేరుగా తనకే ఏర్పాడతాయని భావించడంతో తమను పక్కన పెడుతున్నారనే అసంతృప్తి స్థానిక నేతల్లో పెరిగిపోయింది. ఈ ఎన్నికల్లో ఏదో బిల్లు బెల్లు అన్నట్లుగా పనిచేశారు తప్ప పార్టీ విజయం కోసం మనస్ఫూర్తిగా చేయలేదని చెప్పొచ్చు. ఇక సంక్షేమ కార్యక్రమాలతో జగన్మోహన్‌రెడ్డి పేద ప్రజల అభిమానాన్ని అంతోఇంతో చూరగొంటున్నా స్థానికంగా ఉన్న కొందరునేతల అరాచక చర్యల వల్ల పార్టీపై సామాన్య ప్రజల్లో సైతం విరక్తి కలిగింది. ఇలా కర్ణుడి పరాజయానికి ఎన్నో కారణాలు అన్నట్లు ఇలాంటి కారణాలతో ప్రజలు తెలుగుదేశం వైపు మొగ్గుచూపడంతో వైసిపి ఈ ఎన్నికల్లో అవమానకర ఓటమిని మూటకట్టుకున్నది. పోలింగ్ సమయంలో ఎంతో సూదూర ప్రాంతాల నుండి సొంత డబ్బులు ఖర్చుపెట్టుకొని వారి వారి స్వగ్రామాలకు వెళ్లి ఓట్లు వేశారు. హైదరాబాద్ నుండే లక్షలాది మంది తరలి వెళ్లారంటే అప్పుడే ప్రభుత్వ వ్యతిరేకత ఉందనేది అర్థమైంది. ప్రభుత్వ వైఫల్యాలతో ప్రజల్లో పెరిగిన అసంతృప్తిని తెలుగుదేశం కూటమి బాగా ఉపయోగించుకుందని చెప్పొచ్చు. చంద్రబాబుకి అపారమైన అనుభవం ఉంది. రాజనీతిజ్ఞత కీలేరుకు వాత పెట్టే నేర్పు, అవకాశం కోసం కాచుకొని ఉండే ఓర్పు, వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకునే నేర్పు, నైపుణ్యం అన్ని ఉన్నాయి.గత ఐదేళ్లపాటు ఎన్నో ఒత్తిడిలకు, ఆటుపోట్లను ఎదుర్కొంటూ ప్రతిపక్షంలో ఉన్నా పార్టీని సమైక్యంగా ఉంచడంలోనూ, నడిపించడంలోనూ సమర్థవంతంగా వ్యవహరించారు. అధికారంలో ఉన్నప్పుడు భయపడో,పదవులపై ఆశపడో బెల్లంచుట్టూ ఈగల్లాగా మూగుతారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పార్టీని నడిపించడం అంత సులభం కాదు. అందరివల్ల అయ్యే పనికాదు. ఇప్పుడు పార్టీ విజయానికి ఆయన వ్యూహాలు కూడా ఒక కారణమని చెప్పొచ్చు. బిజెపితో పొత్తు, పవన్ కల్యాణ్‌తో చేతులు కలపడం ఇవన్నీ వ్యూహాత్మక నిర్ణయాలే. ప్రస్తుతం రాష్ట్రం ఎదుర్కొంటున్న పరిస్థితుల్లో తెలుగుదేశం పార్టీ అయితేనేం రాష్ట్రాన్ని ఈ కష్టాల నుండి గట్టెక్కించి అభివృద్ధిపథంలో నడిపించగలుగుతుందనే నమ్మకంతోనే ప్రజలు తెలుగుదేశం పార్టీకి పగ్గాలు అప్పగించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి 'పిట్టను కొట్టా పొయ్యిలో పెట్టా' అన్నట్లుగా ఉంది. అప్పుల్లో అగ్రస్థానంలో ఉంది. ఎన్నికల్లో మరెన్నో వాగ్దానాలు చేశారు. అవన్నీ పూర్తి చేయాలంటే ఎన్ని లక్షల కోట్లు అవుతాయో. రాష్ట్రం అనేక సమస్యలతో అతలాకుతలం అవుతున్నది. అంతా అగమ్యగోచరంగా ఉంది. ఈ సమస్యల సుడిగుండం నుండి గట్టెక్కించేందుకు త్రికరణశుద్ధిగా కృషి చేయాలి. కేంద్రం సహకారం తీసుకోవాలి.

నిజాలను మనం నిర్లక్ష్యం చేస్తే అవి రెట్టింపు శక్తితో ప్రతీకారం తీర్చుకుంటాయి.



జ. ఇలియట్

మనం స్వీకరించే ఆనందం కన్నా మరొకరికి ఆనందం పంచడం వల్ల మనకు మరింత ఆనందం లభిస్తుంది.



షేక్స్పియర్

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

**ప్రతిఒక్కరు విధిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించేలా చూడాలి. ప్రభుత్వాలు సైతం అడవులవిస్తీర్ణం పెంచడానికి తగిన చర్యలు తీసుకోవాలి. పవన,సౌర విద్యుత్ ఉత్పత్తిని ఇతోధికంగా పెంచాలి. సాధ్యమైనంతవరకు పెట్రోల్, డీజిల్ వాడకాన్ని తగ్గించాలి. ముఖ్యంగా జలవనరులను సంరక్షించుకోవాలి. పర్యావరణాన్ని కాపాడుకోవడమనేది ప్రభుత్వ విధి మాత్రమే కాదు. ప్రజల బాధ్యత కూడా అని అందరం గుర్తించుకోవాలి. ప్రకృతిని ఎంతగా ప్రేమిస్తే ప్రకృతి అంతగా సంపదలను, ఆయురారోగ్యాలను ప్రసాదిస్తుంది. ప్రకృతి మన అవసరాలు మాత్రమే తీరుస్తుంది. మన అంతులేని కోరికలను కాదని మహాత్మాగాంధీజీ చెప్పిన మాటలను ప్రతి ఒక్కరు గుర్తెరిగి పర్యావరణ పరిరక్షణకు పాటు పడితేనే భవిష్యత్ తరాలకు మనం పచ్చని, పరిశుభ్రమైన, ఆరోగ్యవంతమైన ప్రపంచాన్ని అందించవచ్చు. పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత.**

పుల్లూరు వేణుగోపాల్

పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచుటకు, పర్యావరణ సమతుల్యత కాపాడుటకు ప్రతి సంవత్సరం జూన్ 5వ తేదీన 'ప్రపంచ పర్యావరణ దినోత్సవం' జరుపుకుంటాం. పర్యావరణ పరిరక్షణ వేడుకలు ఈ సంవత్సరం సౌదీ అరేబియాలో 'మన భూమి మన భవిష్యత్తు' (భూమి పునరుద్ధరణ, ఎడారీకరణ, కరవును తట్టుకోవడం) అనే థీమ్‌తో నిర్వహించబడుతున్నది. ఈ థీమ్ భూమి, పర్యావరణ వ్యవస్థలను పునరుద్ధరించడానికి, రక్షించుకోవడానికి తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి పేరిట జరుగుతున్న మానవ కార్యకలాపాలు పర్యావరణాన్ని అత్యంత దారుణంగా దెబ్బ తీస్తున్నవి. పర్యావరణంపై యధేచ్ఛగా విధ్వంసకర దుశ్చర్యలకు పాల్పడితే అనూహ్యస్థాయిలో విపత్కర పరిస్థితులను ఎదుర్కోవల్సి వస్తుంది. మానవుడు తన భౌతిక అవసరాల కొరకు తరతరాల ప్రకృతిని ధ్వంసం చేస్తున్నాడు.ఏ మనిషి ప్రకృతికి అతీతం కాదు. ఈ సృష్టి శాశ్వతం. ఈ సృష్టికి మనం అతిథులం మాత్రమే. ఉన్నన్ని రోజులు ప్రకృతిలోని అందాలను ఆస్వాదించి తర్వాతి తరానికి జాగ్రత్తగా అందించాలి. పర్యావరణాన్ని సంరక్షించుకోవడంలో ఏమాత్రం నిర్లక్ష్యం చూపినా అది జీవరాశి మనుగడకే పెనుముప్పుగా పరిణమించే ప్రమాదం కలదు. గాలి,నీరు, నేల, ఆకాశం, వృక్ష సంపదలతోపాటు సమస్త జీవరాశులను కాపాడుకోవాల్సిన అవసరం కలదు. ప్రకృతి కన్నెర్ర చేస్తే ఎలా ఉంటుందో కరోనా మనకు ప్రత్యక్షంగా చూపించింది. మానవుడు ప్రకృతిని జయించాలని చూస్తే ప్రకృతి తిరగబడి తన ఆధీనంలోకి తీసుకుంటుందనే సత్యం కరోనా విపత్తు మనకు ప్రత్యక్షంగా చూపించింది. అభివృద్ధి పేరిట మానవుడు విచక్షణారహితంగా అటవిసంపదను ధ్వంసం చేసి వర్షాభావ దుర్భర పరిస్థితులను సృష్టిస్తున్నాడు. మన శరీరంలో ఊపిరితిత్తులు చేసే పనిని పర్యావరణానికి అడవులు చేస్తాయి. అడవులు లేకపోతే మానవ మనుగడే లేదు.అడవులు మనిషి సృష్టించే వాయు కాలుష్యాన్ని నియంత్రిస్తాయి. స్వచ్ఛమైన గాలిని అందిస్తాయి. నీటి చక్రాన్ని నడిపిస్తాయి. వరదల్ని అడ్డుకొని నేల కోతకు గురికాకుండా చూస్తాయి. వేడిని గ్రహించి వాతావరణాన్ని చల్లబరుస్తాయి. అడవుల్లో విభిన్నమైన చెట్ల జాతులు సమన్వయంతో పెరుగుతాయి. పలు రకాల జంతువులు, పక్షులు, క్రిమికీటకాలు అడవిలో నివాసం ఉండడం వలన ఆహారపు గొలుసు నిరాటంకంగా కొనసాగుతుంది. అడవులు ఎంత ఎక్కువగా ఉంటే మనిషి ఆరోగ్యం అంతా చక్కగా ఉంటుందని చెప్పవచ్చు. భూతాపం నుంచి రక్షించే ఏకైక వనరు అడవి మాత్రమే. జీవవైవిధ్యాన్ని,పర్యావరణ సమతుల్యాన్ని కాపాడడంలో అడవులు కీలకపాత్ర పోషిస్తున్నాయి. 'వృక్షో రక్షతి రక్షితః' అనే సూక్తి అటవీ సంరక్షణకు మార్గదర్శకం కావాలి. అడవుల శాతం తగ్గిపోయి పట్టణీకరణ, నాగరీకరణలు పెరుగుతుండడం వలన వాతావరణంలో విపరీతమైన మార్పులు వస్తున్నవి. 60 శాతం వేడిమికి నగరీకరణ కారణమని చెప్పవచ్చు. జనాభా పెరుగుదలతోపాటు చెట్లు నరికివేయడం, పచ్చదనాన్ని పూర్తిగా ధ్వంసం చేయడం వలన భూతాపం విపరీతంగా పెరుగుతున్నది. భూతాపం పెరగడమనేది యావత్ ప్రపంచానికి అతిపెద్ద ప్రమాదకర హెచ్చరిక. వడదెబ్బకు ఒక్క గత మేనెలలోనే దేశవ్యాప్తంగా సుమారు 80 మందికి




పైగా మృతి చెందారు. ప్రపంచవ్యాప్తంగా వస్తున్న వాతావరణ మార్పులతో ఆర్థికవ్యవస్థపై తీవ్ర ప్రభావం పడుతున్నది. ప్రపంచవ్యాప్తంగా సగటు ఉష్ణోగ్రత ఒక డిగ్రీ పెరిగినా ప్రపంచ జిడిపి క్రమేపీ తగ్గుతుందని కొన్ని సందర్భాల్లో గరిష్టంగా12 శాతం వరకు నష్టం కలుగుతుందని నివేదికలు తెలుపుతున్నవి. అకాల వర్షాలు,వరదలు,వడగాల్పులు మొదలైన ప్రకృతి వైపరీత్యాలన్ని భూతాపం వల్లనే సంభవిస్తుంటాయి. 2030 నాటికి కర్బన ఉద్గారాలను 43 శాతం మేర తగ్గించకపోతే భూగోళం నిప్పుల కొలిమిలా మారుతుందని పర్యావరణ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పర్యావరణానికి అత్యంత హాని కలిగిస్తున్న మరొక అంశం నిత్యజీవితంలో విచ్చలవిడిగా ప్లాస్టిక్ వాడకం. మానవ జీవితం ప్లాస్టిక్‌తో మమేకమైపోయింది. తేలికపాటి చేతి సంచులు మొదలు భారీఉపకరణాల వరకు అన్నింటిలోనూ ప్లాస్టిక్ వినియోగం తప్పనిసరి అయింది. ఒక అంచనా ప్రకారం యేటా 40 కోట్ల టన్నుల ప్లాస్టిక్ ఉత్పత్తి అవుతున్నది. ఇందులో రీసైక్లింగ్ అవుతున్నది తొమ్మిది శాతం మాత్రమే. మిగిలిన 91 శాతం డంపింగ్ యార్డులకు తరలించడం, దహనం చేయడం జరుగుతున్నది. ఈ వ్యర్థాలు నేలను, గాలిని, నీటిని కలుషితం చేస్తున్నవి. పర్యావరణానికి తీవ్ర హాని కలిగిస్తున్న ప్లాస్టిక్‌కాలుష్యాన్ని కట్టడిచేసేందుకు ఐరాస 2022 మార్చిలో నైరోబిలో పర్యావరణ సదస్సు నిర్వహించింది. ఈ సదస్సులో ప్రపంచవ్యాప్తంగా ప్లాస్టిక్ కట్టడికి 'రెడ్యూస్, రీసైక్లింగ్, రియూజ్' నినాదంతో ప్లాస్టిక్ వ్యర్థాలు నిర్వహణకు చర్యలు చేపట్టాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. భూమండలంపై 99 శాతం ప్రజలు కలుషిత గాలిని పీలుస్తున్నారని వాయుకాలుష్యం వలన యేటాలక్షలాది ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయని డబ్ల్యుహెచ్ఓ నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. రసాయన ఎరువుల వినియోగంతో నేలలు సహజత్వం కోల్పోయి నిస్సారమైపోతున్నవి. పారిశ్రామిక, పట్టణ వ్యర్థాలతో భూగర్భ, ఉపరితల జలాలు కాలుష్యం బారిన పడుతున్నవి. గాలిసైతం శుద్ధి చేయలేనంతగా కాలుష్యం అయిపోయింది.అధిక కాలుష్యంతో నిండిన గాలిని పీల్చిన మానవుని జీవితకాలం సగటున 3.2 యేళ్లు తగ్గుతున్నది. ప్రపంచంలోని కాలుష్యదేశాల్లో భారత్ రెండవదని చికాగో వర్సిటీ అధ్యయనాల్లో తేలింది. ప్రపంచంలోనే అత్యధిక కాలుష్యనగరంగా ఢిల్లీ అని అక్కడ నివసిస్తున్న వారి సగటు ఆయుష్షు 11.9సంవత్సరాలు తగ్గిపోతున్నదని నివేదికలు స్పష్టంచేస్తున్నాయి. పర్యావరణ పరిరక్షణ అంశాన్ని ప్రభుత్వాలు అత్యంత ప్రాధాన్యత అంశంగా తీసుకొని ప్రజలకు అవగాహన కల్పిస్తూ వారిలో సామాజిక చైతన్యం తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలి.పర్యావరణ పరిరక్షణలో భాగంగా పొగ విడుదల చేయని వాహనాలను వాడేలా విస్తృత ప్రచారం చేయాలి. నగరాల్లో వీలైనంత ఎక్కువగా ప్రజారవాణా వ్యవస్థను ఉపయోగించుకునేలా పౌరులను ప్రోత్సహించాలి.ప్రతిఒక్కరు విధిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించేలా చూడాలి. ప్రభుత్వాలు సైతం అడవులవిస్తీర్ణం పెంచడానికి తగిన చర్యలు తీసుకోవాలి.పవన,సౌర విద్యుత్ ఉత్పత్తిని ఇతోధికంగా పెంచాలి. సాధ్యమైనంతవరకు పెట్రోల్, డీజిల్ వాడకాన్ని తగ్గించాలి. ముఖ్యంగా జలవనరులను సంరక్షించుకోవాలి. పర్యావరణాన్ని కాపాడుకోవడమనేది ప్రభుత్వ విధి మాత్రమే కాదు. ప్రజల బాధ్యత కూడా అని అందరం గుర్తించుకోవాలి. ప్రకృతిని ఎంతగా ప్రేమిస్తే ప్రకృతి అంతగా సంపదలను, ఆయురారోగ్యాలనుప్రసాదిస్తుంది. ప్రకృతి మన అవసరాలు మాత్రమే తీరుస్తుంది. మన అంతులేని కోరికలను కాదని మహాత్మాగాంధీజీ చెప్పిన మాటలను ప్రతి ఒక్కరు గుర్తెరిగి పర్యావరణ పరిరక్షణకు పాటు పడితేనే భవిష్యత్ తరాలకు మనం పచ్చని, పరిశుభ్రమైన, ఆరోగ్యవంతమైన ప్రపంచాన్ని అందించవచ్చు. పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత. ●

# విధ్వంసం నుంచి విముక్తి వైపు..

తిప్పినేని రామదాసప్పనాయుడు

ఆంధ్రప్రదేశ్‌లో ఐదేళ్ల అరాచక పాలనకు ప్రజలు చరమగీతం పాడారు. సరిగ్గా అయిదేళ్ల కిందట ఆంధ్రప్రదేశ్ సి.యం.గా బాధ్యతలు చేపట్టిన వై.యస్. జగన్మోహన్ రెడ్డి మొట్టమొదట చేసిన ఘనకార్యం. ప్రజాభవన్ కూల్చివేత. ప్రజల సొమ్ముతో ప్రజల కోసం నాటి సి.యం. చంద్రబాబు ప్రభుత్వం పాలనా వ్యవహారాల కోసం నిర్మించిన 'ప్రజావేదిక'ను కూల్చివేసి కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని మట్టిపాలు చేశారు. సాక్ష్యాత్ ప్రధాన మంత్రి నరేంద్రమోడీ సమక్షంలో రాజధాని 'అమరావతి' నిర్మాణానికి శంకుస్థాపన చేసి ఆ అయిదేళ్ల కాలంలో సగానికిపైగా అనేక రకాల భవనాలను పూర్తి చేశారు. యుద్ధ ప్రాతిపదికన యేడాది కాలంలోనే అసెంబ్లీ, సెక్రటేరియట్ భవనాలను అన్ని హంగులతో పూర్తి చేశారు. ఆ భవనాలలో అసెంబ్లీ సమావేశాల నిర్వహణ, పరిపాలన కార్యక్రమాలు సజావుగా నాలుగేళ్ల సాగాయి. ఇప్పుడు కూడా కార్యకలాపాలు యధాతథంగా సాగుతున్నాయి. జగన్ సి.యంగా వచ్చిన తరువాత మూడు రాజధానుల పేరిట 'అమరావతి'ని అటకెక్కించారు. భవిష్యత్ తరాల కోసం, మన ప్రాంతానికి ఓ చరిత్ర ఉండాలని రాజధాని కోసం భూములు ఇచ్చిన రైతులు వేలాది మంది రోడ్డుమీదకు వచ్చి లబోదిబోమని రోధించారు. డెబ్బైశాతం పూర్తయిన 'పోలవరం' ప్రాజెక్టు రివర్స్ టెండరింగ్ పేరుతో ముందుకు సాగకుండా పడకేసిన విధంగా వ్యవహరించారు. ఇసుక, మట్టి, మైనింగ్‌లలో భూకబ్జాలలో జగన్ మాఫియా ఈ అయిదేళ్ల యధేచ్ఛగా చెలరేగిపోయింది. ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వారి మీద, ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటాలు చేసిన టిడిపి కార్యకర్తల మీద, నాయకుల మీద, సిపిఐ, సిపిఎం ఇతర ప్రతిపక్ష పార్టీల నాయకుల మీద, ప్రజాసంఘాల మీద రకరకాల తప్పుడు కేసులు పెట్టారు. స్థానిక సంస్థల ఎన్నికలలో 'నామినేషన్లు' వేయకుండా అడ్డుకొని 99శాతం వై.యస్.ఆర్.సి.పి వారే ఎన్నికయ్యే విధంగా వ్యవహరించారు. రాష్ట్రానికి కొత్త పరిశ్రమలు రావడం ఎలా ఉన్నా ఉన్నవి ఎన్నో పక్క రాష్ట్రాలకు వెళ్లిపోయాయి. ఎ.పి.ఐ.ఐ.సి ( ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్) అనేది ఒక రియల్ ఎస్టేట్ సంస్థలాగా కొనసాగింది. బిసిలకు, ఎస్సీలకు, ఎస్టీలకు పప్పు బెల్లాల వంటి పదవులు ఇచ్చి అసలు, సిసలైన పదవులు, బలమైన ఆర్థిక వనరులు తన వర్గం గుప్పెట్లో పెట్టుకున్నారు. కొత్త ఉద్యోగాల కల్పన, సంపద సృష్టి లేక నిరుద్యోగులు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు వలస పక్షుల్లాగా ఎక్కడెక్కడికో వెళ్లిపోయారు.ఇటువంటి అనేక వర్గాల బాధితులు, నిర్బంధాలను, కస్టడీలను, రిమాండ్‌లను ఎదుర్కొన్న పోరాట యోధులు మొత్తం ప్రజలను జాగృతం చేయడంతో పాటు 'మోడీ,బాబు, పవన్‌ల కలయిక కలిసొచ్చి నిన్నటి ఎన్నికల తీర్పుద్వారా 'విధ్వంసం నుంచివిముక్తి వైపు' అంటూ సరికొత్త చరిత్ర సృష్టించినందుకు సర్వత్రాహర్షం వ్యక్తమవుతున్నది. తీర్పు ఇలా ఉండబోతుందని నేను 'ముగ్గురు యోధుల ప్రదేశ్' అనే పుస్తకం ద్వారా ముందే చెప్పాను. ఈ పుస్తకాన్ని మాజీ హోంశాఖమంత్రి వసంత నాగేశ్వరరావు, 'నందిగామ'లో మొదట విడుదల చేశారు. తర్వాత పుట్టపర్తి, కదిరి,మదనపల్లె నియోజకవర్గాలలో కందికుంటవెంకటప్రసాద్, పల్లె రఘునాథరెడ్డి, షాజహాన్ బాష ప్రత్యేకంగా విడుదల చేశారు. కాలవ శ్రీనివాసులు, బి.కె.పార్థసారథిలు రాయదుర్గం, పెనుకొండ ప్రాంతాలలో విరివిగా సరఫరా చేశారు. మంగళగిరిలో టి.డి.పి ప్రధాన కార్యాలయంలో జనసేన పార్టీ కార్యాలయంలో,విజయవాడ బిజెపి స్టేట్ఆఫీస్‌లో ప్రముఖులకు కూడా ఆ పుస్తకాలను అందచేయడమైనది. మొత్తం మీద ఆంధ్రప్రదేశ్‌లో ప్రజాపాలన వచ్చినందుకు చాలా సంతోషంగా ఉంది. ●

# జపాన్ చూపు 'యువ' భారత్ పైనే!

డా.బుర్ర మధుసూదన్‌రెడ్డి

మనదేశ జనాభా 143 కోట్లుగా నమోదు అయింది. 'యువ' భారతంలో 66 శాతం (అనగా 80.8 కోట్లు) జనాభా 35 యేళ్లలోపు ఉన్నారని, 18-35 మధ్య వయస్సు ఉన్న యువత 60కోట్లు, 25 ఏళ్లలోపు యువత 50 శాతానికి పైగా ఉన్నారని తెలుస్తున్నది. 15-29 వయస్సు కలిగిన జనాభాను యువత అని పిలవడం ఆనవాయితీగా వస్తున్నది.ప్రపంచ మానవాళి సగటు వయస్సు 31 యేళ్లు ఉండగా, భారత జనాభా సగటు వయస్సు 29.5 యేళ్లు ఉండడంతో మన దేశాన్ని 'యువ భారతం' అని పిలుస్తున్నది ప్రపంచ మానవాళి. ప్రపంచ దేశాల్లో అత్యధిక యువ జనాభా కలిగిన దేశంగా భారత్ నిలుస్తున్న విషయం మనకు ప్రధాన బలం కావాలి. 2024 అంచనాల ప్రకారం మొనాకో దేశ జనాభా సగటు వయస్సు 56.2 యేళ్లు, జపాన్ 49.5, ఇటలీ 48.1, జర్మనీ 46.7, ఫ్రాన్స్ 42.4, యూకెఓ 40.6, అమెరికా 38.8 నమోదు కాగా అతి తక్కువ సగటు వయస్సు ఉన్న దేశాలుగా 15.1తో నైగర్, 15.5తో ఉగాండా ఉన్నాయి. యువత అధికంగా ఉన్న యువ భారతాన్ని ఉద్యోగ ఉపాధుల సమస్య వెంటాడుతున్నది. ఇటీవల విడుదలైన భారత ఉద్యోగ, ఉపాధి నివేదిక 2024(ఇండియా ఎంప్లాయిమెంట్ రిపోర్టు 2024) పలు నిరుద్యోగ అంశాలను బహిర్గతం చేసింది. అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్ఓ) మానవ అభివృద్ధి విభాగం (ఐహెచ్‌డి) సంయుక్తంగా విడుదల చేసిన ఈ నివేదిక ప్రకారం యువ జనాభా అత్యధికంగా ఉన్నప్పటికీ విద్యార్హతలకు తగిన అత్యాధునిక నైపుణ్యాలు కొరవడడంతో ఉద్యోగ ఉపాధులకు దూరం అవుతున్నట్లు తెలిపింది. సెకండరీ, ఉన్నత విద్యార్హతల నిరుద్యోగ యువత 2000లో 35.2 శాతం ఉండగా 2022లో 65.7 శాతం వరకు పెరిగింది. గత రెండు దశాబ్దాల్లో సెకండరీ, ఉన్నత విద్యార్హతలు కలిగిన యువత నిరుద్యోగ రేటు ఆరు రెట్లు, డిగ్రీ ఆపైన విద్యార్హతలు కలిగిన యువత నిరుద్యోగ రేటు 9 రెట్లు పెరగడం గమనించారు. అభివృద్ధి చెందిన జపాన్ ప్రస్తుత జనాభా 12.3 కోట్లు ఉన్నది. జపాన్ ప్రజల సగటు వయస్సు 46.7 యేళ్లుగా నమోదు కావడంతో అక్కడ యువత జనాభా చాలా తక్కువగా ఉన్నట్టు అర్థం అవుతుంది. ప్రతి పది జపనీయుల్లో ఒకరు 80 ఏళ్లు దాటిన వారే ఉన్నారు. జపాన్‌లో 15 యేళ్లలోను వారు 11.98 శాతం, 15-64 ఏళ్ల జనాభా 59.32 శాతం ఉన్నారు. జపాన్ జనాభాలో 65 యేళ్లు దాటిన వృద్ధుల జనాభా దాదాపు మూడవ వంతు 3.6 కోట్లు (28.70 శాతం) ఉన్నది. జపాన్‌లో వృద్ధుల జనాభా పెరగడంతోపాటు ఆ దేశపు జనాభా వేగంగా తగ్గడం ప్రమాద హెచ్చరికగా పేర్కొంటున్నారు. జపాన్ జననాల రేటు తీవ్రంగా తగ్గడం, మరణాల రేటు రెట్టింపు కావడంతో జపాన్ అదృశ్యం అయ్యే ప్రమాదం కూడా లేకపోలేదని ఆ దేశ ప్రధాని సైతం పేర్కొనడం పరిస్థితి గంభీరతను వెల్లడిస్తున్నది. 2022లో జపాన్‌లో జననాలు 8 లక్షలు ఉండగా మరణాలు 15.8 లక్షలు నమోదు కావడం గమనించారు.జపాన్‌లో యువ జనాభా



తగ్గడం, వృద్ధుల జనాభా పెరగడంతో వివిధ ఉద్యోగ ఉపాధుల నిమిత్తం అవసరమయ్యే నైపుణ్య యువత కోసం భారత్ వైపు చూడడం క్రమంగా పెరుగుతోంది. యువ జనాభా అధికంగా ఉన్న భారత్‌కు చెందిన నైపుణ్య యువతకు జపాన్, యూఎస్ లాంటి పాశ్చాత్య దేశాల్లో గిరాకీ పెరుగుతున్నది. గత మూడు దశాబ్దాల్లో జపాన్ ఉద్యోగ శ్రామిక వర్గ జనాభా 15 శాతం కుంచించుకుపోవడంతో నేడు భారత్‌కు చెందిన ఇంజినీర్లు, డాక్టర్లు, టెక్నోక్రాట్లకు గిరాకీ పెరుగుతున్నది. జపాన్ సుజీకీ ఫ్యాక్టరీలో మాత్రమే 400లకుపైగా భారత ఇంజినీర్లు పనిచేస్తున్నారు. వీరితోపాటు జపాన్‌లో వైద్యులు, డ్రైవర్స్, గృహ నిర్మాణ వర్కర్స్ కొరత తీవ్రంగా ఉన్నది. జపాన్‌లో పనిచేసే వయస్సు కలిగిన జనాభా తగ్గడంతో రిటైర్మెంట్ వయస్సుతోపాటు ఓవర్ టైమ్ సౌకర్యం కూడా పెంచడం జరుగుతున్నది. జపాన్‌లో డ్రైవర్ల సగటు వయస్సు 59 ఏళ్లు, నిర్మాణ రంగంలో 25శాతం జపనీయుల వయస్సు 60 దాటడం, వ్యాపార వర్గాలు 70 యేళ్లు దాటిన వృద్ధులు కూడా పనిచేయడం గమనిస్తున్నాం. కొన్ని నిర్ధారిత నైపుణ్యాలు కలిగిన ఇతర దేశాలకు చెందిన వ్యక్తులకు ఐదుయేళ్ల పాటు జపాన్‌లో పనిచేయడానికి అవకాశం కలిపించారు. ఉన్నత విద్య, అత్యున్నత నైపుణ్యాలు కలిగిన విదేశీ యువతకు శాశ్వత నివాసంకూడా కల్పిస్తున్నారు.పర్యాటక,ఉపాధ్యాయ, అధ్యాపక రంగాల్లో కూడా భారతీయులకు జపాన్‌లో ఉద్యోగాలు కల్పిస్తున్నాయి. జపాన్,యూఎస్ ఆస్ట్రేలియా లాంటి పలు దేశాల్లో ఉద్యోగ, ఉపాధులు పొందడానికి భారత్‌కు చెందిన యువత సరైన విద్యార్హతలు,సాంకేతిక నైపుణ్యాలు, వ్యక్తిగత నైపుణ్యాలను పెంపొందించుకోవాలి. విద్యకు సరైన నైపుణ్యం తోడైతేనే యువభారతం సమగ్రాభివృద్ధికి బాటలు పడతాయని గమనించాలి. ప్రస్తుతం అత్యధికంగా వ్యవసాయరంగంలో శ్రమిస్తున్న యువత ఆధునిక మార్పులకు అనుగుణంగా పట్టణ నిర్మాణ, సేవారంగాలవైపు చూస్తూ ఉపాధికి తగిన నైపుణ్యాలు కొరవడి సతమతం అవుతున్నారని తేలింది. జాతీయ, రాష్ట్ర జిల్లాస్థాయిలో స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్స్‌ను సత్వరమే ఏర్పాటు చేసి ప్రణాళికల ప్రకారం డిమాండ్ ఉన్న ఆధునిక కోర్సుల్లో నైపుణ్య శిక్షణలను అందించాలి. పరిశ్రమల అవసరానికి తగినట్టుగా మార్చడం, అప్రెంటిషిప్, మెంటరింగ్, వృత్తి విద్య కేంద్రాలను పరిశ్రమలతో అనుసంధానం చేయడం, నైపుణ్య నిపుణుల అనుభవాలను నైపుణ్యాలను యువతకు అందించడం, ప్రైవేట్ నైపుణ్య కేంద్రాలకు రాయితీలు ఇవ్వడం, పన్నులు తగ్గించడం లాంటి చర్యల ద్వారా నిరుద్యోగ సమస్య కొంత వరకు తగ్గుతుంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆన్-ది-జాబ్ ట్రేయినింగ్‌లు, పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ విభాగాలు ఏర్పాటు చేయడం, యాజమాన్యం తమ ఉద్యోగులకు నిరంతరం స్కిలింగ్ అప్‌స్కిల్లింగ్ శిక్షణలు ఇవ్వడం సముచితంగా ఉంటుందని గమనించాలి. అధికారిక వృత్తి విద్య, నైపుణ్య శిక్షణ పొందిన భారత యువతను కనీసం 15శాతం వరకు పెంచాల్సిన ఆగత్యం ఏర్పడిందని నివేదిక తెలిపింది. ప్రభుత్వాలు వృత్తిశిక్షణ కేంద్రాలు, యూనివర్సిటీలు, పరిశ్రమలు, సేవారంగాలు పూనుకొని అవసర ఆధునిక నైపుణ్యాలను అందిస్తూ, యువతను అప్‌డేట్ చేస్తూ విదేశాల్లోకి అవకాశాలను చేజిక్కించుకుంటూ నిరుద్యోగ సంక్షోభాన్ని సమర్థవంతంగా ఎదుర్కొంటూ దేశ సుస్థిరాభివృద్ధికి పటిష్ట పునాదులు వేయాలని సూచనలు చేయడం సముచితంగా ఉన్నది. భారత యువతను నైపుణ్య నిధిగా మార్చడమే మన ముందున్న తక్షణ కర్తవ్యం. యువభారతం భవ్యదివ్య కేంద్రంగా మారాలని, రానున్న శతాబ్దం భారతానిదే అని ప్రపంచ దేశాలకు నైపుణ్య యువశక్తిని అందించే కేంద్రంగా భారతం మారాలని కోరుకుందాం. ●

# ప్రజావాక్కు



## పార్టీ ఫిరాయింపులను నిషేధించాలి

ఒక పార్టీ గుర్తు, మేనిఫెస్టో ఆధారంగా ఎన్నికల్లో గెలిచిన ప్రజాప్రతినిధులు మరోపార్టీకి మారడం అనైతికం. పార్టీ మారే నేతలపై పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం ప్రకారం అనర్హత వేటు పడాలి. కానీ దశాబ్దాలుగా దేశంలో పార్టీలు మారుతున్న ప్రజాప్రతినిధులపై నమోదవుతున్న కేసులువీగిపోతూనే ఉన్నాయి. చట్టంలో లోపాలను అడ్డు పెట్టుకుని అడ్డదారుల్లో అధికారంలోకి వచ్చేందుకు నేతలు ఫిరాయింపులకు పాల్పడుతున్నారు. మనదేశంలో చాలా రాష్ట్రాల్లో నాయకులను ప్రలోభాలకు గురిచేసి పార్టీ ఫిరాయింపుల ద్వారా అర్థాంతరంగా ప్రభుత్వాలను కూల్చేసే సంఘటనలను చూస్తున్నాం. స్వార్థ ప్రయోజనాల కోసం చేసే అవకాశవాద రాజకీయాలకు ముగింపు పలికేందుకు పార్టీ ఫిరాయింపులకు వీల్లేకుండా రాజ్యాంగంలోని పదో షెడ్యూల్‌ని తక్షణం సవరించాలి. పార్టీ ఫిరాయింపులకు పాల్పడే ఎమ్మెల్యే, ఎంపిలపై అనర్హతవేటు వేసే అధికారాన్ని గవర్నర్లు, రాష్ట్రపతులకు కేటాయించాలి.

-అప్పన్న గొనప, విశాఖపట్నం

## శిలాజ ఇంధనాల వాడకం తగ్గించాలి

ప్రపంచమే సుస్థిర వాతావరణం దిశగా ప్రయాణం చేస్తున్న ఈ దిశలో వాతావరణ అసమతుల్య పరిస్థితులను అడ్డుకునేందుకు భారత్ ప్రతిపాదిస్తున్న ప్రతిజ్ఞ లైఫ్ దీనివల్ల 23 శాతం కుచించుకుపోతున్న వ్యవసాయ ఉత్పత్తులను మళ్లీ సాధారణ స్థితికి తీసుకురావాలని 43 శాతం రెన్యూవబుల్ ఎనర్జీని మళ్లీ ఉత్పత్తి చేయడానికి శిలాజ ఇంధన వాడకం తగ్గించుకోవడానికి ఇంటినుండి ప్రత్యామ్నాయ సంప్రదాయ పద్ధతులను ఉపయోగించుకోవడం ద్వారా శిలాజ ఇంధనాలు వాడకం తగ్గించుకోవడానికి ప్రయత్నం చేయాలి.

-భారత అవినాష్, జనగామ

## రోడ్డు ప్రమాదాల నియంత్రణ సాధ్యమా?

వాహనాలు నడిపించేటప్పుడు ఒకక్షణం అజాగ్రత్త వహించినా ప్రాణాలు గాలిలో కలిసిపోతాయి. ఔటర్ రింగ్‌రోడ్ మీద జరిగే ప్రమాదాలు మరి దారుణంగా ఉంటున్నాయి. అనాలోచితమైనఆలోచనలతో యువతవిన్యాసాలు చేస్తూ వాహనాలను నడిపిస్తూ, ప్రమాదాలలో విలువైన జీవితాలను కోల్పోతున్నారు.మద్యం సేవించి వాహనాలు నడిపే వాళ్లను కట్టుదిట్టం చేయాలి .

-వై.సంజీవ కుమార్, హైదరాబాద్

## రక్తదానంపై అవగాహన అవసరం

సకాలంలో రక్తం అందక చనిపోతున్నవారు ఎందరో ఉన్నారు. అత్యవసర చికిత్సలు, క్లిష్టమైన ప్రసవాల సమయంలో రక్తం ఎంతో అవసరమవుతుంది. దేశంలో ప్రతి రెండు సెకండ్లకు ఒకరికి రక్తం అవసరమవుతుంది. రోడ్డు ప్రమాద బాధితులు, కాలిన గాయాలు,రక్తహీనత, తలసేమియా, సికిల్ సెల్ వ్యాధి, రక్త కేన్సర్లు, వివిధరకాల శస్త్రచికిత్స,వైద్య, ప్రసూతి అత్యవసర పరిస్థితులకు చికిత్స చేయడానికి రక్తం అవసరం. అయినప్పటికీ రక్తం అందుబాటులో లేకపోవడం వల్ల లక్షలాది మంది ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు నేడు దేశంలో నెలకొన్నాయి. సరైన అవగాహన లేనందున రక్తదానం చేసేవారి సంఖ్య పూర్తిగా తగ్గిపోయింది. రక్తదాతలు ముందుకొస్తే ఎన్నో ప్రాణాలను కాపాడవచ్చు. మూడు నెలలకొకసారి రక్తదానం చేయడం వల్ల సదరు వ్యక్తి ఆరోగ్యంగా ఉండడంతోపాటు ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్న మరొకరికి ప్రాణదానం చేసినవారవుతారు.

-సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

## చట్టాలు మారాలి

న్యాయం అడుగువేసేలోపు అన్యాయం ఊరుచుట్టి వస్తుందనేది నానుడి. రాజకీయవేత్తలు జెయిలు నుంచి బెయిలుపై బయటికి వచ్చి ప్రజాపాలన చేస్తారు. తుది తీర్పు ఎప్పుడో ఎవరికీ తెలియదు. ఇంకో ముఖ్యమైన మంత్రిపై తప్పుడు అఫిడవిట్ దాఖలు చేశారని కేసు పెడితే మళ్లీ ఎన్నికలొచ్చాయి అంటూ కేసు షెడ్‌లోకి పోతుంది. ఇంకొకాయనకు బెయిల్ ఇస్తూ ఎన్నికల ప్రచారం చేసుకోగాని ప్రజాపాలనా బాధ్యతలకు దూరంగా ఉండమం టుంది ఇంకో పెద్ద కోర్టు. ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (పిఐబి)లో జరిగిన సమావేశంలో బ్రిటిష్ కాలం నాటి చట్టాలు మార నున్నాయన్న వార్త ఆశలు కలిగిస్తోంది.

-వి.ఆర్.ఆర్.ఎ.రాజు, హైదరాబాద్

## ధూమపానాన్ని నిషేధించాలి

ఈ మధ్యకాలంలో ధూమపానం,మద్యం,గుట్కా,గంజాయి దురలవాట్లకు లోనైన వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. ముఖ్యంగా యువత ఈ దురలవాట్లకు బలై తమ ఆరోగ్యాలను, జీవితాలను పాడుచేసుకుంటున్నారు.యువత ఒకరిని చూసి మరొకరు ఈ అలవాట్లను నేర్చుకుంటున్నారు. ఇదో ఫ్యాషన్‌గా తయారైంది. ఈ దురలవాట్లను తగ్గించేందుకు మార్కెట్‌లోకి గుట్కా, గంజాయి ఇతర మత్తు పదార్థాలను నిషేధించాలి.వీటిని అరికడితే తప్ప ఈ మత్తు పదార్థాల నుండి యువతను దూరం చేయలేం.

-టి. రమణారావు, అక్కరాపల్లి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

## 'ఇండియా' కూటమి ఆధిక్యతలో

# రాహుల్, ప్రియాంక కీలకం



న్యూఢిల్లీ, జూన్ 4: ఎగ్జిట్‌పోల్స్ అంచనాలను తల్లకిందులుచేస్తూ ఇండియా కూటమి స్థానాలు ఎన్డీయేకు ధీటుగా పోటీగా వస్తుండటం వెనుక కృషి అంతా రాహుల్, ప్రియాంకలదే ఎక్కువ అని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. దశాబ్ద కాలంలో రాహుల్‌ను పప్పుఅని, షెహజాదే అని పిలుస్తూ ప్రతిచోటా కూడా రాహుల్‌ను కించపరిచేందుకే బిజెపి ప్రాధాన్యతనిచ్చింది. ఇపుడు ఎన్నికలపరంగాచూస్తుంటే కాంగ్రెస్ పార్టీ ఒక్కటే 100 సీట్లకుపైబడి గెలుస్తోందని తెలుస్తోంది. ఇండియా కూటమిని పటిష్టమైన శక్తిగా నిలపడంలో కూడా వీరిద్దరి పాత్రకూడా ఎంతో ఉంది. యువనాయకత్వంకు తోడు యుపిలో అఖిలేష్ యాదవ్‌సైతంవీరికి కొండంత అండగా నిలవడంతో గాంధీ కోటను తిరిగి సులువుగా కైవసంచేసుకున్నారు. అమేథి, రాయ్

### కాంగ్రెస్ సీట్లు పెంచిన భారత్ జోడో యాత్ర

బరేలిల్లో రెండుచోట్లాకూడా కాంగ్రెస్ అభ్యర్థులే గెలిచారు. భారత్‌జోడో యాత్రతో చేసిన దేశవ్యాప్త పర్యటన రాహుల్‌ను దేశ ప్రజలకు చేరువచేసింది. ఈ యాత్ర ప్రభావం ఇపుడు ఎన్నికల్లో కనిపిస్తోందని కాంగ్రెస్ బేరీజువేస్తోంది. పర్యటించిన ప్రతిచోటా ప్రజలతో మమేకం కావడం, అందరినీ అలింగనం చేసుకుని పలకరింపులతో కొనసాగడం రాహుల్‌ను ప్రజలకు మరింత చేరువచేసింది.

ఇండియా బ్లాక్ తరపున దేశం మొత్తం పర్యటిస్తుంటే రాహుల్ పోటీచేస్తున్న నియోజకవర్గాలు, ఉత్తరాది రాష్ట్రాల్లో ప్రియాంక గాంధీ కూడా పార్టీ కేడర్‌లో మంచి జోష్ నింపారు. అమేథి రాయ్ బరేలిల్లో అంతా తానై పర్యటించి కాంగ్రెస్ కేడర్‌కు మరింత బలాన్నిచ్చారు. గాంధీ కుటుంబ విధేయుడు కిశోరిలాల్‌శర్మ గెలుపులో ప్రియాంక పాత్ర ఎంతోఉంది. కేంద్ర మంత్రి స్మృతి ఇరానిపై కిశోరిలాల్‌ను గెలిపించి తన ప్రతీకారం తీర్చుకున్నారనే చెప్పాలి. దీనికితోడు ప్రధానిమోడీ తరచూ కాంగ్రెస్‌పార్టీపైనా,కాంగ్రెస్ కుటుంబంపైనా చేస్తున్న విమర్శలకు కౌంటర్ ఇవ్వడంలో ప్రియాంక ఆరితేరారు. మహిళల మంగళసూత్రాలను దొంగిలించాలని చూస్తోందని చేసిన విమర్శలపై స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. స్వాతంత్రం వచ్చి 70 ఏళ్లు అయిందని, కాంగ్రెస్ 55 ఏళ్లుపాలించిందని, ఎప్పుడయినా మీ మంగళసూత్రాన్నిఈ పార్టీ తస్కరించిందా లేక బంగారం దోచుకుందాఅంటూ కౌంటర్ ఇచ్చారు. నా తల్లి తన మంగళసూత్రాన్ని ఈ దేశం కోసమే త్యాగంచేసిందని అన్నారు. ఓవైపు అధికార పార్టీ గాంధీ కుటుంబాన్ని రాయల్ ఫ్యామిలీ అని విమర్శలుచేస్తున్నా అందుకు ధీటుగా బదులిచ్చి ప్రియాంక వాళ్ల నోళ్లుమూయించారు. కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా 328 సీట్లలో మాత్రమే పోటీచేసింది. మిగిలిన 215స్థానాలను ఇండియా కూటమి మిత్రులకు వదిలేసింది. ఎన్నికలపరంగా చూస్తే ఇండియా కూటమి గెలుపులో రాహుల్, ప్రియాంకల పాత్రే ఎక్కువగా కనిపిస్తోంది. యూపిలాంటి రాష్ట్రంలో అఖిలేష్ యాదవ్‌కు ఈ జంట కూడా ఎంతో వెన్నుదన్నుగా నిలిచింది.



మంగళవారం ఉత్తరాఖండ్‌లో ఎన్నికల కౌంటింగ్ జరిగిన దృశ్యం

## ఇండోర్ లోక్‌సభ స్థానంలో

# రెండు సంచలనాలు

### అత్యధిక మెజారిటీ, నోటాకు రికార్డు ఓట్లు!




భోపాల్, జూన్ 4: ఈ సార్వత్రిక ఎన్నికల్లో మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ లోక్‌సభ స్థానం సంచనాలకు కేంద్ర బిందువుగా మారింది. కాంగ్రెస్ అభ్యర్థి చివరి నిమిషంలో వైదొలగడంతో అక్కడ రెండు సంచలన రికార్డులు నమోదయ్యాయి. ఆ స్థానం నుంచి పోటీ చేసిన బిజెపి అభ్యర్థి శంకర్ లల్వానీ 10 లక్షల ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. అదొక రికార్డు కాగా, నోటాకు అత్యధికంగా ఓట్లు వచ్చిన స్థానంగా కూడా ఇండోర్ నిలిచింది. నోటాకు రికార్డు స్థాయిలో 2 లక్షలకుపైగా ఓట్లు పోలయ్యాయి.

ఇండోర్ లోక్‌సభ స్థానానికి మే 13న ఎన్నికలు జరిగాయి. బిజెపి నుంచి సిట్టింగ్ ఎంపిగా శంకర్ లల్వానీ పోటీ చేయగా, కాంగ్రెస్ అభ్యర్థిగా అక్షయ్‌కాంతి బరిలో నిలిచారు. అయితే చివరి నిమిషంలో ఏప్రిల్ 29న అక్షయ్ పోటీ నుంచి వైదొలిగి బిజెపిలో చేరిపోయారు. దీంతో అక్కడ కాంగ్రెస్ పోటీలో లేకుండా పోయింది. అక్షయ్ కొట్టిన దెబ్బకు షాకైన కాంగ్రెస్.. నోటాకు ఓట్లేయమని ప్రచారం చేసింది. దీంతో కాంగ్రెస్ మద్దతుదారులు నోటాకు ఓట్లేశారు. ఫలితంగా శంకర్ లల్వానీకి 12 లక్షల ఓట్లు దక్కగా, నోటాకు 2.1 లక్షల ఓట్లు వచ్చాయి.

రెండో స్థానంలో బహుజన్ సమాజ్‌వాదీ పార్టీ నేత సంజయ్‌కు కేవలం 51 వేల ఓట్లు మాత్రమే వచ్చాయి. ఆయన కంటే నోటాకే 1.5 లక్షల ఓట్లు ఎక్కువగా వచ్చాయి. గతంలో బీహార్‌లోని గోపాల్‌గంజ్‌లో నోటాకు 51 వేల ఓట్లు వచ్చాయి. ఇప్పటివరకు అదే రికార్డు కాగా, తాజాగా ఇండోర్ ఫలితం ఆ రికార్డును అధిగమించింది.



## కేరళలో ఖాతా తెరిచిన బిజెపి

### సురేష్‌గోపి ఘనవిజయం

తిరువనంతపురం, జూన్ 4: కేరళలో బిజెపికి తొలిసారి ఒక లోక్‌సభ స్థానం దక్కింది.త్రిసూర్ లోక్‌సభ స్థానం నుంచి బిజెపి అభ్యర్థిగా బరిలో దిగిన మలయాళ నటుడు భారీ ఆధిక్యంతో గెలిచారు. సురేష్‌గోపి సంబరాల్లో మునిగి తేలారు. స్థానిక బిజెపి శ్రేణులు, అభిమానులతో కలిసి ఆయన సంబరాలు జరుపుకుంటున్నారు. డప్పుచప్పుళ్లకు అనుగుణంగా డాన్స్ చేస్తూ పార్టీ శ్రేణుల్లో జోష్ నింపారు.

# పవర్ ఉన్నా పట్టునిలుపుకోలేని కాంగ్రెస్!





బెంగళూరు, జూన్ 4: లోక్‌సభ ఎన్నికల్లో కాషాయ పార్టీ గత ఎన్నికల మేజిక్‌ను పునరావృతం చేస్తుందా లేక అసెంబ్లీ ఎన్నికల్లో అందలమెక్కిన కాంగ్రెస్ చాటుతుందా అనే ఆసక్తి నెలకొంది. ఎగ్జాట్ పోల్స్ అంచనాలు ఎగ్జాట్ పోల్స్ ప్రతిబింబిస్తాయా అనే అంశంపైనా రాజకీయ పరిశీలకు నుంచి ప్రజల వరకూ చర్చోపచర్చలు సాగాయి. ఇక ఎన్నికల ఫలితాలను చూస్తే కన్నడ నాట ఇరు జాతీయ పార్టీలూ సంతృప్తికరమైన ఫలితాలు సాధించలేదని చెప్పాయి. గత లోక్‌సభ ఎన్నికల్లో కర్ణాటలో 28 స్థానాలకు గాను బిజెపి 26 స్థానాల్లో విజయం సాధించింది. ఈ సారి అదే మేజిక్ రిపీట్ చేస్తామని కాషాయ పార్టీ బలంగా విశ్వసించింది. ప్రధానిమోడీ సహా బిజెపి అగ్రనేతల సుడిగాలి ప్రచారంతో హోరెత్తించారు. మరోవైపు అసెంబ్లీ ఎన్నికల్లో కాషాయ సర్కార్ కూలదోసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ లోక్‌సభ ఎన్నికల్లో సత్తాచాటాలని పావులు కదిపింది. కర్ణాటకలో బిజెపిని దీటుగా నిలువరించేందుకు ప్రణాళికలకు పదును పెట్టింది. కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే ఆ పార్టీ అగ్రనేతల ప్రచారంలోపాటు సిఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సిఎం డీకే శివకుమార్ ప్రత్యేక ఫోకస్‌తో ప్రచారం నుంచి అన్నీ ముందుండి నడిపించారు.

ఇంత చేసినా 9స్థానాలే దక్కించుకునే దిశగా కొనసాగుతుండగా గత లోక్‌సభ ఎన్నికల్లో ఏకంగా 26 స్థానాలు గెలుచుకున్న బిజెపి మిత్రపక్షం జెడిఎస్‌ఎస్‌తో కలసి 19 స్థానాలు తమ ఖాతాలో వేసుకోనున్నాయి. దక్షిణాదిలో ప్రధానంగా కర్ణాటకలో తన ప్రాభవాన్ని నిలుపుకోవాలని కాషాయ పార్టీ చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. మరోవైపు రాష్ట్రంలో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పాగా వేసిన కాంగ్రెస్ సైతం తన పట్టు నిలుపుకునేందుకు చెమటోడ్చినా రెండెంకెల సీట్లు కూడా దక్కలేదు. కర్ణాటకలో రెండు జాతీయ పార్టీలు తమ అంచనాలకు అనుగుణంగా సీట్లు సాధించలేక పోయాయి.

## స్మృతి ఇరానీపై గెలిచిన కిశోరీలాల్ శర్మకు ప్రియాంక కంగ్రాట్స్!

లక్నో, జూన్ 4: ఉత్తరప్రదేశ్‌లోని అమేథీ లోక్‌సభ స్థానంలో కేంద్ర మంత్రి స్మృతి ఇరానీపై గెలిచిన కాంగ్రెస్ అభ్యర్థి కిశోరిలాల్‌శర్మకు ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంకగాంధీ అభినందనలు తెలియజేశారు. అమేథీలో కిశోరీలాల్ గెలుపు కోసం ప్రియాంకగాంధీ విస్తృతంగా ప్రచారం చేశారు. కాంగ్రెస్‌కు కంచుకోట అయిన అమేథీలో 2019 లోక్‌సభ ఎన్నికల్లో రాహుల్‌గాంధీ ఓటమి పాలయ్యారు. కేంద్రమంత్రి స్మృతి ఇరానీ ఆయనపై పోటీచేసి భారీ మెజారిటీతో విజయం సాధించారు. అటు రాహుల్‌గాంధీ అమేథీలో ఓడినా కేరళలోని వాయనాడ్‌లో గెలిచారు. తమ కంచుకోట అయిన అమేథీని తిరిగి తమ ఖాతాలో వేసుకోవడం కోసం ప్రియాంక తీవ్రంగా శ్రమించారు. దాంతో ఆమెనే అమేథీ నుంచి పోటీ చేయాలని కాంగ్రెస్ అధిష్టానం కోరింది. కానీ అందుకు ఆమె నిరాకరించింది. పార్టీ హైకమాండ్ కిషోర్‌లాల్ శర్మను బరిలోకి దించడంతో ఆయన గెలుపు కోసం ప్రియాంక విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.

ఈరోజు ఫలితాల్లో ఆయన ఘన విజయం సాధించారు. ఈ నేపథ్యంలో ప్రియాంకగాంధీ కిషోర్‌లాల్ శర్మకు ఎక్స్‌వేదికగా అడ్వాన్స్ శుభాకాంక్షలు తెలిపారు. కిషోరిభాయ్, మొదటి నుంచి నాకు మీ గెలుపుపై ఎలాంటి అనుమానాలు లేవు. మీరు నెగ్గుతారని చెబుతూ వచ్చాను. మీకూ, అమేథీలోని నా సోదర సోదరీమణులకు అభినందనలు అని ప్రియాంక తన పోస్టులో పేర్కొన్నారు.

## ఒడిశాలో కమలం ప్రవేశం

### మూడొంతుల స్థానాల్లో బిజెపి జయకేతనం

భువనేశ్వర్, జూన్ 4: కళింగరాజ్యంలో తిరుగులేని నేతగా కొనసాగిన సీఎం నవీన్‌పట్నాయక్ ఈసారి తనప్రాభవాన్ని కోల్పోతున్నారు. బిజుజనతాదళ్ ఆధ్వర్యంలో మూడు పర్యాయాలు మెజార్టీ సీట్లు సాధించి ముఖ్యమంత్రిగా కొనసాగిన నవీన్ ఈసారి ఓటమి అంచుల్లోకి వెళ్లారు. ఒడిశాలో ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో మెజార్టీ స్థానాలను బిజెపి కైవసంచేసుకుంటున్నది. మొత్తం 147 స్థానాలున్న అసెంబ్లీలో భారతీయ జనతాపార్టీ 81 స్థానాల్లో గెలుస్తుండగా బిజుజనతాదళ్ కేవలం 49 స్థానాలకే పరిమితం అయింది. కాంగ్రెస్ పార్టీ 13 స్థానాల్లోను ఇతరులు నాలుగు స్థానాల్లోను గెలిచారు.

# ఎన్నికల చరిత్రలో భారీ మెజార్టీ



### ఇండోర్ బిజెపి అభ్యర్థికి పదిలక్షలు పైగా ఆధిక్యం

న్యూఢిల్లీ, జూన్ 4: మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌స్థానంలో బిజెపి అభ్యర్థి శంకర్ లాల్వాని సుమారు పదిలక్షలపైచిలుకు మెజార్టీ సాధించారు. ఈనియోజకవర్గంలో ఇండియా కూటమి నోటాకు ప్రచారంచేసిన సంగతి తెలిసిందే. ఇండోర్ సిట్టింగ్ ఎంపిగా ఉన్న లాల్వాని 12,26,761 ఓట్లుసాధించారు. ఆయన సమీపప్రత్యర్థి నోటాను 10,08,077 ఓట్లతో మట్టికరిపించారు. బహుజన్ సమాజ్‌పార్టీ సంజయ్ మూడోస్థానంలో నిలిచి 51,659 ఓట్లు సాధించారు.

దేశ ఎన్నికల చరిత్రలో లాల్వానిమెజార్టీ రికార్డు సృష్టించిందని బిజెపి చెపుతోంది. 2019 లోక్‌సభ ఎన్నికల్లో కూడా లాల్వాని గెలిచారు. ఇండోర్‌లో 2,18,674 మంది ఓటర్లు నోటా ఆప్షన్ ఎంచుకున్నారు. మధ్యప్రదేశ్ లోక్‌సభ స్థానంలో నోటాకుఅత్యధికంగా ఓట్లు పోల్ అయినట్లు తేలింది. ఇండోర్‌లో కాంగ్రెస్ అభ్యర్థి అక్షయ్ కాంతిబామ్ తన నామినేషన్‌ను ఉపసంహరించుకోవడంతో కాంగ్రెస్‌కు అభ్యర్థి కరువయ్యారు. ఆ తర్వాత బిజెపిలో కంటిబామ్ చేరిపోయారు. 1989నుంచి ఇండోర్‌స్థానాన్ని బిజెపిగెలుస్తోంది. లాల్వాని, స్పీకర్‌గా 2014 నుంచి 2019 వరకూ పనిచేసిన సుమిత్రా మహాజన్ ఈనియోజకవర్గం నుంచే ఎనిమిది సార్లు గెలిచారు.

1961లో ఇండోర్‌లో జన్మించిన శంకర్ లాల్వాని 2019 ఎన్నికల మార్జిన్ 5.47 లక్షల ఓట్లతో గెలిచారు. ఇండోర్ మున్సిపాలిటీలో 1994 నుంచి 1999 వరకూ కౌన్సిలర్‌గా పనిచేసిన లాల్వాని 1999 నుంచి 2004 వరకూ మున్సిపల్‌ఛైర్మన్‌గా కూడా పనిచేసారు.

## హసన్‌లో ప్రజ్వల్ రేవన్న ఓటమి

బెంగళూరు, జూన్4: సెక్స్ స్కాండల్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ ప్రధాని దేవెగౌడ మనవడు, జెడిఎస్ సిట్టింగ్ ఎంపి ప్రజ్వల్ రేవన్న తన సొంత నియోజకవర్గం హసన్‌లో ఓటమి పాలయ్యారు. ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థి శ్రేయస్ ఎం పాటిల్ 44,000 ఓట్ల తేడాతో ప్రజ్వల్‌పై గెలుపొందారు. కౌంటింగ్ ప్రారంభమైన సమయంలో ప్రజ్వల్ ఆధిక్యంలో కొనసాగిన విషయం తెలిసిందే. ఆ తర్వాత వెనుకంజలోకి వెళ్లిపోయారు. ఇప్పుడు 44 వేల ఓట్ల తేడాతో ఓటమిపాలయ్యారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో 1.4 లక్షల మెజారిటీతో హసన్ నుంచి ప్రజ్వల్ గెలుపొందిన విషయం తెలిసిందే. ఇక ఈసారి కర్ణాటకలో బిజెపితో పొత్తుతో జెడి(ఎస్) కర్ణాటకలో పోటీ చేసింది. కాగా, ఇటీవల మహిళలపై లైంగిక దౌర్జన్యం, కిడ్నాప్ వంటి ఆరోపణలతో ప్రజ్వల్ రేవన్న అరెస్టు అయిన సంగతి తెలిసిందే. ప్రజ్వల్‌కు నిన్న వైద్య పరీక్షలు కూడా నిర్వహించారు. ప్రజ్వల్‌ను సిట్ అధికారులు అంబులెన్స్‌లో శివాజినగర్‌లోని బౌరింగ్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. కోర్టుకు సమర్పించేందుకు అవసరమైన మూడు, నాలుగు రకాల వైద్యపరీక్షలు చేయాలని వైద్యాధికారులను కోరారు. దీంతో మెడికల్ కాలేజీ డీన్, సూపరింటెండెంట్ సమక్షంలోనే వైద్యపరీక్షలు నిర్వహించారు. ప్రజ్వల్‌ను కస్టడీకి తీసుకుని మూడు నాలుగు రోజులు గడిచింది. ఏ ప్రశ్న అడిగినా తానుతప్పు చేయలేదని, ఇదంతా రాజకీయ కుట్ర అని, తనను రాజకీయంగా వేధిస్తున్నారని చెప్పినట్లు తెలుస్తోంది.

## నాసిక్‌లో కుప్పకూలిన సుఖోయ్ యుద్ధ విమానం!



న్యూఢిల్లీ, జూన్ 4: సుఖోయ్ యుద్ధ విమానం కుప్పకూలింది. మహారాష్ట్ర నాసిక్‌లోని షిరస్ గావ్ గ్రామ సమీపంలోని పొలంలో ఈ ఫైటర్ జెట్ నేలకూలింది. అయితే ఎవరూ ప్రాణాలు కోల్పోలేదని.. పైలట్, కో-పైలట్ ఇద్దరూ స్వల్ప గాయాలతో ప్రమాదం నుంచి బయటపడ్డారు. ఈ విషయాన్ని సీనియర్ పోలీసు అధికారి తెలిపారు. సుఖోయ్ విమానానికి వింగ్ కమాండర్‌గా బోకిల్, సెకెండ్ ఇన్ కమాండర్‌గా బిస్వాస్ ఉన్నారు. నాసిక్‌లోని ఓజర్ నుంచి విమానాన్ని టేకాఫ్ చేశారు. మధ్యాహ్నం 1.20 గంటలకు షిరస్‌గావ్ గ్రామంలోని పొలంలో ఒక్కసారిగా ఈ జెట్ కూలిపోయింది. విమానంలో మంటలు చెలరేగి చుట్టూ పొగలు కమ్ముకున్నాయి. వెంటనే పోలీసులు, అత్యవసర సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని పైలట్లను సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. అయితే ప్రస్తుతం ఈ విమానం భారత్ వైమానిక దళం జాబితాలో లేదని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈ ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# యుపిలో ఇద్దరు కుర్రోళ్లదే హవా!

### ఫలించినరాహుల్, అఖిలేష్‌ల ప్రచారం

లక్నో, జూన్ 4: ఉత్తరప్రదేశ్‌లో ఈసారి సార్వత్రిక ఎన్నికల్లో భారతీయ జనతాపార్టీకి ఇండియా కూటమి ఝలక్ ఇచ్చింది. మొత్తం 80స్థానాల్లో 47 స్థానాలకుపైగా ఇండియా కూటమి పార్టీలు పరుగులు తీస్తున్నాయి. సమాజ్‌వాదిపార్టీ కాంగ్రెస్ పార్టీలు రెండూ కూడా పశ్చిమ ఉత్తరప్రదేశ్‌లోని 29 స్థానాల్లో ఆధిపత్యం వహించాయి. ఇద్దరుయూపి కుర్రాళ్లు అంటూ ప్రధాని తన ఎన్నికల ప్రచారంలో రాహుల్, అఖిలేష్‌లనను హేళనచేస్తూచేసిన వ్యాఖ్యలు ఓటర్లలో అసహనం పెంచినట్లు తెలుస్తోంది. అఖిలేష్,రాహుల్ ఇద్దరూ కూడాయుపి సొంతరాష్ట్రంగా కొనసాగుతున్నవారే కావడంతో మోడీ తన ప్రచారంలో వీరిద్దరిపైనే ఎక్కువ ఫోకస్‌చేసారు. ఆయన వ్యాఖ్యలకు భిన్నంగా ఇపుడు మొత్తం 41 స్థానాల్లో ఈ రెండుపార్టీలు లీడ్‌లో ఉన్నాయి. ముస్లిమ్ యాదవ్, ఓబిసి ఓట్లను సాధించుకోవడంలో ఇండియా కూటమి విజయం సాధించింది. అగ్నివీర్ స్కీం పట్ల కూడా యువత ఆగ్రహంతో ఉన్నారు. రాజ్‌పుత్ కమ్యూనిటీలో ఎన్డీయే పట్లఉన్న తీవ్ర వ్యతిరేకత ఇండియాకు కలిసొచ్చింది. రాజకీయ పార్టీలు తరచూ ఢిల్లీకివెళ్లాలంటే వయా ఉత్తరప్రదేశ్ వెళ్లాలని చెపుతుంటాయి. ఇపుడు ఇండియా కూటమి వంతువచ్చిందని పేర్కొంటు న్నారు. ఇండియా కూటమి 47 స్థానాల్లోతన పట్టును నిరూపించుకుంటున్నది. ప్రత్యేకించి పశ్చిమ ఉత్తరప్రదేశ్ లోని 29 స్థానాల్లోను కూడా ఇండియా కూటమికి కలిసొచ్చింది. 2019లో ఎన్డీయేకు ఈ ప్రాంతంలో మంచి ఫలితాలు సాధించింది. దీనికితోడు ఎన్డీయేకు ధీటుగా రాహుల్‌గాంధీ, అఖిలేష్ యాదవ్‌లు సమిష్టిగాచేసినప్రచారం యుపిలో ఈసారి ఎన్డీయేకు బ్రేకులు వేసింది.


## మండిలో కంగనా రనౌత్ విజయం!



సిమ్లా, జూన్ 4: బాలీవుడ్ నటి కంగనా రనౌత్ రాజకీయ ఆరంగేట్రంలో జయకేతనం ఎగురువేశారు. హిమాచల్ ప్రదేశ్‌లోని మండి స్థానంలో బిజెపి తరఫున పోటీ చేసిన కంగన తన సమీప కాంగ్రెస్ అభ్యర్థి విక్రమాదిత్య సింగపై 722,088 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ఏదో దశ ఎన్నికల్లో భాగంగా ఈ స్థానానికి జూన్ 1న పోలింగ్ జరిగింది.

ఇక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 'మేమ ఈ ఎన్నికల్లో నరేంద్ర మోడీపేరు మీద పోరాడాము. ఆయ విశ్వసనీయత, ఆయన హామీ ప్రజల్లో ఆయనపై ఉన్న విశ్వాసం ఫలితంగానే మేము మూడో సారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్నాం' అని అన్నారు. మరోవైపు హిమాచల్ ప్రదేశ్‌లోని హమీర్‌పూర్ స్థానం నుంచి బిజెపి అభ్యర్థి అనురాగ్‌ఠాగూర్ విజయం సాధించారు.

# మూడు కేసుల్లో నిర్దోషిగా ఇమ్రాన్‌ఖాన్



ఇస్లామాబాద్, జూన్ 4: పాకిస్థాన్ మాజీ ప్రధానమంత్రి, పాక్ తెహ్రీక్ ఏ ఇన్సాఫ్ పార్టీ (పిటిఐ) వ్యవస్థాపకుడు ఇమ్రాన్‌ఖాన్ (71) మూడు ముఖ్యమైన కేసుల్లో నిర్దోషి అని సోమవారం కోర్టులు తీర్పు ఇచ్చాయి. వీటిలో ఆయనకు పదేళ్ల జైలు శిక్ష విధింపునకు కారణమైన సైఫర్ కేసు కూడా ఉంది. రహస్యంగా ఉంచాల్సిన దౌత్య లేఖలను ఇమ్రాన్ బహిరంగపరిచారని సైఫర్ కేసులో అభియోగం. 2022 ఏప్రిల్‌లో ఉద్వాసనకు గురైనప్పటి నుంచి ఇమ్రాన్‌పై 200 వరకు కేసులు పెట్టారు. నిరుడు ఆగస్టు నుంచి ఆయన జైలులోనే ఉన్నారు. ఇమ్రాన్‌తోపాటు మాజీ విదేశాంగ మంత్రి షా మహమూద్ ఖురేషిని కూడా సైఫర్ కేసు ఉంచి విముక్తులను చేస్తూ ఇస్లామాబాద్ హైకోర్టు సోమవారం తీర్పు వెలువరించింది. 2022లో పిటిఐ పార్టీ కార్యకర్తలు రెండుసార్లు చేపట్టిన లాంగ్‌మార్చ్‌లలో దహనకాండ, విధ్వంసం జరిగాయి. ఆ సందర్భంగా ఇమ్రాన్, ఖురేషి, ఇతర పిటిఐ నాయకులపై దాఖలైన రెండు కేసుల్లో వారి నిర్దోషులని సోమవారం జిల్లా, సెషన్స్ కోర్టు తీర్పు ఇచ్చింది. ఇమ్రాన్‌పై అక్రమ వివాహం కేసు, ఖురేషిపై మే 9 నాటి అల్లర్ల కేసు కూడా ఉన్నందున వారిని జైలు నుంచి విడుదల చేయలేదు.


## ఇండిపెండెంట్ అభ్యర్థి చేతిలో ఓడిన ఒమర్ అబ్దుల్లా

శ్రీనగర్, జూన్ 4: జమ్మూకశ్మీర్‌లోని బారాముల్లా నియోజకవర్గం నుంచి పోటీ చేసిన నేషనల్ కాన్ఫరెన్స్ నేత ఒమర్ అబ్దుల్లా ఓటమి చవిచూశారు. స్వతంత్ర్య అభ్యర్థి అబ్దుల్ రషీద్ షేక్ చేతిలో ఆయన పరాజయం పాలయ్యారు. నార్త్ కశ్మీర్‌లో విక్టరీ కొట్టిన రషీద్‌కు ఒమర్ కంగ్రాట్స్ తెలిపారు. తన ఎక్స్ అకౌంట్‌లో ఓటమిని అంగీకరిస్తున్నట్లు ఒమర్ అబ్దుల్లా పేర్కొన్నారు.

ఓటర్లు తమ మనోగతాన్ని వెల్లడించారని, అదే కీలకమని ఆయన అన్నారు. అబ్దుల్ రషీద్‌న350858 ఓట్లు పోలయ్యాయి. ఒమర్ అబ్దుల్లాకు 191124 ఓట్లు పడ్డాయి. దీంతో 1,59,734 ఓట్ల తేడాతో ఒమర్ ఓటమి పాలయ్యారు.

57 ఏళ్ల రషీద్ అయిదేళ్లపాటు తీహార్ జైలులో ఉన్నారు. యూఎపిఎ చట్టం కింద గతంలో అతన్ని అరెస్టు చేశారు. స్వతంత్ర్య అభ్యర్థిగా ఈసారి ఆయన పోటీ చేశారు. ఆయన తరఫున ఇద్దరు కుమారులు తీవ్ర ప్రచారం చేశారు. బారాముల్లాలో అయిదో దశలో భాగంగా మే 20వ తేదీన ఎన్నికలు జరిగాయి.

# కుప్పంలో టిడిపి అధినేత చంద్రబాబు ఘన విజయం



## - 48,343 ఓట్లతో వరుసగా ఎనిమిదో గెలుపు గతంకంటే పెరిగిన మెజారిటీ!

**కుప్పం, జూన్ 4 ప్రభాతవార్త :** కుప్పం అసెంబ్లీ స్థానం (175) నుంచి తెలుగుదేశం పార్టీ అధినేత, కాబోయే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వరుసగా ఎనిమిదో సారి ఘన విజయం సాధించారు. తన ప్రత్యర్థి వైఎస్సార్సీ తరపున పోటీ చేసిన ఎమ్మెల్సీ భరత్‌పై 48,343ఓట్ల తేడాతో గెలుపొందారు. గత 2019 ఎన్నికల్లో చంద్రబాబుకు 30722ఓట్ల మెజార్టీ రాగా ఈసారి మెజార్టీ దాదాపు 18వేలు పెరగడం విశేష ం. కుప్పం నియోజకవర్గంకు సంబంధించి మొత్తం పోలైన ఓట్లు 2,02920 ఓట్లను 18 రౌండ్లలో లెక్కించారు. పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు, తొలి రౌండ్ నుంచే తెదేపా అధినేత చంద్రబాబునాయుడు ఆధిపత్యం కొనసాగిస్తూ వచ్చారు. 18వ రౌండ్ ఫలితాలు ముగిసే సరికి చంద్రబాబునాయుడుకు మొత్తం 1,20926 ఓట్లు రాగా భరత్‌కు 73586 ఓట్లు వచ్చాయి. కాగా పోస్టల్ బ్యాలెట్ ఓట్లు మొత్తం 1579 కాగా అందులో చంద్రబాబునాయుడుకు 1003 ఓట్లు వచ్చాయి. భరత్‌కు 337 ఓట్లు మాత్రమే లభించాయి. దీంతో చం ద్రబాబునాయుడు 48343 ఓట్ల ఆధిక్యంతో గెలిచారు. కుప్పం అసె ంబ్లీ సెగ్మెంట్ నుంచి మొత్తం 13మంది అభ్యర్థులు పోటీ చేశారు. వీరిలో 11మందికి డిపాజిట్లు కూడా దక్కలేదు. మూడో స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి ఆవులగోపి నిలువగా నాలుగోస్థానంలో నోటా నిలవడం విశేషం. చంద్రబాబు నాయుడు మరలా సిఎం కానుండడంతో కుప్పం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ శ్రేణుల సంబరాలు అంబరాన్ని అంటాయి. కుప్పంలో ఈసారి చంద్రబాబుకు మెజార్టీ పెరగడంతో దేశం శ్రేణులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.

# అన్నను మించిన తమ్ముడు

## - రాజకీయాల్లో పవర్ చూపిన పవన్



**(ప్రభాతవార్త న్యూస్ నెట్‌వర్క్)** పవర్ స్టార్ పవన్ కల్యాణ్ రాజకీయాల్లో తన సత్తా చూపించారు. తన అన్న మెగా స్టార్ చిరంజీవి స్థాపించిన ప్రజారాజ్యం పార్టీతో పోలిస్తే జనసేనను సమర్థవంతంగా ముందుకు తీసుకువెళ్లడమే కాకుండా తన పవర్ ఏమిటో చూపించారు. 2008లో చిరంజీవి ప్రజారాజ్యం పార్టీని స్థాపించి 2009లో జరిగిన సాధారణ అసెంబ్లీ ఎన్నికల్లో 294 స్థానాల్లో పోటీ చేసి 18 స్థానాలకు సాధించగలిగారు. తిరుపతి, పాలకొల్లు నుంచి ఆయన పోటీ చేసి తిరుపతి స్థానాన్ని మాత్రమే దక్కించుకోగలిగారు. అయితే పార్టీ స్థాపించిన కేవలం మూడేళ్లలో అంటే 2011కు పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేసి రాజకీయాల నుంచి తప్పుకున్నారు. అయితే అందుకు భిన్నంగా పవన్ కల్యాణ్ వ్యవహరించారు. 2014లో జనసేనను స్థాపించారు. అప్పటి ఎన్నికల్లో పాల్గొనకుండా తెలుగుదేశం పార్టీకి, బిజెపికి మద్దతు పలికారు. అనంతరం 2019 ఎన్నికల్లో ప్రత్యక్షంగా పాల్గొన్నారు. అయితే అనూహ్యరీతిలో పార్టీ పరాజయం పొందింది. గాజువాక, భీమవరంలలో పోటీ చేసి రెండు స్థానాల్లో పరాజయం పొందారు. ఈ ఎన్నికల్లో తూర్పుగోదావరి జిల్లా రాజోలు నుంచి రాపోలు వర ప్రసాదరావు మాత్రమే విజయం సాధించారు. ఆయన కూడా వైఎస్ఆర్ పార్టీకి మద్దతుగా మారారు. అయినా పవన్ కల్యాణ్ మొక్కవోని ఆత్మస్థయిర్యంతో ప్రజల మధ్యనే ఉంటూ వివిధ ఉద్యమాలు నిర్వహించారు. అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిపై నిప్పులు చెరుగుతూ ప్రసంగాలు చేశారు. క్రమంగా ప్రజల్లో ఒక విశ్వాసాన్ని కల్పించారు. 2024 ఎన్నికల వచ్చే సరికి సత్తా ఉన్న నాయకుడిగా గుర్తింపు పొందారు. తెలుగుదేశం, బిజెపి పొత్తుల్లో భాగంగా కేవలం 21 స్థానాల్లో మాత్రమే పోటీ చేయాల్సి వచ్చింది. అయితే ఎన్నికల్లో అన్ని స్థానాల్లో విజయం సాధించారు. ఆనాడు తన అన్న చిరంజీవి 294 స్థానాలకు పోటీ చేసి 18 స్థానాలు గెలిస్తే ప్రస్తుతం పవన్ పోటీ చేసిన అన్ని స్థానాల్లో విజయభేరి మోగించారు. మరోపక్క కేంద్రంలో బిజెపీ అగ్ర నేత లతో సన్నిహితంగా మెలుగుతూ తెలుగుదేశం పార్టీతో పొత్తుకు ఆయన తన వంతు సహకారాన్ని అందించారు. ముందుగా బిజెపీ అగ్రనేతలు మోడీ, అమిత్‌షాలు అంతగా ఆసక్తికనబరచక పోయినా వైఎస్ఆర్ పార్టీ వ్యతిరేక ఓట్లు చీలకూడదన్న పక్కా ప్రణాళికతో కూటమికి ఒప్పించగలిగారు. ఇటు చంద్రబాబునాయుడిని, అటు మోడీ, అమిత్‌షాలను సమన్వయం చేసి 2024 అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో సునామీ సృష్టించి వైఎస్ఆర్ పార్టీ మట్టికరిపించారు. రాజకీయ ఆరంగేట్రం చేసి పది సంవత్సరాల పాటు ఓపిగ్గా పోరాటం సాగించి తన సత్తాను పవర్ స్టార్ చూపించగలిగారు.

# సుబ్రమణ్య స్వామికి ప్రత్యేకాభిషేకాలు

**శ్రీకాళహస్తి..జూన్ 4 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో అధ్యాత్మిక చింతన వెల్లి విరుస్తుంది. ధార్మిక దివ్యక్షేత్రంలో ప్రతి రోజూ ధార్మిక కార్యక్రమాలతో తులతూగుతుంది. స్థానిక భక్తులే కాకుండా దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు కూడా ఆధ్యాత్మిక చింతతనలో తన్మయత్వం పొందుతున్నారు. పట్టణానికి ఓ వైపు దుర్గంబా కొండ మరో వైపు సుబ్రమణ్యం స్వామి ఆలయం కుమారస్వామి తిప్పగా వెలసి భక్తుల కొంగుబంగారంగా విరాలజిల్లుతుంది. మంగళవారం పట్టణంలోని సుబ్రమణ్యం స్వామి ఆలయాలు భక్తులతో కిట కిట లాడుతున్నాయి. ఈ నేపధ్యంలో శ్రీకాళహస్తి పట్టణంలోని తేరువీధిలో వెలసిన షణ్ముఖ స్వామి ఆలయం అలాగే శ్రీకాళహస్తీశ్వరాల యానికి అను బంధంగా ఉన్న కుమారస్వామి కొండపై వెలసిన సుబ్రమణ్యం స్వామి ఆలయం, శ్రీకాళహస్తీశ్వ రాలయంలో రంగుల గోపురం పక్కన వెలసిన స్వామి, ఆలయంలోని చెంగల్వరాయస్వామి ఆలయంలో విశేషాభిషేకాలు నిర్వహించారు. ముఖ్యంగా తేరువీధిలో వెలసిన 'షణ్ముఖ స్వామి' ఆలయంలో స్వామికి షోడషాభిషేకాలు నిర్వహించారు. వందలాది లీటర్ల పాలు, పెరుగు, తేనే, విభూది, గంధం, కుంకుమ, పసుపు, సకల సుగంధ ద్రవ్యాలతో పూజలు అభిషేకాలు నిర్వహించారు. ఆకట్టుకునే రీతిలో అర్చకులు తీర్చి దిద్దుతున్నారు.

# 39 యేళ్ల తర్వాత మంగళగిరిలో టిడిపి గెలుపు పిలుపు

## - నారా లోకేష్ నాయకత్వంలో పసుపు జెండా రెపరెపలు



**అమరావతి, జూన్4,ప్రభాతవార్త ప్రతినిధి:** మంగళగిరి నియోజకవర్గంలో టిడిపి గెలుపు పిలుపు వినబడి, పసుపు జెండా విజయగర్వంతో ఎగిరింది.. 39 ఏళ్ల తర్వాత మళ్లీ మంగళగిరి నియోజకవర్గంపై టిడిపి జెండా రెపరెపలాడింది. టిడిపి అభ్యర్థిగా పోటీ చేసిన నారా లోకేష్ భారీ మెజారిటీతో గెలిచారు. టిడిపి ఆవిర్భావం నుంచి 1983, 1985 సంవత్సరాల్లో జరిగిన ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి ఎంఎస్ఎస్ కోటేశ్వరరావు గెలిచారు. అప్పటి నుంచి మంగళగిరి నియోజకవర్గం పొత్తలతో కొన్నాళ్లు, పట్టు చిక్కక కొన్నాళ్లు అందని నియోజకవర్గమైంది. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ముందుగా ప్రకటించినట్టుగానే మంగళగిరి నియోజకవర్గాన్ని కైవసం చేసుకుని మాట నిలబెట్టుకున్నారు. 39 ఏళ్లుగా టిడిపి గెలుపు పిలుపు వినపడని మంగళగిరి నియోజకవర్గాన్ని అత్యధిక మెజారిటీతో గెలిచి సంచలనం సృష్టించారు నారా లోకేష్. టిడిపి ఆవిర్భావం తర్వాత 1985లో టిడిపి మంగళగిరిలో గెలిచింది. ఆ తర్వాత 1989లో కాంగ్రెస్ అభ్యర్థి గోలి వీరాంజనేయులు, 1994లో సిపిఎం నుంచి ఎన్.రామ్మోహనరావు, 1999, 2004లో కాంగ్రెస్ నుంచి మురుగుడు హనుమంతరావు, 2009లో కాంగ్రెస్ అభ్యర్థి కాండ్రుకమల, 2014, 2019లో వైఎస్సార్సీ పార్టీ నుంచి ఆళ్ల రామకృష్ణారెడ్డి విజయం సాధించారు. మంగళగిరి నియోజకవర్గం టిడిపికి ఒకింత అందని ద్రాక్షలా మారింది. మంగళగిరి నియోజకవర్గంపై టిడిపి జెండా ఎగురవేయటమే తన లక్ష్యం అంటూ ప్రతినబూని మరీ అహర్నిశలు కష్టపడి ప్రజల మనసు గెలుచుకుని నియోజకవర్గంలో విజేతగా నిలిచి నారా లోకేష్ సరికొత్త రికార్డు సృష్టించారు.



మంగళవారం ఉదయం బెజవాడ ఇంద్రకీలాద్రి కనకదుర్గమ్మ ఆలయంలో పూజల్లో పాల్గొన్న నందమూరి రామకృష్ణ

# రాష్ట్రానికి అంతా మంచే జరగాలని దుర్గమ్మను కోరుకున్నా: నందమూరి రామకృష్ణ

**అమరావతి, జూన్4, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రానికి, ప్రజలకు ఇకపై అంతా మంచి జరిగేలా ఆశీర్వదించాలని దివంగత ఎన్టీఆర్ తనయుడు నందమూరి రామకృష్ణ ఆకాంక్షించ,ఆరు.. విజయవాడ ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మను ఆయన దర్శించుకున్నారు. ఎన్నికల ఫలితాలు కూటమికి సానుకలంగా రాబోతున్నాయని, ఇకపై ప్రజలకు మంచి జరగనుందని అన్నారు. ఐదేళ్లుగా అనుభవిస్తున్న నరకానికి ఈ రోజుతో ముగింపు కలగబోతోందని అన్నారు. అమ్మవారి చల్లని దీవెనలు రాష్ట్రంపై, ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు.. ఐదేళ్ల వైఎస్సార్సీ పాలనలో ప్రజలకు అవస్థలు, తిప్పలు, పన్నుల మోతలు తప్ప మరేమీ లేవన్నారు. ఇలాంటి పరిస్థితుల నుంచి రాష్ట్రాన్ని మెరుగైన మార్గంలో నడిపించేలా ఎన్డీఏ కూటమికి అమ్మవారి ఆశీర్వాదం ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం వేదపండితులు ఆశర్వచనాలు స్వీకరించారు. కార్యక్రమంలో వీరమాచనేని శివప్రసాద్, వల్లూరు కిరణ్, సాయిజ్యోతి, పేరేపి ఈశ్వర్, పఠాన్ హయ్యత్‌ఖాన్, కాలేషపా వలి తదితరులు పాల్గొన్నారు.

# జగన్‌కు బటన్ నొక్కని జనం

## పశ్చిమలో 15కు 15 కూటమి గెలుపు 50 నుంచి 75 వేల మెజారిటీతో కూటమి కేక

**ప్రభాతవార్త: నరసాపురం:** ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో అంచనాలకు అందని అనూహ్యమైన విజయాలతో కూటమి అభ్యర్థులు కెవ్వు కేక అనిపించారు. మొత్తం 15 నియోజకవర్గాలకు 12 లేదా 13 అసెంబ్లీ నియోజకవర్గాలు, రెండు పార్లమెంట్ నియోజకవర్గాలు గెలుస్తారనే కొందరు 9-6 ఉంటాయని మరికొందరు అంచనాలు వేసారు పందాలు కూడా అలాగే జరిగాయి జిల్లాలో నరసాపురం వంటి స్థానాలలో 4,5 చోట్ల కూటమి గెలుపును పోలింగ్ రోజునే జ్యోష్యం చెప్పారు. 15-25వేల మెజారిటిలపై పందాలు జరిగాయి తీరా ఈవియంలు తెరిచేసరికి ఫ్యాన్ గాలికి ఎగిరిపోగా కూటమి ఓట్లు కుప్పలు తెప్పలుగా కనిపించాయి. ఉపముఖ్య మంత్రి మంత్రి సైతం 60నుండి 72 వేల ఓట్ల తేడాతో ఓడిపోవడం పశ్చిమలో సంచలనం కల్గించింది రాష్ట్ర ప్రభుత్వం చీఫ్‌విఫ్ ముదునూరి ప్రసాద రాజు నరసాపురం నియోజకవర్గంలో వచ్చిన ఓట్లు ప్రత్యర్థి బొమ్మిడి నాయకర్ మెజారిటీ 50,691 కన్నా పదివేలు తక్కువ కావడం విశేషం ప్రసాదరాజుకు 43,945 ఓట్లు రాగా నాయకర్‌కు 93వేలకు పైగా ఓట్లు లభించాయి. మంత్రి కారుమూరు నాగేశ్వరరావు తణుకులో సైతం తెలుగుదేశం అభ్యర్థి ఆరిమిల్లి రాధా కృష్ణకు దాదాపు 72వేల మెజారిటీ లభించింది. తాడేపల్లిగుడెంలో మంత్రి కొట్టు సత్యనారా యణపై జనసేన అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్‌కు 61,510ఓట్లు మెజారిటీ లభించింది. పాలకొల్లు నియోజకవర్గంలో వైసిపి అభ్యర్థి గుడాల గోపిపై నిమ్మల రామానాయుడు 68వేల ఓట్లు సాధించారు ఆయన ఈ నియోజకవర్గం నుండి మూడవసారి గెలిచి హ్యాట్రిక్ కొట్టారు. టఫ్ అనుకున్నచోట కూడా దేశం జనసేన అభ్యర్థులు 10-25వేలు మెజారిటీ పొందడం విశేషం, ఆచంట నియోజకవర్గంలో మాజీమంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజుపై 25,700ఓట్లు మెజారిటీతో పితాని సత్యనారాయణ విజేతగా నిలుచారు. తెలుగుదేశం జనసేన పార్టీలకు జనం పెద్దఎత్తున మద్దతు ఇవ్వడంతో ఇప్పుడు 15మందిలో మంత్రి పదవులు ఎంతమందికి వస్తాయి అవి ఎవరిని వరిస్తాయి అని చర్చలు మొదలయ్యాయి. ఏలూరు జిల్లాలో పోలవరం, నూజివీడు స్థానాలు తొలి రౌండ్స్‌లో టఫ్‌గా కనబడినా చివరకు అవి కూడా కూటమికే విజయహారాన్నీ అందించాయి. చింతలపూడిలో వైసిపి టికెట్ రాలేదని కాంగ్రెస్ నుండి పోటి చేసిని ఎలిజా 5వేలలోపు ఓట్లుతో సరిపెట్టు కోవల్సి వచ్చింది. ఈ నియోజకవర్గంలో సొంగా రోషన్‌కుమార్ విజేతగా నిలిచారు ఆది నుండి సంచలనాల హీరో రఘురామకృష్ణంరాజు చివరి క్షణంలో బి-ఫారం పొంది ఈ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచారు. తెలుగుదేశం పార్టీ ఉండి నియోజకవర్గంలో అభ్యర్థిని ప్రకటించిన తరువాత త్రిబుల్‌ఆర్ సైకిల్ ఎక్కి 56,500ఓట్లు మెజారిటీతో విజయకేతనం ఎగురవేసి చరిత్ర సృష్టించారు ముక్కోనపు పోటీలో సైతం సైకిల్ ఇక్కడ దూసుకుపోయింది అలాగే దెందులూరు నియోజకవర్గంలో అబ్బాయి చౌదరి గెలుస్తారని ధీమాగా చెప్పిన ఇక్కడ టిడిపి అభ్యర్థి పోలీస్ వెర్సెస్ చింతమనేనిగా పేరుపొందిన చింతమనేని ప్రభాకర్‌కు 27వేల ఓట్లు మెజారిటీ రావడం గమనార్హం.



ఉండి ఎమ్మెల్యేగా రఘురామకృష్ణంరాజు

# ఉమ్మడి విజయనగరం జిల్లాలో 9 సీట్లు కూటమి కైవసం ఉమ్మడి శ్రీకాకుళంలోని 10 సీట్లు కూడా కూటమికే!

**విజయనగరం, జూన్ 4 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రస్తుత సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు ఊహించని తీర్పునిచ్చారు...కూడిన కూటమి అభ్యర్థులను అందలమెక్కిస్తూ అధికార వైసీపీ అభ్యర్థులను అంథకారంలోకి నెట్టేశారు...ఉమ్మడి విజయనగరం జిల్లాలోని తొమ్మిది అసెంబ్లీ స్థానాలను కూటమి అభ్యర్థులు కైవసం చేసుకున్నారు. అలాగే ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలోని పది అసెంబ్లీ స్థానాలను కూడా కూటమి అభ్యర్థులు గెలుచుకున్నారు. అధికార వైసీపీకి ఈ రెండు జిల్లాల్లో కనీసం ఒక్కటంటే ఒక్క అసెంబ్లీ స్థానం కూడా దక్కలేదు. ఉమ్మడి విజయనగరం జిల్లాలోని విజయనగరం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి అదితి గజపతి రాజు తన సమీప అభ్యర్థి కోలగట్ల వీరభద్ర స్వామిపై విజయం సాధించారు. అలాగే, నెల్లిమర్ల నుంచి జనసేన అభ్యర్థిని లోకం మాధవి వైసీపీ అభ్యర్థి బడ్డుకొండ అప్పల నాయుడుపై గెలుపొందారు. ఎస్.కోట నుంచి కోళ్ళ లలిత కుమారి తన సమీప వైసీపీ అభ్యర్థి కడుబండి శ్రీనివాస్‌పై, బొబ్బిలి నుంచి బేబీ నాయన వైసీపీ అభ్యర్థి శంబంగి వెంకట చిన అప్పల నాయుడుపై, పార్వతీపురం నుంచి బోనెల విజయ చంద్ర తన సమీప వైసీపీ అభ్యర్థి అలజంగి జోగారావుపై, సాలూరులో గుమ్మిడి సంధ్యారాణి డిప్యూటీ సీఎం, గిరిజన శాఖా మంత్రి పీడిక రాజన్న దొరపై, కురుపాం నుంచి పాముల పుష్పశ్రీ వాణిపై కూటమి అభ్యర్థిని తోయక జగదీశ్వరి, చీపురుపల్లిలో కిమిడి కళా వెంకట్రావు మంత్రి బొత్స సత్యనారాయణపై, గజపతినగరం నుంచి కూటమి అభ్యర్థి కొండపల్లి శ్రీనివాస్ తన సమీప వైసీపీ అభ్యర్థి బొత్స అప్పల నరసయ్యపై గెలుపొందారు. అలాగే, విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గం నుంచి కూటమి అభ్యర్థి కలిశెట్టి అప్పల నాయుడు వైసీపీ అభ్యర్థి బెల్లాన చంద్రశేఖర్‌పై విజయకేతనం ఎగురవేశారు. ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలో కూడా ప్రజలు అనూహ్యమైన తీర్పునిచ్చారు. ఈ జిల్లాలో కూడా కూటమి అభ్యర్థులు అనూహ్యమైన విజయం సాధించారు. అధికార వైసీపీకి కనీసం ఒక్కటంటే ఒక్క అసెంబ్లీ నియోజకవర్గం కూడా దక్కలేదు. శ్రీకాకుళం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి గొండు శంకర్ తన సమీప వైసీపీ అభ్యర్థి, మంత్రి ధర్మాన ప్రసాదరావుపై విజయం సాధించారు. ఇచ్ఛాపురం నుంచి బెందాళం అశోక్ వైసీపీ అభ్యర్థి పిరియా విజయపై గెలుపొందారు. టెక్కలిలో కూటమి అభ్యర్థి, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు తన సమీప వైసీపీ అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్‌పై, పలాసలో కూటమి అభ్యర్థిని గౌతు శిరీష వైసీపీ అభ్యర్థి, మంత్రి సీదిరి అప్పల రాజుపై గెలుపొందారు. అలాగే, నరసన్నపేట నుంచి బగ్గు రమణమూర్తి వైసీపీ అభ్యర్థి ధర్మాన కృష్ణదాస్‌పై, పాతపట్నంలో కూటమి అభ్యర్థి మామిడి గోవిందరావు వైసీపీ అభ్యర్థిని రెడ్డి శాంతిపై, ఆమదాలవలస నియోజకవర్గం నుంచి కూన రవికుమార్ తన సమీప వైసీపీ అభ్యర్థి, శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారామ్‌పై విజయం సాధించారు. రాజాం నియోజకవర్గం నుంచి కోండ్రు మురళి వైసీపీ అభ్యర్థి డాక్టర్ తలే రాజేష్‌పై, పాలకొండలో జనసేన అభ్యర్థి నిమ్మక జయకృష్ణ తన సమీప వైసీపీ అభ్యర్థిని విశ్వాసరాయి కళావతిపై, ఎచ్చెర్ల నియోజకవర్గం నుంచి కూటమి అభ్యర్థి నడికుదిటి ఈశ్వరరావు వైసీపీ అభ్యర్థి గొర్లె కిరణ్ కుమార్‌పై విజయం సాధించారు. అలాగే, శ్రీకాకుళం పార్లమెంటరీ నియోజకవర్గం నుంచి కింజరాపు రామ్మోహన్ నాయుడు తన సమీప వైసీపీ అభ్యర్థి పేరాడ తిలక్‌పై భారీ మెజార్టీతో గెలుపొందారు. ఉమ్మడి విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లోని మంత్రులు ఓటమి పాలయ్యారు. కనీసం ఒక్కరంటే ఒక్క మంత్రి కూడా గెలుపొందలేదు. విజయనగరం జిల్లాకు చెందిన బొత్స సత్యనారాయణ, పీడిక రాజన్నదొర, శ్రీకాకుళం జిల్లాకు చెందిన ధర్మాన కృష్ణదాస్, సీదిరి అప్పల రాజు పరాజయం పాలయ్యారు. అలాగే, విజయనగరం జిల్లాకు చెందిన డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి, శ్రీకాకుళం జిల్లాకు చెందిన స్పీకర్ తమ్మినేని సీతారామ్‌కు కూడా పరాభవం తప్పలేదు...!.

# చిత్తూరు జిల్లాలో టిడిపి జైత్రయాత్ర

## - 'దేశం' ఎంపిగా దగ్గుమళ్ల 1.89 లక్షల ఓట్ల మెజార్టీతో విజయం
## - ఒక ఎంపి, ఆరు ఎమ్మెల్యే స్థానాలను క్లీన్ స్వీప్ చేసిన తెలుగుదేశం

**చిత్తూరు, జూన్ 4 ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు సొంత జిల్లా చిత్తూరులో తెలుగుదేశం పార్టీ సార్వత్రిక ఎన్నికలు-2024 ఫలితాల్లో క్లీన్ స్వీప్ చేసింది. చిత్తూరు జిల్లాలో ఒక ఎంపీ స్థానం, ఏడు అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు జరుగగా ఇందులో ఒక్క పుంగనూరు అసెంబ్లీ స్థానం మినహా మిగిలిన అన్ని స్థానాల్లో తెలుగుదేశం పార్టీ జెండా రెపరెపలాడింది. 2019 సార్వత్రిక ఎన్నికల్లో చిత్తూరు జిల్లాలో ఇదే తరహా విజయం సాధించి వైకాపా చంద్రబాబునాయుడు సొంత జిల్లాలో ఖంగు తినిపించగా ప్రస్తుతం సొంత జిల్లా చిత్తూరులో తనకు తిరుగు లేదని తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు నిరూపించుకున్నారు. చిత్తూరు ఎస్వీసెట్ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం ఉదయం 8 గంటల నుండి కౌంటింగ్ ప్రారంభం కాగా ప్రతి రౌండులోను తెలుగుదేశం అభ్యర్థులు ప్రత్యర్థి వైకాపా అభ్యర్థులపై మెజార్టీలు సాధిస్తూ వచ్చారు. ప్రతి రౌండులోను తెలుగుదేశం అభ్యర్థులకు మెజార్టీ రావడంతో ఆ పార్టీ అభ్యర్థులు భారీ ఓట్లతో విజయం సాధించారు. చిత్తూరు తెలుగుదేశం ఎంపీ అభ్యర్థిగా దగ్గుమళ్ళ ప్రసాదరావు వైకాపా సిట్టింగ్ ఎంపీ రెడ్డప్పపై 1,89,194 ఓట్ల భారీ మెజార్టీతో విజయం సాధించారు. ఎంపీ స్థానంకు జరిగిన ఓట్ల లెక్కింపులో ప్రతి రౌండులోను తెలుగుదేశం ఎంపీ అభ్యర్థి దగ్గుమళ్ళ ప్రసాద్‌రావుకు 10 వేలకు పైగా ఓట్ల మెజార్టీ రావడం ప్రారంభమైంది. తెలుగుదేశం ఎంపీ అభ్యర్థి దగ్గుమళ్ళ ప్రసాదరావుకు 6.74,338 ఓట్లు రాగా వైకాపా సిట్టింగ్ ఎంపీ రెడ్డప్పకు 4,85,155 ఓట్లు వచ్చాయి. అలాగే కుప్పం అసెంబ్లీ స్థానం నుండి పోటీ చేసిన తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు ప్రత్యర్థి వైకాపా అభ్యర్థి ఎమ్మెల్సీ భరత్‌పై 48 వేల ఓట్ల మెజార్టీతో భారీ విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబునాయుడుకు 1,20,996 ఓట్లు లభిస్తే వైకాపా అభ్యర్థి ఎమ్మెల్సీ భరత్‌కు 73,586 ఓట్లు దక్కాయి. పలమనేరు నుండి తెలుగుదేశం అభ్యర్థిగా పోటీ చేసిన మాజీ మంత్రి అమరనాథరెడ్డి వైకాపా సిట్టింగ్ ఎమ్మెల్యే వెంకటేగౌడపై 20,122 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో దేశం అభ్యర్థి, మాజీ మంత్రి అమరనాథరెడ్డికి 1,23,232 ఓట్లు లభించగా వైకాపా సిట్టింగ్ ఎమ్మెల్యే వెంకటేగౌడకు 1,03,110 ఓట్లు లభించాయి. నగరి నుండి వైకాపా అభ్యర్థిగా పోటీ చేసిన ఆర్‌కె రోజా తెలుగుదేశం అభ్యర్థి గాలి భానుప్రకాష్ చేతిలో 57 వేల ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. ఇక్కడి నుండి పోటీ తెలుగుదేశం అభ్యర్థిగా పోటీ చేసిన గాలి భానుప్రకాష్‌కు 1,59,725 ఓట్లు లభించగా, వైకాపా అభ్యర్థి ఆర్‌కె రోజాకు 1,02,493 ఓట్లు వచ్చాయి. పూతలపట్టు నుండి తెలుగుదేశం అభ్యర్థిగా పోటీ చేసిన డాక్టర్ మురళీమోహన్ వైకాపా అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్‌పై 18 వేల ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థి డాక్టర్ మురళీమోహన్‌కు 1,07,572 ఓట్లు రాగా వైకాపా అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్‌కు 85 వేల ఓట్లు మాత్రమే అభించాయి.

# శ్రీకాళహస్తిలో టిడిపి అభ్యర్థి విజయం

## ప్రత్యర్థిపై 41,979 ఓట్ల మెజారిటితో గెలుపు

**శ్రీకాళహస్తి,జూన్ 4 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి నియోజకవర్గం శాసనసభ్యుడుగా తెలుగుదేశం అభ్యర్థి బొజ్జల సుధీర్‌రెడ్డి విజయం సాధించారు. హోరాహోరిగా జరిగిన ఎన్నికల్లో సుమారు రెండు నెలల పాటు రాజకీయ పార్టీల నాయకులు ప్రచారాలు నిర్వహించారు. ఎన్నికల్లో అన్ని హంగులు ప్రదర్శించారు. అయితే తెలుగుదేశం అభ్యర్థి సుధీర్‌రెడ్డి విజయం సాధించినట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. తెలుగుదేశం అభ్యర్థి సుధీర్‌రెడ్డి ప్రత్యర్థి బియ్యపు మదుసూధనరెడ్డిపై 41,979 ఓట్లు మెజారిటితో గెలుపొందినట్లు ప్రకటిం చారు. తెలుగుదేశం అభ్యర్థికి 1,19,554 ఓట్లు రాగా వైకాపా అభ్యర్థికి 77575 ఓట్లు వచ్చినట్లు ప్రకటించారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో రేణిగుంట, ఏర్పేడు, శ్రీకాళహస్తి రూరల్, అర్బన్, తొట్టంబేడు మండలాలున్నాయి. ఓటర్ల వివరా లను గమనిస్తే శ్రీకాళహస్తి అర్బన్‌లో 63,322 రూరల్‌లో 44,377, రేణిగుంటలో 61,350, ఏర్పేడులో 43,837, తొట్టంబేడులో 33,016 మంది ఓటర్లున్నారు. ఇక నియో జకవర్గంలో మొత్తం ఓటర్లు గత నెల 18న అధికారులు అందించిన సమాచారం మేరకు 2,45,902 మంది కాగా ఇందులో పురుషులు 1,18,787 మంది మహిళలు1,27,101, ఇతరులు 14 మంది ఉన్నారు. వీరు ఓటు హక్కు వినియో గించు కొనుటకు 293 పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేసారు. 2019 ఎన్నికల్లో అధికార వైకాపా అభ్యర్థికి 1,09,541 ఓట్లు సాధించగా 55.89శాతంగా ఉంది. తెలుగుదేశం అభ్యర్థి సుధీర్‌రెడ్డికి71,400 ఓట్లు అనగా 38. 43శాతం ఓట్లు సాధించారు.



డిక్లరేషన్ ఫారంను అందుకుంటున్న బొజ్జల సుధీర్‌రెడ్డి

# 91,413 ఓట్ల మెజారిటీతో చరిత్ర తిరగరాసిన లోకేష్

## - మంగళగిరిలో సరికొత్త ట్రెండ్

**అమరావతి, జూన్4, ప్రభాతవార్త ప్రతినిధి:** 72 ఏళ్ల ఎన్నికల చరిత్రలో తిరుగులేని మెజారిటీ సాధించి నారా లోకేష్ రికార్డు నెలకొల్పారు. 1952లో మంగళగిరి నియోజకవర్గానికి జరిగిన తొలి ఎన్నిక నుంచి ఇప్పటివరకూ అంటే 2024 వరకూ పోటీ చేసిన అభ్యర్థుల్లో అత్యధిక మెజారిటీ 91,413 ఓట్ల రికార్డు నారా లోకేష్ సాధించారు. మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చి రాజ్యాంగం అమలు అయ్యాక, అప్పటి మదరాసు రాష్ట్రంలో భాగమైన మంగళగిరి నియోజకవర్గంలో1952లో తొలిసారి ఎన్నికల్లో సిపిఐ అభ్యర్థిగా పోటీ చేసిన డి.లక్ష్మయ్య 17265 ఓట్ల మెజారిటీతో గెలిచారు. ఇదే ఇప్పటివరకూ మంగళగిరి నియోజకవర్గ ఎమ్మెల్యేగా అత్యధిక మెజారిటీ, 2024 ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిగా పోటీచేసిన నారా లోకేష్ మొత్తం 1,67,710 ఓట్లు సాధించి తన ప్రత్యర్థి వైకాపా అభ్యర్థి మురుగుడు లావణ్యపై 91,413 ఓట్ల మెజారిటీతో ఘనవిజయం సాధించారు. 72 ఏళ్ల రికార్డును అధిగమించిన నారా లోకేష్ సరికొత్త ట్రెండ్ సృష్టించారు.



# మళ్లీ డాక్టర్ గురుమూర్తికే పట్టం

## - తిరుపతి ఎంపిగా రెండవసారి గెలుపు

**తిరుపతి, జూన్ 4ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి పార్లమెంట్‌కు జరిగిన ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా వైసిపికి వ్యతిరేక పవనాలు వీచినా తిరుపతి ఎంపిగా డాక్టర్ మద్దిల గురుమూర్తి రెండవసారి గెలుపొందారు. ప్రజలకు ఈయనపై ఉన్న విశ్వాసం, ఎన్‌డిఎ కూటమిలో వైసిపి నుండి బిజెపిలో వరప్రసాద్‌కు కలసి రాని పార్టీ మార్పు గురుమూర్తికి గెలుపుకు అవకాశంగా కలి సొచ్చింది. 2019లో జరిగిన ఎన్నికల్లో అప్పట్లో తిరుపతి ఎంపిగా బల్లి దుర్గాప్రసాద రావు గెలిచి కొంతకాలానికి గుండెపోటుతో మృతి చెందాడు. ఆ స్థానంలో 2021లో జరిగిన ఉప ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైఎస్‌జగన్ అప్పట్లో తనకు విశ్వాసపాత్రుడైన ఫిజియోథెరపీ డాక్టర్ మద్దిల గురుమూర్తికి టిక్కెట్ ఇచ్చి పోటీ చేయించారు. అప్పట్లో ఆయన గెలిచారు. పట్టుమని మూ డేళ్ళు కూడా ఎంపి పదవిలో పూర్తిచేసు కోలేదు. ఉన్న తక్కువ కాలంలోనే ఆయన పార్లమెంట్ పరిధిలోని ప్రజలకు చేరువగా ఉంటూ వారి సమస్యలు పట్టించుకుని కొంతవరకు స్పం దించారు. ఆయనకు ఇదే కలసిరావడం అదృ ష్టం. 2024 మేనెలలో జరిగిన ఎన్నికల్లో మళ్ళీ తిరుపతి ఎంపిగా వైసిపి నుండి డాక్టర్ గురుమూర్తి పోటీచేశారు. ఎన్నికల్లో వైసిపి ఎంపి అభ్యర్థి గురుమూర్తికి 6,32,228ఓట్లు రాగా బిజెపి అభ్యర్థి 6,17659ఓట్లు లభించాయి.

# కూటమికే పట్టంగట్టిన ప్రజలు!

## - ఏలూరు జిల్లాలో ప్రజల తీర్పు ఏకపక్షం - జిల్లాలో 1 పార్లమెంట్, 7 అసెంబ్లీ స్థానాలు పూర్తిగా హస్తగతం



రైటప్ : 1.ఏలూరు టిడిపి ఎంపి అభ్యర్థిగా గెలుపొందిన పుట్టా మహేష్ యాదవ్‌కు ధృవీకరణ పత్రం అందజేస్తున్న జిల్లా కలెక్టర్, జిల్లా రిటర్నింగ్ అధికారి ప్రసన్న వెంకటేష్

**ప్రభాతవార్త-ఏలూరు** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల కూటమికి పట్టంగట్టడంతో తీర్పు ఏకపక్షమైంది... కనీసం ప్రతిపక్ష హోదా సైతం కూడా వైసిపి పార్టీ దక్కించుకోలేకపోయింది... 2019 ఎన్నికల్లో ప్రజలు వైసిపి పార్టీకి ఏ తీర్పు ఇచ్చారో...2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ కూటమికి అంతకన్నా మెరుగైన తీర్పు ఇచ్చారు...ఈసారి ఎన్నికల్లో కూటమికి ప్రతిపక్షం అనేది లేకుండా ప్రజలు టిడిపికి పట్టంగట్టారు. టిడిపి కూటమి తరుపున పోటీ చేసిన అభ్యర్థులందరూ భారీ మెజార్టీలతో గెలుపొందడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. వాస్తవానికి వైకాపా, టిడిపి కూటమిలు పోటా పోటీగా వున్నాయంటూ ఎగ్జిట్‌పోల్స్ ప్రచారాలు చేసినప్పటికీ ప్రజల తీర్పు మాత్రం అంతిమంగా ఏకపక్షమై కూటమికి అధికారం అప్పగించారు. దీంతో వైకాపా నేతలు దిగాలుపడి ఇంటిముఖం పట్టారు. ఏలూరు జిల్లాలో ఏలూరు పార్లమెంట్ స్థానంతో పాటు 7 అసెంబ్లీ స్థానాలను ఏకమొత్తంగా టిడిపి కూటమి తన ఖాతాలో జమ చేసుకుంది. దీంతో ఏలూరు జిల్లాలో ప్రతిపక్షం అనేది లేకుండా పోయింది. ఏలూరులోని సిఆర్ రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం ఉదయం 8 గంటలకు ప్రారంభమైన ఓట్ల లెక్కింపులో మొదటి రౌండ్ నుండే కూటమి అభ్యర్థులు ఆధిక్యత చాటుకుంటూ వచ్చారు.కూటమి అభ్యర్థులు 7 రౌండ్లు చేరుకునేసరికి దాదాపు వారి గెలుపు ఖాయమైందనే విధంగా ఫలితాలు వెలువడ్డాయి. ఆయా నియోజకవర్గాల్లో ఓటర్లను బట్టి 16 రౌండ్ల నుండి 21 రౌండ్ల వరకు ఓట్ల లెక్కింపు కొనసాగింది. అయితే 7 రౌండ్లు పూర్తయ్యే సరికి కూటమి అభ్యర్థుల మెజార్టీ 20 వేలకు పైబడి చేరుకోవడంతో కూటమి అభ్యర్థుల ఆనందానికి అవధులు లేవు. ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గానికి టిడిపి నుండి బరిలో నిలిచిన పుట్టా మహేష్ కుమార్ యాదవ్‌కు రాత్రి 8 గంటల సమయానికి 7,37644 లక్షల ఓట్లు పోలవ్వగా వైసిపి అభ్యర్థి కారుమూరి సునీల్ యాదవ్‌కు 5,59,318 ఓట్లు పోలవ్వడంతో మహేష్ కుమార్ 1,78,326 ఓట్ల మెజార్టీతో కొనసాగుతున్నారు. అదే విధంగా కాంగ్రెస్ పార్టీ నుండి బరిలో నిలిచిన కావూరి లావణ్యకు 19,820 ఓట్లు మాత్రమే పోలయ్యాయి. అయితే పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి లెక్కింపు రాత్రి వరకు కొనసాగింది. అదే విధంగా అసెంబ్లీ నియోజకవర్గానికి టిడిపి అభ్యర్థిగా బరిలో నిలిచిన బడేటి రాధాకృష్ణయ్యకు 111562 ఓట్లు పోలవ్వగా 62388 వేల ఓట్ల మెజార్టీతో వైకాపా అభ్యర్థి ఆళ్ళనానిపై గెలుపొందారు.

## ఉమ్మడి అనంతపురం జిల్లాలో టిడిపి క్లీన్ స్వీప్

### - రెండు ఎంపి స్థానాలు, 13 ఎమ్మెల్యే స్థానాలు టిడిపి కైవసం - ధర్మవరం బిజెపి అభ్యర్థి గెలుపు

**అనంతపురం, జూన్ 4 ప్రభాతవార్త బ్యూరో** ఉమ్మడి అనంతపురం జిల్లాలోని 14 శాసనసభ స్థానాల్లో, రెండు లోక్‌సభ స్థానాల్లో టిడిపి కూటమి క్లీన్ స్వీప్ చేసింది. 13 ఎమ్మెల్యే స్థానాలు, రెండు ఎంపి స్థానాలు టిడిపి గెలవగా, ధర్మవరం స్థానంలో బిజెపి విజయం ఎగురవేసింది. వైసీపీ ఒక్క స్థానంలో కూడా గెలవకపోవడం వైసీపీ శ్రేణులను నిరుత్సాహపరిచింది.రెండు లోక్ సభ స్థానంలో ఒక స్థానాన్ని కూడా వైసీపీ గెలుచుకుపోయింది. అనంతపురంజిల్లాలో ధర్మవరం, గుంతకల్లు, మడకశిర స్థానాల్లో కొన్ని సందర్భాల్లో వైసీపీ ముందంజలో ఉన్నప్పటికీ చివరికి సైకిల్ స్పీడుకు ఫ్యాన్‌తునకలైంది. మడకశిర శాసనసభ స్థానంలో తక్కువ ఓట్లతో (వందల్లో) టిడిపి అభ్యర్థి ఎంఎస్.రాజు అతి కష్టం మీద గెలవడం విశేషం. ధర్మవరంలో బిజెపి అభ్యర్థి సత్యకుమార్ దాదాపు 4138 ఓట్లతో గెలుపొందడం విశేషం. ధర్మవరం స్థానంలో మొదటి నుంచి ఆధిక్యతలో ఉన్న వైసీపీ సిట్టింగ్ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఓట్ల లెక్కింపు చివరికి వచ్చే సరికి పరాజయం తప్పలేదు. రాష్ట్ర నిధులతోపాటు ఎక్కువగా కేంద్ర నిధులు కూడా తీసుకొచ్చి అనంతపురం నగరాన్ని ఆదర్శంగా తీర్చి దిద్దిన వైసీపీ సీనియర్‌నేత అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి టిడిపి హవాలో ఓటమి తప్పలేదు. దీన్ని బట్టి టిడిపి గాలి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.

## ఇది ప్రజావిజయం, వారికే అంకితం: నారా లోకేష్

**అమరావతి, జూన్4, ప్రభాతవార్త ప్రతినిధి:** ఇది ప్రజా విజయం 91,413 ఓట్ల మెజారిటీ ఇచ్చిన ప్రజలకే ఈ విజయం అంకితం అని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, మంగళగిరి నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందిన నారా లోకేష్ పేర్కొన్నారు. అంతా కలిసి మంగళగిరి నియోజక వర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసుకుందామని అన్నారు. ఘన విజయం అందించిన మంగళగిరి నియోజవకర్గ ప్రజలు, టిడిపి నేతలు, కార్య కర్తలు, కార్యాలయ సిబ్బంది, మీడియా మిత్రులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు లోకేష్.



మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి విజయం సాధించిన నారా లోకేష్‌కు డిక్లరేషన్ అందజేస్తున్న ఆర్వో, గుంటూరు జిల్లా జెసి రాజకుమారి

## ఉమ్మడి అనంతపురం జిల్లా నుంచి మంత్రి పదవులు ఎవరికో?

### - ఆశల పల్లకిలో టిడిపి నేతలు - కూర్పు కష్టంగా ఉండొచ్చు..

**అనంతపురం, జూన్ 4 ప్రభాతవార్త బ్యూరో:** ఉమ్మడి అనంతపురం జిల్లాలో టిడిపి కూటమి క్లీన్ స్వీప్ చేసిన నేపథ్యంలో చంద్రబాబునాయుడు క్యాబినెట్‌లో జిల్లా నుంచి ఎవరికి మంత్రిపదవులు దక్కుతాయో అన్నది ఆసక్తిగా చర్చ జరుగుతోంది. శ్రీ సత్యసాయి జిల్లా నుంచి ఒకరికి, అనంతపురం జిల్లా నుంచి ఒకరికి మంత్రి పదవి తప్పక దక్కే అవకాశం ఉంది. ధర్మవరం నుంచి బిజెపి తరపున ఆ పార్టీ కీలక నేత సత్యకుమార్ పోటీ చేసి గెలిచినందుకు సత్యకుమార్‌కు కూడా మంత్రి పదవిని ఆశించే అవకాశం లేకపోలేదు. టిడిపి ప్రభుత్వంలో జనసేనతోపాటు బిజెపి చేరితే సత్యకుమార్ కూడా మంత్రి పదవి రేసులో ఉంటారు. ఇదే సమయంలో ఉమ్మడి అనంతపురం జిల్లా టిడిపి తరపున సీనియర్ నేతలు కూడా గెలవడంతో మంత్రి పదవులుపై ఎక్కువగా ఆశలు పెట్టుకున్నారు. టిడిపి తరపున రెండు మంత్రి పదవులు కూడా జిల్లాకు దక్కే అవకాశాలు ఉన్నాయి. ఇందులో భాగంగా అనంతపురం జిల్లా నుంచి ఉరవకొండ సీనియర్ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్, మాజీ మంత్రులు కాలవ శ్రీనివాసులు, పరిటాల సునీత, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే, పారిశ్రామిక వేత్త అమిలినేని సురేంద్రబాబులలో ఒకరికి మంత్రి పదవి, ఒకరికి స్పీకరు లేదా ప్రభుత్వ విప్ పదవి దక్కే అవకాశ: ఉంది అని చర్చ సాగుతోంది. ఉరవకొండ పయ్యావుల కేశశ్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ఉరవకొండలో టిడిపి తరపున కేశవ్ గెలిచినప్పుడల్లా రాష్ట్రంలో టిడిపి ప్రతిపక్షంలో ఉంటూ వస్తోంది. ఈ పరిస్థితుల్లో కేశవ్ మంత్రి పదవికి దూరమవుతూ వస్తున్నారు. ఇప్పుడు ఉరవకొండ స్థానం నుంచి పయ్యావుల కేశశ్ గెలవడంతోపాటు రాష్ట్రంలో టిడిపి అధికారంలో రావడంతో కేశవ్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది.

# ఉత్కంఠ పోరులో 15,977 ఓట్ల ఆధిక్యతతో కూటమి టిడిపి అభ్యర్థి 'శ్రీరాం రాజగోపాల్' విజయభేరి

## - జగ్గయ్యపేటలో మూడోసారి తాతయ్య విజయకేతనం



జగ్గయ్యపేట విజేత టిడిపి జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్‌కు గెలుపు సర్టిఫికెట్ అందజేస్తున్న రిటర్నింగ్ అధికారి వెంకటేశ్వర్లు

**జగ్గయ్యపేట, జూన్ 4, ప్రభాతవార్త :** జగ్గయ్యపేట నియోజకవర్గ చరిత్రలో ఓటమి చెంది తిరిగి మరోమారు ఎన్నికల్లో విజేతగా నిలుస్తూ టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ప్రత్యర్థి రికార్డును సమంచేశారు. మంగళవారం జరిగిన ఓట్ల లెక్కింపులో ప్రతి రౌండ్‌లో మెజార్టీని నిలుపుకుంటూ 16 రౌండ్లలో రాజగోపాల్ విజయదుంధుభి మ్రోగించారు. 2019 ఎన్నికల్లో వైఎస్ఆర్‌సిపి అభ్యర్థి సామినేని ఉదయభాను 4,789 ఓట్ల మెజార్టీతో ఇదే విధంగా గెలుపొందారు. చరిత్ర పునరావృతంచేస్తూ తిరిగి రాజగోపాల్ 2024 సార్వత్రిక ఎన్నికల్లో 15,977 ఓట్ల ఆధిక్యతతో విజయభేరి మ్రోగించారు. మొత్తం 16 రౌండ్ల ఓట్ల లెక్కింపులో 15,977 ఓట్లు సాధించారు, పోస్టల్ బ్యాలెట్స్ నుండి 215 ఓట్ల ఆధిక్యత పొందారు. జగ్గయ్య పేట ఎన్నికల రిట రి ్నంగ్ అధికారి వెంక టేశ్వర్లు విజేత రాజగోపాల్‌కు గెలుపు సర్టిఫికెట్‌ను ప్రధానం చేశా రు. టిడిపి అభ్యర్థి రాజ గోపాల్ మొత్తం 98,479, వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి సామినేని ఉదయభాను 82,502 ఓట్లు పొందారు. పోస్టల్ ఓట్లు మొత్తం 2,240 పోల్ కాగా టిడిపి 1207, వైఎస్ఆర్‌సిపి 992, నోటాకు 18, కాంగ్రెస్‌కు 11, బిఎస్‌పికి 4, ముగ్గురు స్వతంత్ర అభ్యర్థులకు 6, మిగిలిన స్వతంత్ర అభ్యర్థులకు 1 వంతున పోస్టల్ ఓట్లు వచ్చాయి. మొత్తం పోల్ అయిన 1,85,887 ఓట్లలో పోస్టల్ ఓట్లు 2,240, అభ్యర్థులు 13 మందికి నోటాతో కలిపి 1,83,647 ఓట్లు పడ్డాయి. వీటిలో టిడిపికి 98,479, వైఎస్ఆర్‌సిపికి 82,502, కాంగ్రెస్ అభ్యర్థి కర్నాటి అప్పారావుకు 2,527, బిఎస్‌పి కొదమల ప్రభుదాస్‌కు 702, తెలుగు రాజాధికార సమితి పార్టీ అభ్యర్థి గుడిన రాంబాబుకు 211, స్వతంత్ర అభ్యర్థులు ఏలపోగు వెంకటేశ్వర్లుకు 77, కందుల నరసింహారావుకు 28, చేకూరి గోపీనాథ్‌కు 22, జమ ఆనందరావుకు 17, జొన్నకూటి అహరోను కు 33, బేరోతుల ప్రకాశరావుకు 322, మేడేపల్లి ప్రాన్సిస్‌కు 45, వేల్పుల విజయ్‌కుమార్ కు 149, నోటాకు 773 వంతున ఓట్లు వచ్చాయి. 2009, 2014 ఎన్నికల్లో ఉదయభాను టిడిపి అభ్యర్థి శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) చేతిలో ఓటమి చెందారు. అదే అభ్యర్థిపై 2019లో విజయం సాధించిన సామినేని ఉదయభాను తిరిగి 2024 ఎన్నికల్లో దారుణంగా 15,977 ఓట్ల తేడాతో ఓటమి చవిచూశారు. ఈసందర్భంగా ఎన్‌టిఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్ సంతోషం వ్యక్తంచేస్తూ రాజగోపాల్‌ను అభినందించారు. జిల్లాలో కూడా కూటమి అద్వితీయ విజయాలను సాధించిందన్నారు.

# కాకినాడలో కూటమి ప్రభంజనం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూన్ 4, ప్రభాతవార్త :** కాకినాడ జిల్లాలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలలోని జగ్గంపేట నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి జ్యోతుల నెహ్రూకు 1,13,593 ఓట్లు రాగా తన సమీప వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోట నరసింహంకు 60,917 ఓట్లు వచ్చాయి. దీంతో నెహ్రూ 52775 ఓట్లు భారీ మెజార్టీతో గెలుపొందారు. కాకినాడ రూరల్ నియోజకవర్గంలో జనసేన పార్టీ అభ్యర్థి పంతం నానాజీకి లక్షా 30వేల 414 ఓట్లు రాగా తన సమీప ప్రత్యర్థి వైకాపా అభ్యర్థి కురసాల కన్నబాబుకు 62,374 ఓట్లు రావడంతో నానాజీ 72,040 ఓట్లు మెజార్టీతో గెలుపొందారు. ప్రత్తిపాడు నియోజకవర్గంలో టిడిపి అభ్యర్థి వరుపుల సత్యప్రభకు లక్షా మూడు వేల రెండు ఓట్లు రాగా తన సమీప ప్రత్యర్థి వైకాపా అభ్యర్థి వరుపుల సుబ్బారావుకు 64234 ఓట్లు రావడంతో సత్యప్రభ 38,768 ఓట్లు మెజార్టీతో గెలుపొందారు. తుని నియోజకవర్గంలో టిడిపి అభ్యర్థి యనమల దివ్యకు 97,206 ఓట్లు రాగా తన సమీప ప్రత్యర్థి వైకాపా అభ్యర్థి మంత్రి రాజాకు దాడిశెట్టి రాజాకు 82,529 ఓట్లు వచ్చాయి.

దీంతో దివ్య 14వేల 677 ఓట్లుతో గెలుపొందారు. కాకినాడ టౌన్ నియోజకవర్గంలో టిడిపి అభ్యర్థి వనమాడి కొండబాబుకు లక్షా 3138 ఓట్లు రాగా తన సమీప ప్రత్యర్థి వైకాపా అభ్యర్థి ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డికి 55882 ఓట్లు వచ్చాయి. దీంతో కొండబాబు 47256 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. పెద్దాపురం నియోజకవర్గంలో టిడిపి అభ్యర్థి నిమ్మకాయల చిన్నరాజప్పకు లక్షా 4407 ఓట్లు రాగా తన సమీప ప్రత్యర్థి వైకాపా అభ్యర్థి దొరబాబుకు 64699 ఓట్లు వచ్చాయి. దీంతో రాజప్ప బ్యాలెట్ ఓట్లతో కలిపి 40వేల 457 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. పిఠాపురం నియోజకవర్గంలో జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్‌కు 1,32,725 ఓట్లు రాగా తన సమీప ప్రత్యర్థి వైకాపా అభ్యర్థి వంగ గీతకు 63556 ఓట్లు వచ్చాయి. దీంతో బ్యాలెట్ ఓట్లతో కలిపి పవన్ కళ్యాణ్ 70వేల పైచిలుకు ఓట్లతో గెలుపొందారు.



# ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించిన చంద్రబాబు

## - అధినేతకు ఘనస్వాగతం పలికిన పార్టీ శ్రేణులు

**అమరావతి, జూన్4, ప్రభాతవార్త ప్రతినిధి:** సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి ఘన విజయంతో మంగళవారం పార్టీ కేంద్రకార్యాలయం కోలాహలంగా మారింది. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల కేరింతల మధ్య అధినేత చంద్రబాబు పార్టీ కార్యాలయంలో చేరుకున్నారు. అనంతరం ఆయన ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా చంద్రబాబుకు ఘనస్వాగతం పలికారు. దారిపొడవునా బాబుకు జేజేలు పలికారు.

సిఎం చంద్రబాబు అంటూ పెద్దఎత్తున నినాదాలుచేశారు. ఈసందర్భంగా పార్టీ కార్యాలయం పరిసరాలు, రహదారులు వాహనాలు, అభిమానులతో కిక్కిరిసిపోయాయి.

# కర్నూలు జిల్లాలోనూ సైకిల్ వేగం

## ఏడు నియోజకవర్గాల్లో టిడిపి-5, వైఎస్సార్సీ -2, పార్లమెంట్ టిడిపి కైవసం

**కర్నూలు, జూన్ 4, ప్రభాతవార్త :** కర్నూలు జిల్లాలో సార్వత్రిక ఎన్నికలలో సైకిల్ జోరు బాగా కనిపించింది. ఏడు నియోజకవర్గాలు ఉండగా అందులో ఐదు నియోజకవర్గాల్లో తెలుగుదేశం పార్టీ విజయడంఖా మోగించింది. రెండు నియోజకవర్గాల్లో మాత్రమే వైసిపి ప్రభావం చూపించింది. ఇక కర్నూలు పార్లమెంట్లోనూ తెలుగుదేశం పార్టీ హవా ఉంది. కర్నూలు జిల్లా కేంద్రంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా ప్రముఖ పారిశ్రామికవేత్త టీజీ వెంకటేష్ కుమారుడు టీజీ భరత్ పోటీ చేశారు. ఆయనకు ప్రత్యర్థిగా వైఎస్సార్సీపీ నుంచి మాజీ ఐఏఎస్ అధికారి ఇంతియాజ్ మహమ్మద్ పోటీ చేశారు. మైనార్టీ ఓట్లు ఇక్కడ విజయాన్ని ప్రభావితం చేస్తాయని అనుకున్నప్పటికీ ఫలితాల్లో మాత్రం టీజీ భరత్ గెలిచాడు. 19300 ఓట్ల మెజార్టీతో భరత్ గెలుపొందారు. ఎస్సీ రిజర్వుడ్ నియోజక వర్గమైన కోడుమూరు నుంచి వైసీపీ అభ్యర్థిగా మాజీమంత్రి ఆదిమూలపు సురేష్ సోదరుడు సతీష్ బరిలో దిగాడు. తెలుగుదేశం పార్టీ నుంచి బొగ్గుల దస్తగిరి పోటీ చేశారు. వైసీపీ అభ్యర్థికి కోడుమూరు నియోజకవర్గంలో కోట్ల హర్షవర్ధన్ రెడ్డి మద్దతుగా నిలవగా... టిడిపి అభ్యర్థి బొగ్గుల దస్తగిరికి విష్ణువర్ధన్ రెడ్డి మద్దతుగా నిలిచారు. ఎవరు గెలుస్తారనే విషయంలో పోటాపోటీగా ప్రచారం సాగింది. చివరకు టిడిపి అభ్యర్థి బొగ్గుల దస్తగిరి 21,746 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. పత్తికొండ నియోజకవర్గం నుంచి వైఎస్ఆర్సిపి అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి బరిలో దిగారు. ప్రత్యర్థిగా టిడిపి పార్టీ నుంచి కేఈ శ్యాంబాబు పోటీ చేశారు. మొదటినుంచి వైఎస్ఆర్సిపి గెలుస్తుందని భావించినప్పటికీ టిడిపి గెలిచింది. కౌంటింగ్ విషయంలోనూ మొదటి 5 రౌండ్ల వరకు టిడిపి అభ్యర్థి వెనుకంజలో ఉన్నాడు. వైఎస్ఆర్సిపి అభ్యర్థి శ్రీదేవి ముందున్నారు.



డిక్లరేషన్ అందుకుంటున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

## రాప్తాడులో రికార్డు స్థాయిలో మెజారిటీతో విక్టరీ

### - అంబరాన్నంటిన సంబరాలు.. జన సంద్రంగా మారిన పరిటాల నివాసం

**అనంతపురం, జూన్ 4 ప్రభాతవార్త బ్యూరో** తనకు ఓటమి అంటే ఏంటో తెలియదని, మాజీ మంత్రి పరిటాల సునీత మరోసారి నిరూపించు కున్నారు. సార్వత్రిక ఎన్నిక్లో తిరుగులనని విజయంతో తనకు సాటే లేదని చాటారు. రాప్తాడు నియోజకవర్గంలో రికార్డు స్థాయిలో మెజార్టీ 23,500 ఓట్లతో టిడిపి అభ్యర్థి పరిటాల సునీత వైసిపి అభ్యర్థి ప్రకాష్‌రెడ్డిపై గెలుపొంది తెలుగుదేశంపతాకాన్ని సగర్వంగా ఎగురవేశారు. తన కుమారులు పరిటాల శ్రీరామ్, పరిటాల సిద్దార్థళతో కలసి కౌంటింగ్ కేంద్రానికి వెళ్ళి ఆమె డిక్లరేషన్ ఫామ్ అందుకున్నారు. గతంలో ఎప్పుడూ లేని విధంగాఐదేళ్ల అరాచక పాలనకు సుపరిపాలన అందిస్తామన్న టిడిపికి మధ్యజరిగిన పోరులో పరిటాల సునీత భారీ విజయం సాధజంచారు. ఎమ్మెల్యే పరిటాల సునీత గత ఐదారు నెలలుగా పార్టీ పార్టీ శ్రేణులు అలుపెరుగని పనిచేసి, బాబు సూపర్ సిక్స్, ఉమ్మడి మేనిఫెస్టోలోని పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే కాకుండా వైసీపీ వైఫల్యాలను, దుర్మార్గాలను ప్రజలకు అర్థమయ్యేలా వివరించారు.

## ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో కూటమి క్లీన్‌స్వీప్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూన్ 4, ప్రభాతవార్త :** ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని కాకినాడ, తూర్పుగోదావరి, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలలోని 21 అసెంబ్లీ నియోజకవర్గాలు, మూడు పార్లమెంటు నియోజకవర్గాలలోనూ ఉమ్మడి కూటమి అభ్యర్థులు గెలుపొంది క్లీన్‌స్వీప్ చేశారు. తూర్పు గోదావరి జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజక వర్గాల వారీగా గెలుపొందిన అభ్యర్థులకు పోలైన ఓట్లు సమీప అభ్యర్థిపై సాధించిన మెజార్టీ ఈ విధంగా ఉన్నాయి.. అనపర్తి నియోజకవర్గం బిజెపి అభ్యర్థి నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కి 1,05,720 ఓట్లు రాగా తన సమీప ప్రత్యర్థి వైసిపి అభ్యర్థి డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి కి 84,870 ఓట్లు సాధించారు. దీంతో బిజెపి అభ్యర్థి రామకృష్ణారెడ్డి 20,850 మెజార్టీతో గెలుపొందారు. రాజానగరం నియోజకవర్గం జనసేన పార్టీ అభ్యర్థి బత్తుల బలరామకృష్ణకు 1,05,995 ఓట్లు రాగా తన సమీప ప్రత్యర్థి వైసిపి అభ్యర్థి జక్కంపూడి రాజాకు 71,946 ఓట్లు రావడంతో 34,049 ఓట్లు మెజార్టీతో విజయం సాధించారు. రాజమండ్రి రూరల్ నియోజకవర్గం టిడిపి అభ్యర్థి గోరంట్ల బుచ్చయ్య చౌదరికి 1,29,060 ఓట్లు రాగా తన సమీప ప్రత్యర్థి వైసిపి అభ్యర్థి మంత్రి సిహెచ్ఎస్ వేణుగోపాలకృష్ణకు 64,970 ఓట్లు రావడంతో 64,090 ఓట్లు మెజార్టీతో గెలుపొందారు. రాజమండ్రి టౌన్ టీడీపీ అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్‌కు 1,23,291 ఓట్లు రాగా తన సమీప ప్రత్యర్థి వైసిపి అభ్యర్థి ఎంపి మార్గాని భరత్‌రామ్‌కు 51,887 ఓట్లు రావడంతో 71,404 ఓట్లు మెజార్టీతో గెలుపొందారు. కొవ్వూరు టిడిపి అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావుకు 92743 ఓట్లు రాగా తన సమీప ప్రత్యర్థి వైసిపి అభ్యర్థి తలారి వెంకట్రావుకు 58,797 ఓట్లు రావడంతో 33,946 ఓట్లు మెజార్టీతో గెలుపొందారు. గోపాలపురం నియోజకవర్గంలో టీడీపీ అభ్యర్థి మద్దిపాటి వెంకట రాజుకు 1,14,420 ఓట్లు రాగా తన సమీప ప్రత్యర్థి వైసిపి అభ్యర్థికు 87,636 ఓట్లు రావడంతో 26,784 ఓట్లుతో విజయం సాధించారు.

# తిరుపతిలో కూటమి అభ్యర్థుల హ్యాట్రిక్

## - ఏడు అసెంబ్లీ స్థానాల్లో టిడిపి, జనసేన విజయం

**తిరుపతి,జూన్ 4ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో జిల్లాల పునర్విభజన తరువాత తొలిసారిగా తిరుపతి జిల్లాలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తిరుపతి పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లో ఎన్‌డిఏ కూటమి అభ్యర్థులు అనూహ్య విజయం సాధించారు. తిరుపతిలో జనసేన అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు 62,031 ఓట్ల మెజార్టీతో ప్రత్యర్థి వైసిపి అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డిపై గెలుపొందారు. మొత్తం 3,02,503 ఓటర్లుండగా 1,91,557 ఓట్లు పోలయ్యాయి. ఈ ఫలితాలు 20 రౌండ్లలో లెక్కించారు. ప్రతి రౌండ్‌లోనూ జనసేన అభ్యర్థికి మెజార్టీ కనిపించింది. చివరగా 20వ రౌండ్‌లో జనసేన అభ్యర్థి ఆరణి శ్రీనివాసులుకు 1,21,205ఓట్లు, వైసిపి అభ్యర్థి అభియన్‌రెడ్డికి 60,950 ఓట్లు లభించాయి. 60,255 ఓట్ల తేడాతో జనసేన అభ్యర్థి గెలిచారు. అలాగే చంద్రగిరి నియోజకవర్గంలో టిడిపి అభ్యర్థి పులివర్తినాని 1,40,861ఓట్లు లభించగా, వైసిపి అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికి 98,304 ఓట్లు లభించాయి. 42,557ఓట్ల తేడాతో పులివర్తినాని గెలిచారు. ఇక్కడ గతంలో చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఎమ్మెల్యేగా కొనసాగగా ఈ సారి ఎన్నికల్లో కుమారుడిని పోటీచేయించారు. శ్రీకాళహస్తి



నియోజకవర్గంలో టిడిపి అభ్యర్థి బొజ్జలసుధీర్‌రెడ్డి 1,08,909 ఓట్లు రాగా,ప్రత్యర్థి వైసిపి అభ్యర్థి,సిట్టింగ్ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి70,877ఓట్లు లభించాయి. 38,032ఓట్ల తేడాతో టిడిపి సుధీర్‌రెడ్డి గెలుపొందారు. ఇక్కడ సిట్టింగ్ ఎమ్మెల్యేగా బియ్యపుపై ఉన్న వ్యతిరేకతను టిడిపి అభ్యర్థి ఓటుబ్యాంకుగా మలచుకున్నారు. వెంకటగిరి అసెంబ్లీ స్థానంలో టిడిపి తరపున కురుగొండ్ల రామకృష్ణ పోటీచేశారు. ఆయనకు 1,00,922ఓట్లురాగా ప్రత్యర్థి వైసిపి అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి 85,681 ఓట్లు లభించాయి. దాదాపు 20వేల ఓట్ల తేడాతో టిడిపి అభ్యర్థి గెలుపొందారు.

## నెల్లూరు జిల్లాలో ఎన్‌డిఎ కూటమి క్లీన్‌స్వీప్

### - ఉమ్మడి జిల్లాలోనూ 10కి 10 స్థానాలు కైవసం

**నెల్లూరు,జూన్4 ప్రభాతవార్త:** వైకాపా పార్టీకి కంచుకోటగా ఉన్న ఉమ్మడి నెల్లూరు జిల్లాలో అందరి అంచనాలను తలకిందులూ చేస్తూ 2024 ఎన్నికల ఫలితాల్లో ప్రజలు తీర్పును వెలువరించారు. జిల్లాలోని 10 స్థానాల్లో 10 స్థానాలు కూటమి కైవశం చేసుకుని క్లీన్ స్వీప్ చేసింది. అలాగే నూతన నెల్లూరుజిల్లాలోని 8 స్థానాల్లోనూ కూటమి అభ్యర్దులు అన్నీ స్థానాలు కైవశం చేసుకుని విజయదుందుభి మెగించారు. మంగళవారం నెల్లూరు రూరల్ పరిదిలోని ప్రయదర్శిని ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన 2024 సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపులో ఈ మేరకు ఫలితాలు వెల్లడైయ్యాయి. తొలుత నెల్లూరు నగరంలో తెలుగుదేశం పార్టీ నుండి మాజీమంత్రి పొంగూరు నారాయణ పోటీ చేయగా వైకాపా పార్టీ నుండి ఎండీ ఖలీల్ పోటీ పడ్డారు. వీరిలో సుమారు 70513 ఓట్ల మెజారిటీతో విజయకేతనం ఎగురవేశారు. నెల్లూరు రూరల్‌లో సిట్టింగ్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీదర్‌రెడ్డి తెలుగుదేశం పార్టీ నుండి పోటీ చేయగా వైకాపా పార్టీనుండి ఆదాల ప్రభాకర్‌రెడ్డి పోటీ చేశారు. వీరిలో కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి 31971 మెజారీటతో హ్యాట్రిక్ విజయాన్ని సాధించి తనకు రూరల్‌లో తిరుగులేదని మరో మారు చాటి చెప్పారు. కొవూరులో ఎంపీ అభ్యర్ది వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సతీమణి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి వైకాపా సిట్టింగ్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డిపై పోటీ చేసి 49996 అత్యధిక ఓట మెజారిటో జయకేతనం ఎగురవేసి రాజకీయ కుటంబాలకు సవాల్ విసిరారు.

# కడపలో వైఎస్సార్సీకి షాక్,కూటమి విజయం

## ఎంపి స్థానాల గెలుపుతో ఊరట - పులివెందులలో సిఎం జగన్ ఘనవిజయం

**కడప, జూన్ 04 ప్రభాతవార్త కడప బ్యూరో:** సార్వత్రిక శాసనసభ ఎన్నికల ఫలితాలు కడపలో వైసీపీకి షాక్ తగిలింది. పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ మంగళవారం కడప జిల్లాకు సంబంధించి కడప ఉర్దూ యూనివర్సిటీలో అన్నమయ్య జిల్లాకు సంబంధించి స్థానిక రాయచోటి లోని సాయి ఇంజినీరింగ్ కళాశాలలో కౌంటింగ్ జరిగింది. ఎవరు ఊహించని విధంగా వెలువడిన ఫలితాలలో కూటమి అభ్యర్థులు ఘన విజయం సాధించి అందరిని విస్మయానికి గురిచేశాయి. ముఖ్యంగా సీఎం సొంత జిల్లాలో వైసీపీ ఘోరపరాభవం చూసింది. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మాత్రం పులివెందుల నుంచి ఘన విజయం సాధించారు. కడప జిల్లాలోని 7 అసెంబ్లీ సెగ్మెంట్లలో 4 స్థానాల్లో తెదేపా అభ్యర్థులు గెలుపొందగా, రెండు స్థానాల్లో వైసీపీ , ఒక స్థానంలోబీజేపీ గెలుపొందింది. జిల్లా కేంద్రమైన కడప అసెంబ్లీనుంచి తెదేపా అభ్యర్థి ఆర్. మాధవిరెడ్డి, మైదుకూరు నుంచి పుట్టా సుధాకర్ యాదవ్, ప్రొద్దుటూరు నుంచి ఎన్.వరదరాజులురెడ్డి, కలమాపురం నుంచి పుట్టా చైతన్యరెడ్డిలు భారీ మెజారిటీతో విజయం సాధించగా బద్వేలు నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే డాక్టర్ సుధా గెలుపొందగా, జమ్మలమడుగులో తెదేపా అభ్యర్థి ఆదినారాయణరెడ్డి గెలుపొందారు. కడపలో ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా ఓటమి పాలైయ్యారు. అన్నమయ్య జిల్లాలో కూడా సైకిల్ పార్టీ అధిక స్థానాలను కైవసం చేసుకుంది. మొత్తం ఆరు అసెంబ్లీ సెగ్మెంట్లలో మూడు స్థానాలను తెలుగుదేశం పార్టీ గెలువగా రెండింటిలో వైసీపీ, ఒక్క చోట జనసేన ఖాతా తెరిచింది. జిల్లా కేంద్రమైన రాయచోటిలో తెదేపా అభ్యర్తి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి విజయఢంకా మోగించగా పీలేరులో మాజీ సీఎం నల్లారి కిరణ్ కుమార్‌రెడ్డి సోదరుడు నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి, మదనపల్లెలో షాజహాన్‌బాషాలు విజయం సాధించారు. తంభళ్లపల్లెలో సిట్టింగ్ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి గెలుపొందగా , రైల్వేకోడూరులో జనసేన అభ్యర్థి అరవ శ్రీధర్ విజయం సాధించారు. ఈరెండు జిల్లాల్లో వైఎస్సార్‌పార్టీకి అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు చేదు అనుభవం మిగిలించినప్పటికి కడప, రాజంపేట పార్లమెంటు స్థానాలు గెలవడం ఆపార్టీకి ఊరటనిచ్చింది, కడప పార్లమెంటు స్తానం నుంచి సిట్టింగ్ ఎంపీ వైఎస్. అవినాష్‌రెడ్డి, రాజంపేట సిట్టింగ్ ఎంపీ పెద్దిరెడ్డి వెంకటమిథున్‌రెడ్డిలు గెలుపొందారు. పెద్దిరెడ్డి కుటుంబ సభ్యులు ముగ్గురు గెలుపొందడం విశేషం. రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం గాలి వీచినప్పటికి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆయన సోదరుడు పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి, మంత్రి కుమారుడు మిథున్‌రెడ్డిలు విజయం సాధించి పట్టునిలుపుకున్నారు. రాయచోటి, మదనపల్లె నియోజకవర్గాల్లో తెలుగుదేశం పార్టీ గెలిచి రికార్డు సష్టించింది. ఒక్కడ ముస్లీం మైనారిటీలు ఎక్కువగా ఉన్నారు. రాయచోటిలో నాలుగుసార్లు గెలుపొందిన సిట్టింగ్ ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డిపై రాంప్రసాద్‌రెడ్డి గెలుపొంది రికార్డు సష్టించారు. అదేవిధంగా కడపలో 30 ఏళ్లుగా పార్టీ ఏదైనా మైనారిటీ అభ్యర్థులే

# ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల విజేతలు-2024



చంద్రబాబు నాయుడు
కుప్పం (టిడిపి)
మెజారిటీ:498,343

పేరు : అచ్చెన్నాయుడు
టెక్కలి (టిడిపి)
మెజారిటీ:32,984

పేరు : ఆదిరెడ్డి వాసు
రాజమండ్రి సిటీ (టిడిపి)
మెజారిటీ:71,404

పేరు: ఎ.విజయలక్ష్మి
విజయనగరం (టిడిపి)
మెజారిటీ:

పేరు : ఎ.ఆనందరావు
అమలాపురం(టిడిపి)
మెజారిటీ:37,882

పేరు : ఎ.సత్యప్రసాద్
రేపల్లె(టిడిపి)
మెజారిటీ:31,499

పేరు : ఎ.రామనారాయణ రెడ్డి
ఆత్మకూరు(టిడిపి)
మెజారిటీ:6,810

పేరు: ఎ.రాధాకృష్ణ
తణుకు (టిడిపి)
మెజారిటీ:72,121

పేరు : బి.రాధాకృష్ణ
ఏలూరు (టిడిపి)
మెజారిటీ: 62,388

పేరు : బి.రమణమూర్తి
నరసన్నపేట(టిడిపి)
మెజారిటీ:26,742



పేరు:బాలవీరాంజనేయస్వామి
కొండపి(టిడిపి)
మెజారిటీ:

పేరు : బి.సత్యానందరావు
కొత్తపేట(టిడిపి)
మెజారిటీ:54,134

పేరు: జి.జగన్‌మోహన్‌రెడ్డి
చిత్తూరు(టిడిపి)
మెజారిటీ:13,335

పేరు : జి.బ్బుయ్య చౌదరి
రాజమండ్రి రూరల్(టిడిపి)
మెజారిటీ:64,090

పేరు : డి. నరేంద్రకుమార్
పొన్నూరు(టిడిపి)
మెజారిటీ:32,915

పేరు : ఎన్.బాలకృష్ణ
హిందూపురం(టిడిపి)
మెజారిటీ:32,597

పేరు : ఎన్.మనోహర్
తెనాలి(జనసేన)
మెజారిటీ:48,112

పేరు: బి.రామాంజనేయులు
ప్రత్తిపాడు(టిడిపి)
మెజారిటీ:42,015

పేరు : పి.పుల్లారావు
చిలకలూరుపేట(టిడిపి)
మెజారిటీ: 32,795

పేరు : .జి.వి.ఆంజనేయులు
వినుకొండ(టిడిపి)
మెజారిటీ:29,371



పేరు : కె.లక్ష్మీనారాయణ
సత్తెనపల్లి(టిడిపి)
మెజారిటీ:25.950

పేరు: బి.సత్యనారాయణమూర్తి
మాడ్గుల(టిడిపి)
మెజారిటీ:18,908

పేరు : డి.సుబ్బరాజు
ముమ్మడివరం(టిడిపి)
మెజారిటీ:33,291

పేరు: బి.శ్రావణి
శింగనమల(టిడిపి)
మెజారిటీ:8.788

పేరు: బిసి జనార్ధనరెడ్డి
బనగానపల్లె(టిడిపి)
మెజారిటీ:25,566

పేరు : బి.అశోక్
ఇచ్ఛాపురం (టిడిపి)
మెజారిటీ:37,623

పేరు: బి.అఖిలప్రియ
ఆళ్లగడ్డ(టిడిపి)
మెజారిటీ:12,037

పేరు : బి.ప్రసాద్
పెనమలూరు(టిడిపి)
మెజారిటీ:58,596

పేరు: బి.దస్తగిరి
కోడుమూరు(టిడిపి)
మెజారిటీ:21,746

పేరు: బి.సుధీర్ రెడ్డి
శ్రీకాళహస్తి(టిడిపి)
మెజారిటీ: 43,304



పేరు: బి.నిరంజన్ విజయకుమార్
సంతనూతలపాడు(టిడిపి)
మెజారిటీ:30,385

పేరు :బి.రాజశేఖరరెడ్డి
శ్రీశైలం (టిడిపి)
మెజారిటీ:6,385

పేరు: బి.ఉమ
విజయవాడసెంట్రల్(టిడిపి)
మెజారిటీ:68,886

పేరు: బి.చంద్ర
పార్వతీపురం(టిడిపి)
మెజారిటీ:20,379

పేరు: బి.జయనాగేశ్వరరెడ్డి
ఎమ్మిగనూరు(టిడిపి)
మెజారిటీ:13,449

పేరు : సిహెచ్ అరవింద్‌బాబు
నరసరావుపేట(టిడిపి)
మెజారిటీ:29,371

పేరు : సి.రామచంద్రారెడ్డి
పుంగనూరు(టిడిపి)
మెజారిటీ:6,538

పేరు :సి.అయ్యన్న పాత్రుడు
నర్సీపట్నం (టిడిపి)
మెజారిటీ:14,070

పేరు : సిహెచ్. ప్రభాకర్
దెందులూరు (టిడిపి)
మెజారిటీ: 26,266

పేరు: డి.జనార్ధన్
ఒంగోలు (టిడిపి)
మెజారిటీ:31,575



పేరు :డి.సుబ్బరాజు
ముమ్మడివరం(టిడిపి)
మెజారిటీ:33,291

పేరు: వీఎం థామస్
గంగాధర నెల్లూరు(టిడిపి)
మెజారిటీ:26,011

పేరు : జి.రామ్మోహన్
విజయవాడ ఈస్ట్(టిడిపి)
మెజారిటీ:49,640

పేరు: జి.భానుప్రకాష్
నగరి(టిడిపి)
మెజారిటీ:43,505

పేరు : గంటా శ్రీనివాస్
భీమిలి( టిడిపి)
మెజారిటీ:47.992

పేరు: జి.ఈశ్వరి
పెద్దూరు (టిడిపి)
మెజారిటీ:

పేరు: జి.జయసూర్య
నందికొట్కూరు (టిడిపి)
మెజారిటీ: 8,725

పేరు: జి.శంకర్
శ్రీకాకుళం (టిడిపి)
మెజారిటీ: 50,593

పేరు: శివప్రసాద్
దర్శి (వైసిపి)
మెజారిటీ:1,110

పేరు: గొట్టిపాటి రవికుమార్
అద్దంకి(టిడిపి)
మెజారిటీ:



పేరు: జి.చరితారెడ్డి
పాణ్యం(టిడిపి)38,509
మెజారిటీ:

పేరు: గౌతు శిరీష
పలాస (టిడిపి)
మెజారిటీ: 39,283

పేరు: జి.సంధ్యారాణి
సాలూరు (టిడిపి)
మెజారిటీ:13,733

పేరు: జి.జయరామ్
గుంతకల్ (టిడిపి)
మెజారిటీ: 6,826

పేరు : ఇ.నాగేశ్వరరావు
కందుకూరు (టిడిపి)
మెజారిటీ:16,978

పేరు : ద్వారాకానాథ్ రెడ్డి
తంబళ్లపల్లి (వైసిపి)
మెజారిటీ: 10,483

పేరు: జెసి అస్మిత్ రెడ్డి
తాడిపత్రి (టిడిపి)
మెజారిటీ:29.068

పేరు : జి.బ్రహ్మారెడ్డి
మాచర్ల (టిడిపి)
మెజారిటీ:33,318

పేరు: జ్యోతుల నెహ్రూ
జగ్గంపేట (టిడిపి)
మెజారిటీ:

పేరు : కె.కృష్ణ ప్రసాద్
పెడన (టిడిపి)
మెజారిటీ:37,168



పేరు: కె.సురేష్
ఉదయగిరి (టిడిపి)
మెజారిటీ:8,688

పేరు : కళా వెంకటరావు
చీపురుపల్లి (టిడిపి)
మెజారిటీ:11,527

పేరు : కాలువ శ్రీనివాసులు
రాయదుర్గం (టిడిపి)
మెజారిటీ:41,491

పేరు: కె.మురళీమోహన్
పూతలపట్టు (టిడిపి)
మెజారిటీ:15,634

పేరు: కె.వెంకటప్రసాద్
కదిరి (టిడిపి)
మెజారిటీ: 4,804

పేరు : కె.నారాయణ రెడ్డి
మార్కాపురం (టిడిపి)
మెజారిటీ:13,408

పేరు : కె.కృష్ణా రెడ్డి
కావలి (టిడిపి)
మెజారిటీ:29,637

పేరు: కె.శ్యామ్ బాబు
పత్తికొండ (టిడిపి)
మెజారిటీ:14,211

పేరు: కె. వెంకటరమేష్‌నాయుడు
పెద్దూరు (టిడిపి)
మెజారిటీ:

పేరు : కె.శ్రీనివాస్
తిరువూరు (టిడిపి)
మెజారిటీ:21,874



పేరు : కె.లలిత కుమారి
శృంగవరపు కోట (టిడిపి)
మెజారిటీ:37,038

పేరు : కొల్లు రవీంద్ర
మచిలీపట్నం (టిడిపి)
మెజారిటీ:48,700

పేరు: కె.పార్థసారథి
నూజివీడు (టిడిపి)
మెజారిటీ:

పేరు : కొండపల్లి శ్రీనివాస్
గజపతినగరం (టిడిపి)
మెజారిటీ:22,013

పేరు: అమర్‌నాథ్ రెడ్డి
రాజంపేట (వైసిపి)
మెజారిటీ:17,016

పేరు : కె.ఆదిమూలం
సత్యవేడు (టిడిపి)
మెజారిటీ:3,739

పేరు: కె.రవికుమార్
ఆముదాలవలస (టిడిపి)
మెజారిటీ:33,183

పేరు : కె.శ్రీధర్ రెడ్డి
నెల్లూరు రూరల్ (టిడిపి)
మెజారిటీ:25,581

పేరు : కె.సూర్యప్రకాశ్ రెడ్డి
డోన్ (టిడిపి)
మెజారిటీ:5,731

పేరు : కెఎస్ఎన్ఎస్ రాజు
చోడవరం (టిడిపి)
మెజారిటీ:30,038



పేరు : కె.రామకృష్ణ
వెంకటగిరి (టిడిపి)
మెజారిటీ:16,294

పేరు : ఎం. కొండయ్య
చీరాల (టిడిపి)
మెజారిటీ:

పేరు : ఎం.వెంకటరాజు
గోపాలపురం (టిడిపి)
మెజారిటీ:33,946

పేరు : ఎం.గోవిందరావు
పాతపట్నం (టిడిపి)
మెజారిటీ:20,728

పేరు : ఎం.రాంప్రసాద్ రెడ్డి
రాయచోటి (టిడిపి)
మెజారిటీ:871

పేరు: టి.చంద్రశేఖర్
ఎర్రగొండపాలెం (వైసిపి)
మెజారిటీ:2,417

పేరు : ఎం.ఎస్ రాజు
మడకశిర (టిడిపి)
మెజారిటీ: 25

పేరు: మిర్యాల శిరీష్
రంపచోడవరం (టిడిపి)
మెజారిటీ:9,139

పేరు : మహమ్మద్ నజీర్
గుంటూరు ఈస్ట్31.962
(టిడిపి) మెజారిటీ:

పేరు : వైఎస్ జగన్
పులివెందుల (వైసిపి )
మెజారిటీ: 61,687



పేరు: ఎం.ఉగ్రనరసింహారెడ్డి
కనిగిరి (టిడిపి)
మెజారిటీ:14,135

పేరు : ఎం.వెంకటేశ్వరరావు
కొవ్వూరు (టిడిపి)
మెజారిటీ:33,946

పేరు : నాగార్జున రెడ్డి
గిద్దలూరు (వైసిపి)
మెజారిటీ:392

పేరు :ఎన్. అమరనాథరెడ్డి
పలమనేరు (టిడిపి)
మెజారిటీ:20,122

పేరు : నక్కా ఆనంద్ బాబు
వేమూరు (టిడిపి)
మెజారిటీ:21,516

పేరు : ఎన్. కిషోర్ కుమార్ రెడ్డి
పీలేరు (టిడిపి)
మెజారిటీ:25,081

పేరు : ఎన్ వరదరాజులు రెడ్డి
పొద్దుటూరు (టిడిపి)
మెజారిటీ:22,744

పేరు : నారా లోకేష్
మంగళగిరి (టిడిపి)
మెజారిటీ:83,473

పేరు : ఎన్.విజయశ్రీ
సూళ్లూరు పేట (టిడిపి)
మెజారిటీ:29,115

పేరు : ఎన్.చినరాజప్ప
పెద్దాపురం (టిడిపి)
మెజారిటీ: 40,541

నిమ్మల రామానాయుడు
పాలకొల్లు (టిడిపి)
మెజారిటీ:67,945

పేరు : ఎన్ఎండి ఫరూక్
నంద్యాల (టిడిపి)
మెజారిటీ: 12,333

పేరు : పి.నారాయణ
నెల్లూరు సిటీ (టిడిపి)
మెజారిటీ: 63,592

పేరు : పి.సుధాకర్ యాదవ్
మైదుకూర్ (టిడిపి)
మెజారిటీ: 20,950

పేరు : పి.శ్రీనివాసరావు
గాజువాక (టిడిపి)
మెజారిటీ:49,694

పేరు : పి.సింధూరరెడ్డి
పుటపర్తి (టిడిపి)
మెజారిటీ: 87,060

పేరు : పరిటాల సునీత
రాప్తాడు (టిడిపి)
మెజారిటీ:23,369

పేరు : పి.సునీల్ కుమార్
గూడూరు (టిడిపి)
మెజారిటీ: 21,292

పేరు : పయ్యావుల కేశవ్
ఉరవకొండ (టిడిపి)
మెజారిటీ:21,704

పేరు : పిజివి నాయుడు
విశాఖపట్నం వెస్ట్ (టిడిపి)
మెజారిటీ:35,184

పేరు : పిడుగురాళ్ల మాధవి
గుంటూరు వెస్ట్ (టిడిపి)
మెజారిటీ:49,722

పేరు : పి.సత్యనారాయణ
ఆచంట (టిడిపి)
మెజారిటీ:26,554

పేరు : పులివర్తి నాని
చంద్రగిరి (టిడిపి)
మెజారిటీ:39,308

పేరు : పి.చైతన్య రెడ్డి
కమలాపురం (టిడిపి)
మెజారిటీ: 25,357

పేరు : బి.సత్యనారాయణమూర్తి
మాడుగుల (టిడిపి)
మెజారిటీ:18,908

పేరు : బాలనాగి రెడ్డి
మంత్రాలయం (వైసిపి)
మెజారిటీ:12,805

పేరు : రఘురామకృష్ణరాజు
ఉండి (టిడిపి)
మెజారిటీ:56,777

పేరు : వెనిగండ్ల రాము
గుడివాడ (టిడిపి)
మెజారిటీ:45,245

పేరు : రెడ్డప్పగారి మాధవి
కడప (టిడిపి)
మెజారిటీ:18,860

పేరు : ఆర్ఎస్వి కె రంగారావు
బొబ్బిలి (టిడిపి)
మెజారిటీ:42,621

పేరు : సవిత
పెనుగొండ (టిడిపి)
మెజారిటీ:33,269

పేరు : షాజహాన్ బాషా
మదనపల్లి (టిడిపి)
మెజారిటీ: 5509

పేరు : ఎస్. చంద్రమోహన్ రెడ్డి
సర్వేపల్లి (టిడిపి)
మెజారిటీ: 16,288

పేరు : ఎస్.రోషన్ కుమార్
చింతలపూడి (టిడిపి)
మెజారిటీ:29,972

పేరు : శ్రీరామ్ రాజగోపాల్
జగ్గయ్యపేట (టిడిపి)
మెజారిటీ:52,676

పేరు : ఎ.అమరనాథ్ రెడ్డి
రాజంపేట (వైసిపి)
మెజారిటీ:7016

పేరు : తంగిరాల సౌమ్య
నందిగామ (టిడిపి)
మెజారిటీ:24,620

పేరు : తెనాలి శ్రావణ్ కుమార్
తాడికొండ (టిడిపి)
మెజారిటీ:39,606

పేరు : టిజి భరత్
కర్నూలు (టిడిపి)
మెజారిటీ:18,876

పేరు : టి.జగదీశ్వర్
కురుప్పాం (టిడిపి)
మెజారిటీ: 21,926

పేరు : వి.రామకృష్ణబాబు
విశాఖ ఈస్ట్ (టిడిపి)
మెజారిటీ:69,411

పేరు : వి.వెంకటేష్ బాబు
కాకినాడ సిటీ (టిడిపి)
మెజారిటీ: 55,478

పేరు : వంగలపూడి అనిత
పాయకరావుపేట (టిడిపి)
మెజారిటీ:39,761

పేరు : వర్ల కుమార్ రాజా
పామర్రు (టిడిపి)
మెజారిటీ:29,134

పేరు : సత్యప్రభ రాజా
ప్రత్తిపాడు (టిడిపి)
మెజారిటీ:38,768

పేరు : వాసం శెట్టి సుభాష్
రామచంద్రాపురం (టిడిపి)
మెజారిటీ:24,852

పేరు : వసంత కృష్ణప్రసాద్
మైలవరం (టిడిపి)
మెజారిటీ:52,676

పేరు : విరూపాక్ష
ఆలూరు (వైసిపి)
మెజారిటీ:2962

పేరు : వి.నరేంద్ర వర్మ
బాపట్ల (టిడిపి)
మెజారిటీ:27,768

పేరు : వి.జోగేశ్వరరావు
మండపేట (టిడిపి)
మెజారిటీ:44,002

పేరు : వి.ప్రశాంతి రెడ్డి
కొవ్వూరు (టిడిపి)
మెజారిటీ:52,698

పేరు : యనమల దివ్య
తుని (టిడిపి)
మెజారిటీ:14,541

పేరు : యరపతినేని శ్రీనివాస్
గురజాల (టిడిపి)
మెజారిటీ:26,857

పేరు : యార్లగడ్డ వెంకటరావు
గన్నవరం (టిడిపి)
మెజారిటీ:35,976

పేరు : ఏలూరు సాంబశివరావు
పర్చూరు (టిడిపి)
మెజారిటీ:

పేరు : ఎ.శ్రీనివాసులు
తిరుపతి (జనసేన)
మెజారిటీ:57096

పేరు : ఎ.శ్రీధర్
రైల్వే కోడూరు (జనసేన)
మెజారిటీ:11,101

పేరు : బి.బలరామకృష్ణ
రాజానగరం (జనసేన)
మెజారిటీ:34,049

పేరు: బి. శ్రీనివాస్
తాడేపల్లిగూడెం (జనసేన):
మెజారిటీ:62,492

పేరు :బొమ్మిడి నాయకర్
నరసాపూర్, (జనసేన)
మెజారిటీ:49,738

పేరు : సి.బాలరాజు
పోలవరం (జనసేన)
మెజారిటీ:6,978

పేరు : డి.వరప్రసాద్
రాజోలు (జనసేన)
మెజారిటీ:38,241

పేరు : జి.సత్యనారాయణ
.జి.గన్నవరం (జనసేన)
మెజారిటీ:32,042

పేరు : కె.దుర్గేష్
నిడదవోలు (జనసేన)
మెజారిటీ:33,304

పేరు : కె.రామకృష్ణ
అనకాపల్లి (జనసేన)
మెజారిటీ:25,156

పేరు : లోకం మాధవి
నెల్లిమర్ల (జనసేన)
మెజారిటీ:39,720

పేరు: ఎం.బుద్ధప్రసాద్
అవనిగడ్డ (జనసేన)
మెజారిటీ:43,250

పేరు : ఎన్ జయకృష్ణ
పాలకొండ (జనసేన)
మెజారిటీ:8,736

పేరు : పి.రామేష్ బాబు
పెందుర్తి (జనసేన)
మెజారిటీ:47,646

పేరు : పి.నానాజీ
కాకినాడ రూరల్ (జనసేన)
మెజారిటీ:64,926

పేరు :పి.ధర్మరాజు
ఉంగుటూరు (జనసేన)
మెజారిటీ:44,443

పేరు : పవన్ కల్యాణ్
పిఠాపురం (జనసేన)
మెజారిటీ:69,169

పేరు : పి.ఆంజనేయులు
భీమవరం (జనసేన)
మెజారిటీ:66,974

పేరు : ఎస్.విజయకుమార్
యలమంచిలి (జనసేన)
మెజారిటీ:24,193

పేరు :వంశీకృష్ణయాదవ్
విశాఖ సౌత్ (జనసేన)
మెజారిటీ:65,594

పేరు : విష్ణుకుమార్ రాజు
విశాఖనార్త్ (బిజెపి)
మెజారిటీ: 46,104

పేరు :ఎన్.రామకృష్ణారెడ్డి
అనపర్తి, (బిజెపి)
మెజారిటీ: 20,850

పేరు: కె.శ్రీనివాస్
కైకలూరు (బిజెపి)
మెజారిటీ:45,273

పేరు : సుజనా చౌదరి
విజయవాడ వెస్ట్ (బిజెపి)
మెజారిటీ: 47,032

పేరు: ఆదినారాయణరెడ్డి
జమ్మలమడుగు (బిజెపి)
మెజారిటీ: 17,191

పేరు: పార్థసారథి
ఆదోని (బిజెపి)
మెజారిటీ:10,845

పేరు : కె.సత్యకుమార్
ధర్మవరం (బిజెపి)
మెజారిటీ:3,734

# ఎపి నుంచి లోక్‌సభకు విజేతలు

పేరు : సిఎం రమేష్
అనకాపల్లి (బిజెపి)
మెజారిటీ:

పేరు : డి.పురందేశ్వరి
రాజమండ్రి(బిజెపి)
మెజారిటీ:

పేరు : శ్రీనివాస వర్మ
నరసాపురం (బిజెపి)
మెజారిటీ:

పేరు : ఎ.లక్ష్మీనారాయణ
అనంతపురం (టిడిపి)
మెజారిటీ:

పేరు : బి.నాగరాజు
కర్నూలు (టిడిపి)
మెజారిటీ:

పేరు: బికె పార్థసారథి
హిందూపురం (టిడిపి)
మెజారిటీ:

పేరు బైరెడ్డి శబరి
నంద్యాల (టిడిపి)
మెజారిటీ:

పేరు : డి.ప్రసాదరావు
చిత్తూరున(టిడిపి)
మెజారిటీ:

పేరు : బి.హరీష్ మాధూర్
అమలాపురం (టిడిపి)
మెజారిటీ:

పేరు : కె.నాయుడు
విజయనగరం (టిడిపి)
మెజారిటీ:

పేరు : కేశినేని చిన్ని
విజయవాడ(టిడిపి)
మెజారిటీ:

పేరు: కె.రామ్మోహన్ నాయుడు
శ్రీకాకుళం(టిడిపి)
మెజారిటీ:

పేరు: ఎల్ శ్రీకృష్ణదేవరాయలు
నరసరావుపేట (టిడిపి)
మెజారిటీ:

పేరు : కృష్ణప్రసాద్
బాపట్ల (టిడిపి)
మెజారిటీ:

పేరు :ఎం.భరత్
విశాఖపట్నం (టిడిపి)
మెజారిటీ:

పేరు : ఎం.శ్రీనివాసులు రెడ్డి
ఒంగోలు (టిడిపి)
మెజారిటీ:

పేరు: పి.చంద్రశేఖర్
గుంటూరు (టిడిపి)
మెజారిటీ:

పేరు : వి.ప్రభాకర్ రెడ్డి
నెల్లూరు (టిడిపి)
మెజారిటీ:

పేరు : పి.మహేష్ యాదవ్
ఏలూరు (టిడిపి)
మెజారిటీ:

పేరు : గురుమూర్తి
తిరుపతి (వైసిపి)
మెజారిటీ:

పేరు : పి.మిథున్ రెడ్డి
రాజంపేట (వైసిపి)
మెజారిటీ:

పేరు : టి. రాణి
అరకు (వైసిపి)
మెజారిటీ:

పేరు వై. అవినాష్ రెడ్డి
కడప (వైసిపి)
మెజారిటీ:

పేరు : టి.ఉదయ్ శ్రీనివాస్
కాకినాడ (జనసేన)
మెజారిటీ:

పేరు: వి.బాలశౌరి
మచిలీపట్నం (జనసేన)
మెజారిటీ:

## రాయ్‌బరేలీలో సోనియా రికార్డు బద్దలు

## పోటీచేసిన రెండు చోట్ల రాహుల్ ఘనవిజయం..

**న్యూఢిల్లీ, జూన్4:** లోక్‌సభ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఘనవిజయం సాధించారు. పోటీ చేసిన రెండు చోట్ల అత్యధిక మెజారిటీతో జయకేతనం ఎగురవేశారు. కేరళ రాష్ట్రం వయనాడ్ నుంచి వరుసగా రెండోసారి లోక్‌సభకు పోటీ చేసిన రాహుల్ భారీ మెజారిటీతో గెలుపొందారు. తన సమీప ప్రత్యర్థి యానీ రాజాపై ఏకంగా 3.5 లక్షలకు పైగా మెజారిటీతో విజయం సాధించారు. ఇక ఉత్తరప్రదేశ్‌లోని కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా భావించే రాయ్‌బరేలీలో సైతం రాహుల్ అత్యధిక మెజారిటీతో విజయం సాధించారు. ఇక్కడ సమీప ప్రత్యర్థి, బిజెపి అభ్యర్థి దినేష్ ప్రతాప్‌సింగ్‌పై 3.8 లక్షల ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. అయితే ఇక్కడ రాహుల్ ఓ సరికొత్త రికార్డును కూడా క్రియేట్ చేశారు. గతంలో తన తల్లి సోనియాగాంధీ సాధించిన ఓట్ల కంటే రెండు రెట్లు ఎక్కువ ఓట్లను రాహుల్ సాధించడం విశేషం. 2019 లోక్‌సభ ఎన్నికల్లో రాయ్‌బరేలి నుంచి పోటీ చేసిన సోనియాగాంధీ దినేష్ ప్రతాప్‌సింగ్‌పై 167,178 ఓట్ల తేడాతో విజయం సాధించారు. ఇప్పుడు రాహుల్.. దినేష్‌పై భారీ మెజారిటీతో విజయం సాధించి తల్లి సోనియా రికార్డును బద్దలు కొట్టారు.



## భారత్ స్టార్ రెజ్లర్‌పై డోపింగ్ సస్పెన్షన్ ఎత్తివేత

**ఢిల్లీ:** భారత్ స్టార్ రెజ్లర్ బజ్‌రంగ్ పునియాకు భారీ ఊరట లభించింది. మార్గదర్శకాల ఉల్లంఘన విషయంలో క్రమశిక్షణా చర్యల కింద అతనిపై విధించిన సస్పెన్షన్‌ను ఎత్తి వేస్తూ నేషనల్ యాంటీ డోపింగ్ ఏజెన్సీ (నాడా)కి చెందిన డిసిప్లినరీ ప్యానెల్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఒక ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించింది. మార్చి నెలలో సెలక్షన్ ట్రయల్స్ తర్వాత డోప్ పరీక్ష కోసం తన శాంపిల్‌ను అందించడానికి బజరంగ్ నిరాకరించాడు. పరీక్ష చేసే పరికరాలు కాలం చెల్లిన తేదీతో ఉన్నాయని, తాజా వాటితో శాంపిల్స్ ఇచ్చేందుకు అభ్యంతరం లేదని స్పష్టం చేశారు. కాలం చెల్లిన పరికారాలతో తాను రక్త నమూనాలను ఇవ్వలేనని వెర్కొనడంతో నేషనల్ యాంటీ డోపింగ్ ఏజెన్సీ వేటు వేసింది. దీంతో పాటు వరల్డ్ రెజ్లింగ్ బాడీ యూడబ్ల్యూడబ్ల్యూ కూడా ఇదే నిర్ణయం తీసుకుంది. అయితే యాంటీ డోపింగ్ ఏజెన్సీ నిర్ణయంపై బజ్‌రంగ్ తన లాయర్ల ద్వారా సవాల్ చేశాడు. శాంపిల్ ఇవ్వడానికి తానెప్పుడూ నిరకరించ లేదని డిసిప్లినరీ ప్యానెల్‌కు ఇచ్చిన సమాధానంలో పేర్కొన్నాడు. దాంతో ఛార్జ్ నోటీస్ ఇచ్చే వరకూ సస్పెన్షన్‌ను నిలిపి వేస్తున్నట్లు డిసిప్లినరీ ప్యానెల్ ప్రకటించింది.

# నేడు భారత్, ఐర్లాండ్ ఢీ





## క్రికెట్‌కు అనుకూలం కాని పిచ్
## బౌండరీలు కొట్టడం అంత ఈజీ కాదు
## సమస్యల స్టేడియంపై గందరగోళం

**ఢిల్లీ:** ఐసీసీ టీ 20 వరల్డ్ కప్-2024 టోర్నీలో భాగంగా భారత్ తొలిసారిగా ఐర్లాండ్‌తో తలపడనుంది. న్యూయార్క్‌లోని నసావు కౌంటీ స్టేడియంలో బుధవారం జరగనున్న ఈ మ్యాచ్‌లో గెలుపెవరిదనేది క్రికెట్ అభిమానుల్లో ఉత్కంఠ రేపుతోంది. అయితే నసావు కౌంట్ స్టేడియం మైదానంపై గందరగోళం నెలకొంది. ఈ స్టేడియంలో భారత్ మొత్తం 3 మ్యాచ్‌లు ఆడనుంది. తన చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో హై ఓల్టేజీ పోరులో తలపడనుంది. దీంతో పాటు ఇదే మైదానంలో భారత్ మరో రెండు మ్యాచ్‌లు ఒకటి పాకిస్థాన్‌తో మ్యాచ్‌కు ముందు, మరొకటి తరువాత ఆడనుంది. ఈ నెల 5వ తేదీన ఐర్లాండ్‌తో, 9వ తేదీసన పాకిస్థాన్‌తో, 12వ తేదీన అమెరికాతో భారత్ పోటీ పడుతోంది. ఈ నేపథ్యంలో ఈ మ్యాచ్‌లకు ముందు నసావు కౌంట్ స్టేడియంలో పలు సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందని సర్వత్రా చర్చ జరుగుతోంది. న్యూయార్క్‌లో కొత్తగా నిర్మించిన నాసావు మాడ్యులర్ స్టేడియ కంటైనర్‌ల నుండి నిర్మించారు. వాష్ రూమ్‌లు కూడా కంటైనర్‌లతో తయారు చేశారు. దీంతో ఈ స్టేడియంలో నీటి సౌకర్యం అంతగా లేదు. ఈ స్టేడియం మైదానంలో గడ్డి కూడా సహజం కాకుండా కృత్రిమ గడ్డిని వాడారు. ఇందువల్ల మైదానం మొత్తం గడ్డి చాపలా కనిపిస్తోంది. బెర్ముడా గడ్డిని బేస్ బాల్, ఫుట్‌బాల్ మైదానాలను కవర్ చేయడానికి ఉపయోగిస్తారు. అయితే క్రికెట్‌కు దీన్ని వాడటంతో అటౌట్ ఫీల్డ్‌లో బౌన్స్ లేదు. సాధారణంగా ఇతర ఫీల్డ్‌లలో, ఫీల్డర్ తప్పితే బంతి సులభంగా హద్దులు దాటి పోతుంది. కానీ ఇక్కడ అలా కాదు. చాలా సందర్భాల్లో బంతిని ఎంత గట్టిగా కొట్టినా అది నేలను తాకగానే దాని వేగం బాగా తగ్గిపోతుంది. దీంతో ఈ మైదానంలో సులభంగా బౌండరీలు కొటేటన అవకాశం లేదు. ఇక టీమిండియా మ్యాచ్‌లు పగటి పూట జరుగుతాయి. న్యాయార్క్‌లో పగలు ప్రస్తుతం చాలా హాట్ హాట్‌గా ఉంది. ఇందువల్ల ప్లేయర్లు అసౌక్యానికి గురవుతూ పూర్తిగా ఆటపై దృష్టి సారించే అవకాశాలు తక్కువగా ఉంటాయనే వాదన జరుగుతోంది. దీనికి తగినట్లుగా స్టేడియానికి పై కప్పు కూడా లేదు. ఇటువంటి సమస్యల నడుమ నసావు కౌంటీ స్టేడియం ఎవరికి కలిసొస్తుందనేది ప్రశ్నార్థకమే అవుతోంది.

# 58 పరుగులకే కుప్పకూలిన ఉగాండా



## 125 పరుగుల తేడాతో అఫ్ఘానిస్థాన్ విజయం

ఢిల్లీ: టీ 20 ప్రపంచ కప్ టోర్నీలో స్వల్ప పరుగులకే ఉగండా కుప్పకూలింది. ఉగండాతో జరిగిన మ్యాచ్‌లో 125 పరుగుల భారీ తేడాతో ఆఫ్ఘనిస్థాన్ ఘన విజయం సాధించింది. గయనా వేదికగా మంగళవారం జరిగిన ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఆఫ్ఘనిస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 183 పరుగులు స్కోర్ చేసింది. ఆఫ్ఘనిస్థాన్ బ్యాటర్లలో ఓపెనర్ రెహ్మతుల్లా గుర్బాజ్, ఇబ్రహీం జద్రాన్ విధ్వంసకర ఇన్నింగ్స్‌లు ఆడారు. గుర్బాజ్ 45 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్స్‌లతో 76 పరుగులు, ఇబ్రహీం జద్రాన్ 46 బంతుల్లో 9 ఫోర్లు, ఒక సిక్స్‌తో 70 పరులు చేసి అదరగొట్టారు. తొలి వికెట్‌కు వీరిద్దరూ 154 భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఉగంగా బౌలర్లలో కాస్మాస్ క్యూపటా, మసబా తలా రెండు వికెట్లు సాధించగా, రామ్‌జనీ ఒక్క వికెట్ సాధించారు. ఆ తర్వాత 184 పరుగుల భారీ లక్ష్య ఛేదనకు దిగిన ఉంగడా జట్టు, ఆఫ్గాన్ బౌలర్ల ధాటికి విలవిల్లాడి 16 ఓవర్లకు అతి కష్టం మీద 58 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఆఫ్గాన్ పేసర్ ఫజల్హక్ ఫారూఖీ ధాటికి పసికూన ఉగండా విలవిల్లాడింది. ఉగండా జట్టులో రాబిన్సన్ ఒబుయా 14 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. అలాగే అలీ షా 11 పరుగులు మాత్రమే రెండెంకల స్కోర్ చేయగలిగాడు. వీరిద్దరు తప్ప మిగతా అందరూ సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. లెఫ్టార్మ్ సీమర్, ఫజల్ హక్ ఫరూఖీ 5 వికెట్లతో ఉండగా పతనాన్ని శాసించగా, నవీనుల్ హక్ 2 వికెట్లు, కెప్టెన్ రషీద్ ఖాన్ 2 వికెట్లు, ముజీబ్ ఒక్క వికెట్ తీశారు.



## వరల్డ్‌కప్ విజేతపై కాసుల వర్షం
### ఛాంపియన్‌కు రూ.20 కోట్లు.. ప్రైజ్ మనీగా రూ.93.50 కోట్లు

**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) టీ 20 వరల్డ్ కప్-2024, ఎడిషన్ 9కి ప్రైజ్ మనీ మొత్తాన్ని భారీగా పెంచింది. ఈ సారి 11.25 మిలియన్ యూఎస్ డాలర్లు (దాదాపు 93.50 కోట్ల రూపాయలు) మేర ప్రైజ్ మనీగా ఉంచింది. ఇందులో వరల్డ్ కప్ ఛాంపియన్ జట్టుకు 2.45 మిలియన్ డాలర్లు (20 కోట్ల రూపాయలు) బహుమతిగా అందుతాయి. ఈ మేరకు దీనికి సంబంధించిన వివరాలను ఐసీసీ ప్రకటించింది. టీ 20 వరల్డ్ కప్ చరిత్రలో ఛాంపియన్ జట్టుకు ఇంత పెద్ద మొత్తంలో పారితోషికం అందచేయడం ఇదే తొలిసారి. ?క రన్న రప్ జట్టు, అంటే ఫైనల్‌లో ఓడిన జట్టుకు 1.28 మిలియన్ డాలర్లు (10.64 కోట్ల రూపాయలు) దక్కనున్నాయి. దీంతో పాటు సెమీ ఫైనల్‌లో ఓడిన జట్టుకు కూడా భారీ బహుమతులు అందుతాయి. కాగా టోర్నీలో పాల్గొనే జట్టుకు కనీసం 2 కోట్ల రూపాయలు అందచేస్తారు. సెమీ ఫైనల్‌లో ఓడిన జట్లకు 6.54 కోట్ల రూపాయలు లభిస్తాయి.
సూపర్-8 దశ నుండి నిష్క్రమించిన 4 జట్లుకు 3.17 కోట్ల రూఊపాయలు ఇవ్వనున్నాయి. 9,10,11,12 స్థానాలోలన అన్న జట్లకు 2 కోట్ల రూపాయలు, 13 నుండి 20వ ర్యాంక్‌లో నిలిచిన జట్లకు 1.87 కోట్ల రూపాయలు ఇస్తారు. సెమీ ఫైనల్స్, ఫైనల్స్ మినహా తమ మ్యాచ్‌లలో గెలిచిన జట్లకు దాదాపు 26 లక్షల రూపాయలు అదనంగా ఇవ్వనున్నారు.



## ఫ్రెంచ్ ఓపెన్ క్వార్టర్ ఫైనల్లో సబలెంకా, రిబాకినా

**ఢిల్లీ:** ఫ్రెంచ్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టెన్నిస్ టోర్నీ మహిళల సింగిల్స్ విభాగంలో న ప్రపంచ రెండో ర్యాంకర్, బెలారస్‌కు చెందిన సబలెంకా, ప్రపంచ నాలుగో ర్యాంకర్, కజకిస్తాన్‌కు చెందిన రిబాకినా క్వార్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లారు. పారిస్‌లో జరిగిన ప్రిక్వార్టర్ ఫైనల్స్‌లో సబలెంకా 6-2, 6-3తో అమెరికాకు చెందిన ఎమా నవారో, రిబాకినా 6-4, 6-3తో ఉక్రెయిన్‌కు చెందిన స్వితోలినాపై గెలుపొందారు. ఇతర ప్రిక్వార్టర్ ఫైనల్స్‌లో ఇటలీకి చెందిన జాస్మిన్ పావోలిని 4-6, 6-0, 6-1తో రష్యాకు చెందని ఎలీనా అవానెస్యాన్‌పై, మిరా అంద్రీవా 7-5, 6-2తో ఫ్రాన్స్‌కు చెందిన వర్వారా గ్రచెవాపై నెల్లి క్వార్టర్ ఫైల్లోకి అడుగు పెట్టారు. ఇక పురుషుల సింగిల్స్‌లో ఐదో సీడ్ రాష్యాకు చెందిన మెద్వెదెవ్ ప్రిక్వార్టర్ ఫైల్లోనే వెనుదిరిగాడు. ఆస్ట్రేలియాకు చెందిన అలెక్స్ డి మినార్ 4-6, 6-2, 6-1, 6-3తో మెద్వెదెవ్‌ను ఓడించి ఎనిమిదో ప్రయత్నంలో నఫ్రెంచ్ ఓపెన్‌లో తొలిసారి క్వార్టర్ ఫైనల్స్‌లోకి ప్రవేశించాడు.
పురుషుల డబుల్స్ ప్రిక్వార్టర్ ఫైనల్లో భారత్‌కు చెందిన రోహన్ బోపన్న-ఆస్ట్రేలియాకు చెందిన ఎబ్డెన్ ద్వయం 6-7 (2/7), 6-3, 7-6 (10/8)తో భారత్‌కు చెందిన శ్రీరామ్ బాలాజీ, మెక్సికోకు చెందిన మిగెల్ వరేలా జోడీని ఓడించి క్వార్టర్ ఫైనల్లోకి అడుగు పెట్టింది.

# రూ.30 లక్షల కోట్ల సంపద ఆవిరి
## మార్కెట్లకు ఎలక్షన్స్ ఝలక్

**ముంబై, జూన్ 4:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం అల్లకల్లోల మయ్యాయి. బేర్ పంజాకు ఇన్వెస్టర్లు విలవిల్లాడారు. దలాల్ స్ట్రీట్ చరిత్రలోనే ఒకరోజు అతిపెద్ద నష్టాలు నమోదయ్యాయి. ఫలితంగా చూస్తుండగానే ఇన్వెస్టర్ల సంపద రూ.30 లక్షల కోట్లు తుడిచి పెట్టుకుపోయింది. ఆరంభంలోనే బేర్ గుప్పిట్లో చిక్కిన స్టాక్ సూచీలు ఏ దశలోనూ బయటకు రాలేకపోయాయి. సమయం గడుస్తున్న కొద్దీ మరింత దిగజారుతూ ఇన్వెస్టర్లను వణికించాయి. సెన్సెక్స్ ఉదయం 2వేల పాయింట్లకుపైగా నష్టంతో 76,285.78 వద్ద ప్రారంభమైంది. ఇంట్రాడేలో రికార్డు స్థాయిలో 6వేల పాయింట్లకుపైగా క్షీణించి 70,234 వద్ద కనిష్టానికి చేరింది. చివరికి 4,390 పాయింట్ల కుప్పకూలి 72,079 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ ఇంట్రాడేలో దాదాపు 1900 పాయింట్ల వరకు క్షీణించి 21,281 పాయింట్ల వద్ద నిలిచింది. చివరికి 1,379 పాయింట్లు నష్టపోయి 21,884 పాయింట్ల వద్ద నిలిచింది. హిందుస్థాన్ యూనిలీవర్, నెస్లే ఇండియా, టిసిఎస్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, ఏసియన్ పెయింట్స్, సన్‌ఫార్మా వంటి షేర్లు మానరతమే లాభాల్లో స్థిరపడ్డాయి. ఎన్‌టిపిసి, ఎస్‌బిఐ, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టాటా స్టీల్, ఇండస్ ఇండ్ బ్యాంకు, భారతీ ఎయిర్‌టెల్, యాక్సిస్ బ్యాంకు, రిలయన్స్ ఇండస్ట్రీస్ జెఎస్‌డబ్ల్యూ స్టీల్, ఐసిఐసిఐ బ్యాంకు, బజాజ్ ఫైనాన్స్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ఎన్నికల ఫలి తాల ట్రెండ్స్ ఎగ్జిట్ పోల్స్ అంచనాలకు కాస్త భిన్నంగా ఉన్న విషయం విదితమే. అధికారం విషయంలో ఎన్డీయే కూటమికి మెజారిటీ మార్క్ దాటినప్పటికీ, సీట్ల విషయంలో మాత్రం లక్ష్యా న్ని చేరుకోలేకపోయింది. ఎగ్జిట్ పోల్స్ అన్నీ ఎన్డీయే దాదాపు 350 స్థానాల వరకు గెలుస్తుందని అంచనా వేశాయి. కానీ వాస్త వంగా ఆ సంఖ్య ఇప్పటి వరకు 300కు దిగువనే ఉండడం ఇన్వె స్టర్ల సెంటిమెంటు ను దెబ్బతీసింది. గత ఎన్నికల్లో ఒంటిరిగానే ప్రభు త్వం ఏర్పాటు కావాల్సి న మెజారిటీ సాధించిన బిజెపి కి ఈసారి కూటమి అవసరం అనివార్య మైంది. దీంతో సుస్థిర ప్రభుత్వ ఏర్పాటు విషయంలో ఇన్వెస్టర్ల అంచనాలు తప్పాయి. ఎగ్జిట్ పోల్స్ అంచనాల జోరులో బ్యాంకింగ్, ప్రభుత్వ రంగ సంస్థలు సోమవారం భారీగా పుంజుకున్నాయి. మంగళవారం అవన్నీ పెద్దఎత్తున కుంగి సూచీలను బేర్ గుప్పిట్లోకి నెట్టాయి. ఎస్‌బిఐ, ఎన్‌టిపిసి, పవర్‌గ్రిడ్, టాటా స్టీల్, రిలయన్స్



## అదానీ, అంబానీ షేర్లకు భారీ నష్టం..



**ముంబై, జూన్ 4:** దేశీయ స్టాక్ మార్కెట్లో అదానీ, అంబానీ షేర్లు క్షీణించాయి. ఎగ్జిట్ పోల్ వెల్లడించిన ట్రెండ్‌కి విరుద్ధంగా పరిస్థితులు ఉండడంతో స్టాక్ మార్కెట్ భారీగా పతనమయింది. ఇంట్రాడేలో సెన్సెక్స్ 4,053.71 పాయింట్లు క్షీణించింది. నిఫ్టీ 1,290.20 పాయింట్లు పతనమైంది. అయితే మోడీ విజయం నల్లేరుమీద నడక అని ట్రేడర్లు, ఇన్వెస్టర్లు అందరూ భావించినా ప్రస్తుతం విరుద్ధంగా వాస్తవం ఉండడంతో అదానీ గ్రూప్ కంపెనీల షేర్లు భారీగా పతనమవుతున్నాయి. ముఖేష్ అంబానీకి చెందిన రిలయన్స్, అనుబంధ సంస్థ జియో ఫైనాన్షియల్ షేర్లు కూడా పతనాన్ని కొనసాగించాయి. ముఖేష్ అంబానీకి చెందిన ఇతర లిస్టెడ్ కంపెనీల షేర్లు కూడా పతనమవుతున్నాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లు కూడా భారీగా పతనమయ్యాయి. బిఎస్‌ఇ డేటా ప్రకారం రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లు 7 శాతం క్షీణించాయి. ట్రేడింగ్ సెషన్‌లో రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లు 2,731.10 పాయింట్ల కనిష్ట స్థాయికి చేరాయి. మార్కెట్ క్యాప్ గురించి మాట్లాడితే రిలయన్స్ ఇండస్ట్రీస్ దాదాపు రూ.2 లక్షల కోట్లు ఇంట్రాడేలో నష్టపోయింది. మార్కెట్ క్యాప్ ఒక రోజు క్రితం రూ.20,44,121.82 కోట్ల నుంచి తగ్గి రూ.18,47,811.70 కోట్లకు చేరుకుంది. అలాగే అదానీ గ్రూప్ కంపెనీలు భారీగా నష్టపోయాయి. ట్రేడింగ్ సెషన్‌లో అదానీ గ్రూప్ తన మార్కెట్ క్యాప్ నుంచి రూ.2,57,453.6 కోట్లను కోల్పోయింది. అదానీ గ్రూప్‌లో అతిపెద్దదైన అదానీ ఎంటర్‌ప్రైజెస్ మార్కెట్ విలువ ట్రేడింగ్ సెషన్‌లో రూ.41,530.79కోట్లు క్షీణించింది. అదానీ టోటల్ గ్యాస్ 14.80 శాతం, అదానీ ఎంటర్‌ప్రైజెస్ 18.22శాతం, అదానీ పోర్ట్స్ 19.35శాతం, అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ 17.55శాతం, అదానీ గ్రీన్ ఎనర్జీ 16.66శాతం, అదానీ విల్మార్ 8.78శాతం, అదానీ విల్మార్ 8.78శాతం, అదానీ పవర్ 14.96శాతం, రిలయన్స్ ఇండస్ట్రీస్ 7.21శాతం జియో ఫైనాన్షియల్ 5.59శాతం, డిఇఎన్ నెట్‌వర్క్ 7.14 శాతం, హాత్వే కేబుల్ 6.21 శాతం, జస్ట్ డయల్ 5.77 శాతం తగ్గింది.

## ఇంకా ప్రజల వద్దే రూ.7,755 కోట్ల రూ.2వేల నోట్లు



**ముంబై, జూన్ 4:** రూ.2వేల నోట్లను చలామణి నుంచి ఉపసంహరించుకున్నప్పటికీ ఇంకా అవి పూర్తిస్థాయిలో తిరిగి రాలేదని రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా పేర్కొంది. ఆర్‌బిఐ డేటా ప్రకారం రూ.2వేల కరెన్సీ నోట్లలో 97.82 శాతం బ్యాంకింగ్ వ్యవస్థలోకి తిరిగి వచ్చాయి. ఇప్పటికీ దాదాపు రూ.7,755 కోట్ల విలువైన రూ.2 వేల నోట్లు ప్రజల వద్దే ఉన్నాయని ఆర్‌బిఐ తెలిపింది. మే 19, 2023న రూ.2వేల నోట్లను చెలామణి నుంచి ఉపసంహరించుకున్నట్లు ఆర్‌బిఐ ప్రకటించింది. ఆ రోజు వ్యాపారం ముగిసే సమయానికి మార్కెట్లో చలామణిలో ఉన్న రూ.2వేల నోట్ల విలువ రూ.3.56 లక్షల కోట్లుగా ఉంది. ఇప్పుడు అది రూ.7,755 కోట్లకు తగ్గింది. ప్రజలకు ఇబ్బందులు రాకుండా చూడడానికి రూ.2వేల నోట్లను డిపాజిట్ చేయ డానికి లేదా మార్చుకోవడానికి అక్టోబర్ 7, 2023 వరకు దేశంలోని అన్ని బ్యాంకు బ్రాంచ్‌లలో సదుపాయం అందించారు. ప్రస్తుతం రిజర్వ్ బ్యాంకు 19 ఇష్యూ కార్యాలయాల్లో రూ.2వేల నోట్లను మార్చుకునే సదుపాయం ఉంది. అలాగే పోస్టాఫీసుల నుంచి కూడా ఆర్‌బిఐ ఇష్యూ ఆఫీసులకు ఇండియా పోస్ట్ ద్వారా రూ.2వేల నోట్లను పంపవచ్చు. రిజర్వ్ బ్యాంకు 19 ఇష్యూ కార్యాలయాలు అహ్మదాబాద్, బెంగళూరు, బేలాపూర్, భోపాల్, భువనేశ్వర్, చండీగఢ్ చెన్నై, గౌహతి, హైదరాబాద్, జైపూర్, జమ్మూ, కాన్పూర్, కోల్‌కతా, లక్నో, ముంబై, నాగ్‌పూర్, న్యూఢిల్లీ, పాట్నా, తిరువనంతపురం.

## సెబి అప్‌డేటెడ్ మొబైల్ యాప్ సారథి2.0

**న్యూఢిల్లీ, జూన్ 4:** కేపిటల్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబి తాజాగా పర్సనల్ ఫైనాన్స్‌పై విస్తృత సమాచారంతో సారథి2.0 మొబైల్ యాప్‌ను విడుదల చేసింది. ఇన్వెస్టర్లను ఉద్దేశించిన ఈ యాప్‌లో సమీకృత టూల్స్‌కు చోటు కల్పించింది. సంక్లిష్టమైన ఫైనాన్షియల్ కాన్సెప్ట్‌ను సరళతరం చేయడమే లక్ష్యంగా అప్‌డేటెడ్ వెర్షన్‌ను ప్రవేశపెట్టినట్లు సెబి పేర్కొంది. వినియోగదారులకు సులభరీతిలో అర్థమయ్యే విధంగా సమాచారాన్ని క్రోడీకరించినట్లు తెలియచేసింది. యాప్‌లో ఫైనాన్షియల్ కాల్క్యులేటర్లు, కెవైసి విధానాలు వివరించే మాడ్యూల్స్, ఎంఎఫ్‌లు, ఈటీఎఫ్‌లతో పాటు స్టాక్ ఎక్స్ఛేంజీలలో షేర్ల కొనుగోళ్లు, అమ్మకాలు, ఇన్వెస్టర్ల సమస్యల పరిష్కార విధానాలు తదితర పలు అంశాలను చేర్చినట్లు వివరించింది.

భారతీయ प्रतिभूति और विनिमय बोर्ड
Securities and Exchange Board of India

# వాణిజ్యం


**మంబయి, జూన్ 4:** ప్రతి ఐదేళ్లకోసారి జరిగే ఎన్నికల్లో వచ్చే ఫలితాలు స్టాక్ మార్కెట్లను కూడా ప్రభావితంచేస్తాయి. కొత్త ప్రభుత్వాలు తీసుకునే నిర్ణయాలు ఇన్వెస్టర్లకు సానుకూలంగా స్పందించే విధానాలపై స్పందిస్తుంటారు. స్టాక్ మార్కెట్లలో సిట్టింగ్ ప్రభుత్వం వెనకబడితే ఆప్రభావం స్టాక్ సూచీలపైనా పడుతుంది. ఈసారి లోక్‌సభ ఎన్నికల ఫలితాలు అదేవిధంగా కనిపించాయి. సుమారు 848కి పైగా స్టాక్స్ కొనుగోళ్లులేక మందగించాయి. ఈస్టాక్స్‌పై అసలు ట్రేడర్లు దృష్టిపెట్టలేదు.

## స్టాక్ సూచీల్లో కొనుగోళ్లేలేని 848 కంపెనీలు!



భెల్, భారత్ ఎలక్ట్రానిక్స్, అదానీపోర్టులు ఎస్ఇజడ్, ఆర్ఇసి, పవర్‌ఫైనాన్స్ కంపెనీలు ఎఫ్అండ్ఒ సెగ్మెంట్ స్టాక్స్ 25శాతానికిపైగా ఇంట్రాడేలో క్షీణించాయి. మరో తొమ్మిది స్టాక్స్ ఇండియన్ బ్యాంకు, కేన్స్ టెక్నాలజీ ఇండియా, కెపాసిటీ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్, డిబి రియాల్టీ, వైభవ్ గ్లోబల్ వంటి సంస్థలు 20శాతానికిపైగా దిగువ సర్క్యూట్‌లోనే స్తంభించిపోయాయి. ఇక హిందూస్థాన్ జింక్, భారత్ బిజిలీ, భారత్ డైనమిక్స్, కొచ్చిన్‌షిప్‌యార్డ్, డిదేవ్‌ప్లాస్టిక్స్ ఇండస్ట్రీస్, ఐనాక్స్ విండ్, గార్డెన్ రీచ్ షిప్‌బిల్డర్స్ అండ్ ఇంజినీర్స్ ప్రవేగ్, ఎలెకాన్ ఇంజినీరింగ్ కంపెనీ ఎస్ఎంఎల్ ఇసుజు, ఎన్‌బిసిసి ఇండియా, కీస్టోన్ రియాల్టర్స్, ఐఎఫ్‌సిఐ, గోద్రెజ్ ప్రాపర్టీస్ వంటి 78 స్టాక్స్ కూడా పదిశాతం దిగువ సర్క్యూట్‌లో చిక్కుకున్నాయి. ఈ పర్యాయం స్టాక్ మార్కెట్‌లపై లోక్‌సభ ఎన్నికల ఫలితాలు భారీగా ప్రభావం చూపించాయనే చెప్పాలి. ఆదాని, అంబాని స్టాక్స్‌తోపాటు ఇతరత్రా భారీ కంపెనీలకు ఈ ఫలితాలు ఝలక్ ఇచ్చాయనే చెప్పాలి. ఈ పతనం నుంచి కోలుకునేందుకు మళ్లీ కనీసం వారం రోజులయినా పడుతుందన్నది మార్కెట్ నిపుణుల అంచనా. అయితే కొత్త ప్రభుత్వం మళ్లీ మోడీ ఆధ్వర్యంలోనే వస్తుండటంతో ఇన్వెస్టర్లు కొంతమేర నమ్మకంతో ఉన్నారు. కొత్త ప్రభుత్వం కొలువు దీరేనాటికి స్టాక్ మార్కెట్లు పతనం నుంచి ఎగువకు ఎగబాకే అవకాశాలున్నాయని ఆర్థిక రంగ నిపుణులు చెపుతున్నారు.

## స్టాక్ మార్కెట్ కుదేలైన నాలుగు సందర్భాలు ఇవే..



**ముంబై, జూన్ 4:** కొవిడ్-19 మహమ్మారి తర్వాత క్రమంగా వృద్ధి చెందిన భారత స్టాక్ మార్కెట్ మంగళవారం భారీ పతనాన్ని చవిచూసింది. ట్రేడింగ్‌లో సెన్సెక్స్ 5వేల పాయింట్లకుపైగా క్షీణించింది. ఒక అంచనా ప్రకారం, మంగళవారం మొత్తం ఇంట్రాడే ట్రేడింగ్‌లో ఇన్వెస్టర్లు దాదాపు రూ.40లక్షల కోట్లు నష్టపోయారు. సెన్సెక్స్ చాలా అరుదుగా 5వేల పాయింట్ల పతనాన్ని చవిచూసింది. భారత స్టాక్ మార్కెట్ గతంలో అతి పెద్ద పతనాన్ని చవిచూసింది. అయితే స్టాక్ మార్కెట్ బిగ్ బుల్‌గా పేరుగాంచిన హర్షద్ మెహతా కుంభకోణం 1992లో స్టాక్ మార్కెట్లను కుదిపేసింది. ఇన్వెస్టర్లు రూ.4వేల కోట్లు నష్టపోయారు. అమెరికా ఆర్థిక సంక్షోభంలో కూడా సెన్సెక్స్ 10వేల పాయింట్ల దిగువకు పడిపోయింది. ఈ ఒక్క రోజే 1,500 పాయింట్లు నష్టపోయింది. పెద్ద నోట్ల రద్దు సమయంలో కూడా 2015-16లో సెన్సెక్స్ 30శాతం పతనమైంది. చైనా కరెన్సీ విలువ తగ్గింపు, ఐరోపా కూటమి నుంచి బ్రిటన్ వైదొలగాలని నిర్ణయించడం, నిరర్ధాక ఆస్తులు పెరిగిపోవడం వంటి వాటిపై 2016 నవంబరులో కూడా సెన్సెక్స్, నిఫ్టీ 6 శాతం క్షీణించింది. 2020లో ప్రపంచ వ్యాప్తంగా ప్రభలుకున్న కొవిడ్ సంక్షోభం సెన్సెక్స్, నిఫ్టీలకు భారీ పతనం తెచ్చింది. ఒక్క వారంలోనే సెన్సెక్స్ 14వేల పాయింట్లు పడిపోయింది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.